ఆదివారం వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

14-5-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 103, పేజీలు : 10+4 వెల : 8.00


**మాజీ సిఎం జగదీష్ షెట్టార్‌కు తప్పని ఓటమి** 5లో

**ఒకేఒక్క రోజు ప్రచారం లక్ష పైచిలుకు మెజారిటీ**

## కన్నడనాట.. కాంగ్రెస్ జయభేరి

### 136 స్థానాలు హస్తగతం





**బలవంతులపై బలహీనుల విజయం: రాహుల్**



**హైకమాండ్‌దే సిఎం అభ్యర్థి నిర్ణయం: ఖర్గే**

### 65కే పరిమితమైన బిజెపి
### 19 స్థానాల్లో జెడిఎస్
### డికెఎస్‌కు లక్షకు పైగా మెజార్టీ

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పూర్తి ఆధిక్యత సాధించింది. మీడియా సంస్థల ఎగ్జిట్‌పోల్ సర్వేల అంచనాలనుదాటి కాంగ్రెస్ మెజార్టీ సీట్లు సాధించింది. శనివారం సాయంత్రానికి మొత్తం 224 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. కాంగ్రెస్ 136 స్థానాల్లో గెలుపొందగా, బిజెపి 65 స్థానాల్లో, జెడిఎస్ 19 స్థానాల్లో, ఇతరులు 4 స్థానాల్లో విజయం సాధించారు. ఈ 4 స్థానాల్లో ఒకటి గాలి ≫7



శనివారం బెంగళూరులో గెలుపు అనంతరం కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**కాంగ్రెస్‌కు అభినందనలు - ప్రధాని మోడీ**



**ఓటమికి బాధ్యత నాదే -సిఎం బొమ్మై**



**సోనియాకు మాటిచ్చా: - డికెఎస్**



ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన గుంతకల్లు వైఎస్సార్సీపీ నాయకులు

## గుంతకల్లు వైఎస్సార్సీ నేతల్లో అసమ్మతి

**ఎమ్మెల్యేలపై ఫిర్యాదుల వర్షం**

**కళ్యాణదుర్గంలో అసమ్మతి వర్గం బాయ్‌కాట్**

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో:** వచ్చే ఎన్నికల్లోపు అసమ్మతి కార్యకలాపాలను తగ్గించి స్తబ్దతగా ఉన్న నాయకులను మళ్లీ చురుగ్గా పని చేసే విధంగా చర్యలు తీసుకునేందుకు వైఎస్సార్సీ ప్రయత్నాలు చేస్తోంది. దిద్దుబాటు చర్యల్లో భాగంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం నుంచి కసరత్తు ప్రారంభించారు. శుక్రవారం రోజు మూడు నియోజకవర్గాల సమీక్షలుముగియగా.. శనివారంరోజు మరో మూడు నియోజక వర్గాల వైఎస్సార్సీ నాయకులతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. శనివారం రోజు కళ్యాణదుర్గం, అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజకవర్గా ≫7

## వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య పరిరక్షణ



**● రక్తహీనత, సర్వైకల్ కేన్సర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం ● ఎఎన్ఎంలతో ఇంటింటి ఆరా: సిఎం జగన్**

**విజయవాడ, మే13, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీలల్లో, శిశువుల్లో ఉన్న కీలక ఆరోగ్యసమస్యలను పరిష్కరించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామాల్లో వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అందుకు తగినట్లు వైద్యం సహాయక చర్యలను అందించేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలోను, పాడి రంగంలోను మహిళల పాత్ర కీలకంగా ఉంటుంది. ఆరోగ్యపరంగా గమనించినప్పుడు వ్యవసాయ కార్మిక మహిళల్లో అనారోగ్య సమస్యలను గుర్తించారు. వారిని దృష్టిలో ఉంచుకుని సిఎం జగన్ ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. వారికి ఫోలిక్‌యాసిడ్‌తో కూడిన మందులు అందజేస్తున్నారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి విధిగావెళ్లి వైద్యసేవలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి గ్రామీణ వైద్యసేవలు, మహిళలకు అందుతున్న వైద్య సర్వీసులు ఆరోగ్య పరీక్షలపై సిఎం జగన్ అధికారులతో అప్డేట్ ఫీడ్ బ్యాక్ కోసం విస్తతంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. నేరుగా వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో సమన్వయం అవుతున్నారు.

ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీల్లో అత్యధికంగా కన్పించే రక్తహీనత పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు చేపట్టింది. ఏడాదిలోగా రక్తహీనత అనే సమస్య ఉండకూడదని సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు గడువును నిర్దేశిస్తూ కీలకాదేశాలు జారీచేసారు. స్త్రీలల్లో రక్తహీనతతో పాటుగా ఎక్కువగానే కన్పిస్తున్న సర్వేకల్ క్యాన్సర్ నియంత్రణకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. నవజాత శిశువుల మరణాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. ఆ దిశలో సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేస్తున్నారు. ఆరోగ్యవంతమైన మంచి సమాజాన్ని నిర్మించే క్రమంలో తల్లులు, వారి పిల్లలకు నిరంతరాయంగా పోషకాహారం అందిస్తున్నట్లు సిఎం జగన్ స్పష్టం చేసారు.

పిల్లలు, తల్లుల్లో ఆహారలేమి కారణంగా బలహీనత, రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనత ఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు. 17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు. మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు. ఇంత దుస్థితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు. రాష్ట్రంలో. పిల్లలు, తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో వున్నారో గణాంకాలు, నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారం లేకపోతే, అది పిల్లలు మేదస్సు, ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. వైఎస్సాఆర్ సంపూర్ణపోషణ పథకం, వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షలమంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రూ.500కోట్లుకుడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో ≫2



**కర్ణాటక విజయంపై**

## కాంగ్రెస్ సంబరాలు

**విజయవాడ, మే13, ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశంలో బిజెపికి ఇక స్థానం ఉండదని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు. కర్ణాటక సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రజలు రాహుల్‌ను భవిష్యత్తు ప్రధానిగా నిర్ణయించారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆపార్టీ శ్రేణులు సంబరాలు జరుపు కున్నాయి. విజయవాడలో పిసిసి అధ్యక్షుడు రుద్రరాజు, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా గిడుగు మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు కాంగ్రెస్ ఆశీర్వదించి అద్భుత విజయం అందించారన్నారు. ఎన్నికల ప్రారంభమైన దగ్గర నుంచి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జు ఖర్గే ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ సహా ఎందరో టీమ్ వర్క్ చేసారన్నారు. 2024 ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. గృహజ్యోతి, గృహలక్ష్మి, అన్నదాత, యువనిధి, మహిళా శక్తి పథకాలు ప్రజల్లోకి బాగా తీసుకుని వెళ్లారన్నారు.

## తిరుమల కొండపై పరిశుభ్రతకు కృషి

### ప్లాస్టిక్ రహిత కేంద్రంగా తిరుమల: మాజీ సిజెఐ జస్టిస్ రమణ



శనివారం తిరుమలలో ఉచిత బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో దేవుడి గదిలాగే తిరుమలకొండలను భావించి పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచేందుకు కృషి చేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ పిలుపునిచ్చారు. తిరుమల క్షేత్రాన్ని ప్లాస్టిక్‌రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడానికి తిరుమల తిరుపతి దేవస్థానం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

2008లో అప్పటి టిటిడి జెఇఒ,ప్రస్తుత ఇఒ ఏవి ధర్మారెరెడ్డిని తమకు ఇలాంటి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరానన్నారు. భగవంతుడు తనకు ఇన్నాళ్ళకు ఆ అవకాశం ఇచ్చారని, "సుందర తిరుమల శుద్ధతిరుమల" కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారని ఆయన తెలిపారు. టిటిడి చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని, ఇందులో పాల్గొంటున్న ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, భక్తులను ఆయన అభినందించారు. తిరుమలలో 1,600మంది పారిశుధ్యకార్మికులు ముందస్తు సమాచారం లేకుండా సమ్మెలోకి వెళ్లడంతో 13రోజులుగా తిరుమలను టిటిడి అధికారులు, ఉద్యోగులు, మీడియా పరిశుభ్రంగా ఉంచేలా స్వచ్ఛందంగా చర్యలు చేపట్టిందన్నారు. శనివారం "సుందర తిరుమల శుద్ధ తిరుమల" కార్యక్రమంలో తిరుమల రెండు ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైంది. మాజీప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ కుటుంబ సభ్యులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత, తిరుపతి జిల్లా డిఎంహెచ్ఒ డాక్టర్ యు.శ్రీహరి , టిటిడి సిఇ నాగేశ్వరరావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సలహాదారుడు డాక్టర్ జయప్రకాష్ ≫2

**ఆరోసారి గెలిచిన కాంగ్రెస్ కురువృద్ధుడు 'అప్పాజీ'** 5లో

## తుళ్లూరులో ఉద్రిక్తత

**వైఎస్సార్సీ- అమరావతి రైతుల పోటాపోటీ ర్యాలీలు**

**తుళ్లూరు, మే13, ప్రభాతవార్త:** రాజధాని ప్రాంతం తుళ్లూరులో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్5 జోన్‌కు వ్యతిరేకంగా జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు, న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్, అమరావతి రైతులు అంబేద్కర్ స్మృతీవనానికి పాదయాత్రగా వెళ్లాలని సంకల్పించారు. మరోవైపు వైఎస్సార్సీ నేతలు కూడా ఇళ్ల పట్టాల పంపిణీకి మద్దతుగా ర్యాలీ చేస్తామని ప్రకటించారు. దీంతో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా తుళ్లూరు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశారు. శనివారం ఉదయాన్నే వైఎస్సార్సీ నేతలు శృంగారపాటి సందీప్, తుమ్మూరు రమణారెడ్డిలను హౌస్ అరెస్టు చేశారు. తుళ్లూరులోని దీక్షా శిబిరం వద్దకు కూడా భారీగా పోలీసులను మోహరించి నిరసన చేస్తున్న రైతులను అడ్డుకున్నారు. కొంతమంది దీక్షా శిబిరం వెనుకవైపు ఉన్న పొలాల్లోకి వెళ్లి అక్కడ నుంచి స్మృతీవనం చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉందని పోలీసులు తమను ఆపారే తప్ప రైతులను ఎందుకు ఆపలేదని వైఎస్సార్సీ నేత శృంగారపాటి సందీప్ ప్రశ్నించారు. రోడ్లపైకి వచ్చి రెచ్చగొట్టే విధంగా ముఖ్యమంత్రిని దూషించారని, పోలీసులను సైతం తోసేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని మండిపడ్డారు.

### బెంగాల్‌లో 36 వేలమంది
## టీచర్ల తొలగింపు

**జాబ్ ఫర్ క్యాష్ కేసులో కోల్‌కత్తా హైకోర్టు ఆదేశం**

**కోల్‌కతా, మే 13:** ఉపాధ్యాయుల నియామకాల్లో కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో గతంలో నియమితులైన 36వేలమంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. నియామక ప్రక్రియలో విధివిధానాలు పాటించనందున ఆ నియామకాలు చెల్లవని ప్రకటించింది. ఈమేరకు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ ఆదేశాలు జారీ చేశారు. 'పశ్చిమబెంగాల్‌లో 2016లో నియమితులైన 36వేలమంది ఎలాంటి శిక్షణ తీసుకోకుండా నియమితులయ్యారు. కాబట్టి ఈ నియామకాలు చెల్లవు అని సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. 17 పేజీల తీర్పును వెల్లడించారు. ఖాళీ ఏర్పడిన పోస్టులను మూడు నెలల్లో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. తొలగించిన ఉపాధ్యాయులు 4 నెలలపాటు పని చేయొచ్చని..అయితే, వారికి పారాటీచర్లకు ≫2

## వారం - వర్జ్యం

**14-5-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
దశమి తె.03-24; శతభిషం ఉ.11-20
వర్జ్యం సా.05-20 ల 06-50
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** భాగస్వామ్య వ్యాపారులకు యథాతథం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సమస్యలు తీరుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి శుభ యోగం. వాహన యోగం.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.

**సింహం:** వృత్తి వ్యాపారులకు ధన లాభం. శుభ వార్తలు వింటారు.

**కన్య:** ప్రయాణం లాభిస్తుంది. గృహం/భూమి కొనుగోలు చేస్తారు.

**తుల:** ప్రతికూలతలు వున్నా పనులు పూర్తి చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** రుణాలు చేతికందివస్తాయి. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు.

**మకరం:** వ్యాపారులకు యథాతథం. చాకచక్యంతో పనులు పూర్తి చేస్తారు.

**కుంభం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. స్వల్ప ధన నష్ట సూచన.

**మీనం:** కుటుంబంలో సమస్యలుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



శనివారం న్యూఢిల్లీలో హజ్ యాత్రికులకు అవగాహన సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర శిశు సంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరాని

# పరిశుభ్రతకు కృషి

≫సాయి 2వేలమంది టిటిడి,జిల్లా యంత్రాంగం,తిరుపతి నగరపాలకసంస్థ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పోలీసులు భాగస్వామ్యంతో ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాల్లో పేరుకుపోయిన,నిల్వవున్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి తొలగించారు. ఈ కార్యక్రమం శనివారం ఉదయం 7గంటల నుంచి 11.30గంటల వరకు దాదాపు నాలుగన్నరగంటలకుపైగా సాగింది. అధికారులే పారిశుధ్యకార్మికులుగా ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు చేయడంతో మొదటిఘాట్‌రోడ్డు (డౌన్‌రోడ్డు)లో 582 సంచులు, రెండోఘాట్‌రోడ్డు (అప్‌రోడ్డు)686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో వ్యర్థాలను తొలగించారు. తిరుమలకు వచ్చే భక్తులు కూడా పరిశుభ్రతను పరిరక్షించడం తమ బాధ్యతగా భావించాలని, నిర్ధేశించిన ప్రదేశాల్లోనే ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను పారవేయాలని జస్టిస్ రమణ సూచించారు. తిరుమలనుంచి తిరుపతికి వెళ్లే మొదటిఘాట్‌లో 7వమైలు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద జస్టిస్ రమణ, టిటిడిఇఒ ధర్మారెడ్డి పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఉన్నఫళంగా 25రోజుల క్రిందట సమ్మెలోకి వెళ్లినా భక్తులకు ఇబ్బంది కలగకుండా తిరుపతితో బాటు చుట్టుపక్కల ఉన్న మున్సిపల్‌కార్పొరేషన్లు, పంచాయతీల నుంచి పారిశుధ్యకార్మికులను రప్పించి టిటిడి అధికారులు,ఉద్యోగులతో పారిశుధ్య పనులు చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో రెండు ఘాట్‌రోడ్లు, రెండు నడకమార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడానికి శనివారం సామూహిక పారిశుధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇకపై ప్రతినెలా రెండో శనివారం సుందర తిరుమల శుద్ద తిరుమల కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. తిరుమలకు భక్తులు ఎవరూ ప్లాస్టిక్ ఉత్పత్తులను తీసుకురావద్దని కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి సేవచేయడానికి వచ్చిన అవకాశంగా అన్ని విభాగాల అధికారులు భావించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో పక్కన పడేసిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త విరివిగా ఉన్నాయని, వాటిలో శనివారం ప్లాస్టిక్ సీసాలు నాన్ డీగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను వేరుచేసి సేకరించి వాటిని టిటిడి వాహనాల్లో తరలించారు. తిరుమల కొండలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు తామంతా ఎప్పుడూ సిద్దంగా ఉంటామని పోలీసు, రెవెన్యూ, వైద్యఆరోగ్య,టిటిడివిభాగాల అధికారులు, ఉద్యోగులు సేవా స్ఫూర్తితో వెల్లడించారు.

# టీచర్ల తొలగింపు

≫ ఇచ్చే జీతాలు మాత్రమే చెల్లించాలని ఆదేశించారు. పశ్చిమబెంగాల్‌లో ఇంతటి అవినీతిని గతంలో ఎన్నడూ చూడలేదని జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ వ్యాఖ్యానించారు. స్కూల్‌జాబ్ ఫర్ క్యాష్ స్కామ్‌గా పేరున్న ఈ కేసులో ఇప్పటికే మాజీమంత్రి పార్థాఛటర్జీ, ప్రైమరీ ఎడ్యుకేషన్ మాజీఛైర్మన్ మాణిక్‌భట్టాచార్య అరెస్టయ్యారు. కాగా, హైకోర్టు తీర్పుపై బెంగాల్ ప్రభుత్వం స్పందించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణుల సలహా తీసుకుంటామని తెలిపింది.

# ఆరోగ్య పరిరక్షణ

≫ బాలింతలు, చూలింతల విషయంలోగాని,నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు.ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా,ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.తమ ప్రభుత్వం పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు..రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్లు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. అంగన్‌వాడీల ద్వారా వారి కోసం నిర్దేశించిన సంపూర్ణ పోషణ్,పోషణ్+లను ద్వారా వారికి అందాల్సిన పోషకాహారం అందివ్వాలని ఈ విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.రక్తహీనత(అనేమీయా) సమస్యను గుర్తించిన స్త్రీలకు కచ్చితంగా ఆరోగ ్యకార్యకర్తల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు.

ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. దీనికొరకు ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు.ఎకు ్కవ ఖర్చయినా పర్వాలేదు,తినడానికి ఆసక్తికరంగా మెను ఉండాలన్నారు.ప్రతి లబ్ ్దదారునికి గతంలో రూ.రెండువందలు కుడా ఖర్చుచేసిన పరిస్థితులేవన్నారు.అయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తోందన్నారు.ఆరోగ్యవంతమై సమాజం ఏర్పడాలంటే తల్లుల.పిల్లల ఆరోగ్యం బాగుండాలన్నారు.తల్లులకు,పిల ్లలకు పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని బాలింతలు,చూలింతలు,నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు.

ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టికాహారం అందచేయాల్సి న బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు.వైఎస్సా ఆర్ సంపూర్ణపోషణప్లస్, వైఎస్సా ర్ సంపూర్ణ పోషణ పథకాలను ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్టరు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ.శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంత పర్యవేక్షణను కలిగివుండాలన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రాష్ట్రంలో శిశుమరణాలను తగ్గించే దిశలో ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుం దన్నారు. సంపూర్ణపోషణ్ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతోపాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్దకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. గ్రామీణ స్త్రీల్లో అత్యధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్‌పై దృష్టి పెట్టాలని సిఎం జగన్ ఆదేశించారు.ఈ విషయంలో ఆరోగ్య కార్యకర్తల నుంచి ఉన్నత వైద్యాధికారులు దృష్టి పెట్టాలన్నారు.



శనివారం ఆత్మకూరు బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్

# చక్రపాణి చీటింగ్ బయటపెడతా

## ఎన్నికేసులు పెట్టుకుంటావో...పెట్టుకో...తగ్గేదేలే

### యువగళం పాదయాత్రలో నారా లోకేష్

**నంద్యాల, మే 13, ప్రభాతవార్త:** టిడిపి కార్యకర్తల పార్టీ అని జగన్‌రెడ్డిది దొంగలు, దకాయిట్‌ల పార్టీ అని శ్రీశైలం ఎమ్మెల్యే చీటింగ్ చక్రపాణిరెడ్డి ఎన్నో అన్యాయాలు, అక్రమాలు, అవినీతి చేశారని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏవరికి ఇవ్వాల్సిం ది వారికి అందజేస్తామని నారా లోకేష్ హెచ్చరించారు. శనివారం శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు బహిరంగ సభలో మాట్లాడారు. నియోజకవర్గ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి సమక్షంలో బహిరంగ సభ నిర్వహించారు. శ్రీశైలం నియోజకవర్గం అధ్యాత్మిక, పర్యాటక కేంద్రమని వృదాగా పోతున్న కృష్ణ జలాలను రాయలసీమకు తరలించాలని మొదట అలోచించి తెలుగుగంగ ప్రాజెక్టు వెలుగోడు జలాశయం నిర్మించింది స్వర్గీయ నందమూరి తారకరామారావు అని గుర్తుచేశారు. జగన్ ఓ పిరికోడని అందుకే మీ లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి జిఒనం.1 తెచ్చారన్నారు అంబేద్కర్ రాజ్యాంగం గెలిచింది. రాజారెడ్డి రాజ్యాంగం చెత ్తబుట్టలో పడింది. ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకో తగ్గేదేలే అంటూ పేర్కొన్నారు. బ్రదర్ బీకేర్‌ఫుల్, భయం మా బయోడెటాలో లేదు. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర ఏవడైనా అడ్డుకుంటారో వారి తోలుతీస్తామని హెచ్చరించారు. శ్రీశైలం నియోజకవర్గంలో అడుగడుగునా పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కరివేన గ్రామస్థులు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని వైద ్యసౌకర్యాలు లేవని పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే పేరుచెప్పి చీటింగ్ చక్రపాణి అంటూ సంబోదిస్తు అవినీతి చిట్టాను విప్పుతానని తెలుపుతూ రేపు వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే మా కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదుచేశారు. ఇంతకింతకు తీర్చుకుంటామని హెచ్చరించారు.

శ్రీశైలం గడ్డపై తిరిగి పసుపు జెండా ఎగురవేసేందుకు కార్యకర్తలందరు ఐక్యమత్యంతో పోరాడి టిడిపిని అధికారంలోకి తేవాలని ఆయన సభికులకు తెలిపారు. ఉసరవెల్లి జగన్ అధికారం పోయే రోజులు దగ్గరకు వచ్చాయని రాయలసీమకు బిడ్డను అంటారు కానీ ఆయన రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ అని అరోపించారు. రాయలసీమలో ఎత్తిపోతల పథకం ఏఒక్కటైనా చేశారా అంటూ ప్రశ్నించారు. ఆత్మకూరులో వైసీపీ కార్యకర్తల దందా కొనసాగుతుందని అవినీతి, అక్రమాలతో రాజ్యమేలుతున్నారని ప్రజల సొమ్ముతో బ్యాంకు ఎత్తిపోతే అందులో వైసీపీ వారికి వాట ఉందని అరోపించారు. రాయలసీమలో 1000 అడుగుల వరకు బోర్లు వేస్తే కానీ నీరు రావు కరెంటు బిల్లు వస్తుందో రైతులు ఎలా కట్టుకుంటారు అని అరోపించారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు, పేద ప్రజలకు అండగా ఉండి అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. శ్రీశైలం ఏమైనా అభివృద్ధి చెందిదా, ఏవరిజీవితాలైన మారాయా? ఎమ్మెల్యే, ఆయన తమ్ముడు, బంధువులు, అనుచరులు కలిసి దోచుకుంటున్నారు. భూ కబ్జాలు, ఇసుక, ఎర్రమట్టి అక్రమంగా తరలిస్తున్నారు. అందుకే ఆయన పేరు శిల్పా చక్రపాణి కాదు చీటింగ్ చక్రపాణి అని అరోపించారు. రూ.5 లక్షల పనికి కూడ 10 శాతం కమిషను తీసుకుంటున్నారంటే డబ్బు పిచ్చి ఎంత ఉందో అర్థం చేసుకోవాలన్నారు. వర్ధన్ బా ్యంకు అంటే శిల్పా బ్యాంకు అన్నారు. ఆ బ్యాంకు వంద కోట్లు సేకరించి దుకాణం సర్దేసిందని బ్యాంకు పెట్టిన బీనామీని పార్టీ నుంచి సస ్పెండ్ చేయించి డబ్బు మొత్తం చీటింగ్ చక్రపాణి కొట్టేశారని అరోపించారు. చివరకు శ్రీశైలం దేవస్థానాన్ని ఏటిఎం లా మార్చుకున్నారని తన ఏజెన్సీ ద్వారా కాంట్రాక్టు ఉద్యోగాల నియమాకాల్లో భారీ అక్రమాలకు పాల్పడ్డారని అరోపించారు. వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్లు, అక్రమ షాపుల ఏర్పాటు, లడ్డు తయారీలో అక్రమాలకు పాల్పడి దేవుడి సొమ్ము కాజేస్తున్నారని పేర్కొన్నారు. కృష్ణాపురం గ్రామంలో దేవాలయానికి చెందిన 40 ఎకరాల భూమిని ఆయన అనుచరుడు పుల్లారెడ్డి కబ్జాచేసి అమ్మేసుకున్నారని అరోపించారు. రియల్ ఏస్టేట్ వెంచర్‌లో తమ్ముడికి 10 శాతం కప్పం కట్టాల్సిందే అన్నారు. ఆయన అనుచరుడు అంజాద్ అలీ రూ.10 కోట్ల విలువచేసే అసైన్డ్ భూములు కబ్జాచేశారని అరోపించారు. ఇచ్చిన హామిలు ఏఒక్కటి నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు అభినందనలు: ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,మే13:** కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు నేపథ్యంలో ఆ పార్టీ నేతలకు ప్రధాని నరేంద్రమోడి శుభాకాంక్షలు తెలిపారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మోడీ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో బిజెపి కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అకుంఠిత దీక్షతో పనిచేసిన ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తను అభినందిస్తున్నానని, రానున్న కాలంలో శక్తివంచన లేకుండా కర్ణాటకకు సేవ చేద్దామని కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ మరో ట్వీట్ చేశారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రధాని మోడీ విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సంగతి తెలిసిందే. దాదాపు 20 సమావేశాలు, రోడ్‌షోల్లో ఆయన పాల్గొన్నారు. ప్రధాని రాకతో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.ఈసారి కూడా బిజెపి విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేసింది. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. మరోవైపు కర్ణాటకలో బిజెపి పరాజయానికి పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతామని ఆయన అన్నారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా స్పందించారు. బిజెపికి ఇన్నాళ్లు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు కర్ణాటక ప్రజలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలోని బిజెపి కర్ణాటక ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తుందని తెలిపారు.

## బలవంతులపై బలహీనుల విజయం: రాహుల్

**బెంగుళూరు, మే 13:** కర్ణాటక ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది బలవంతులపై బలహీనులు సాధించిన విజయమని అన్నారు. పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కర్ణాటక ప్రజలకు అభినందనలు తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ ద్వేషంతో నడిచే మార్కెట్ మూతబడింది. ప్రేమ దుకాణాలు తెరుచుకున్నాయి అని అన్నారు. పేద ప్రజల శక్తి గెలిచిందనిచెప్పారు. తాము నిజాయతీతో, ప్రేమతో పోరాటం చేశామని, దాన్ని ప్రజలు స్వీకరించి ఇంత పెద్ద విజయం అందించారని పేర్కొన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పోరాడిందని అన్నారు. ప్రేమతో కన్నడ ప్రజల మనసులు గెలుచుకున్నామని అన్నారు. ఈ ఫలితాలే అన్ని రాష్ట్రాల్లో రిపీట్ అవుతాయని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు.

## హైకమాండ్‌దే సిఎం అభ్యర్థి నిర్ణయం: ఖర్గే

**బెంగుళూరు, మే 13:** కర్ణాటకలోకాంగ్రెస్ వెల్లువలాంటి విజయం నమోదుచేసిననేపథ్యంలో ఇపుడు రాష్ట్రముఖ్యమంత్రి పదవిపైనే చర్చ సాగుతోంది. సిఎంగా ఎవరికి బాధ్యతలు అప్పగించాలనే విషయాన్ని కాంగ్రెస్‌నేతలు సోనియా గాంధీ రాహులన గాంధీలునిర్ణయిస్తారని ఆపార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత పనితీరు చూపించిందని, రాష్ట్రంలో బిజెపి దుష్టపాలనకు ప్రజలు ముగింపుపలికారన్నారు. కొత్తగా గెలిచిన సభ్యులందరూ సాయంత్రంలోగా బెంగళూరుకు రావాలని ఆదేశించామని, ప్రభుత్వ ఏర్పాటుకు తగిన విధానాలను పార్టీ అనుసరిస్తుందన్నారు. ఈ సాయంత్రం లోగా గెలిచిన తమ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ రావాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. హైకమాండ్ పరిశీలకులను పంపిస్తుందని, తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకోసం తగిన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ విజయం జనతా జనార్ధన విజయమని ప్రత్యర్థి బిజెపికంటే స్పష్టమైన ఆధిక్యం ప్రజల ఘనతవల్లనే వచ్చిందన్నారు. దుర్మార్గపుపాలనకు వ్యతిరేకంగాప్రజల ఆగ్రహం చూపించారని, అందుకే మాకు ఓటువేసారన్నారు. కర్ణాటక ఓటర్లు జాగృతమయ్యా రనేందుకు ఇదే నిదర్శనం అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, డజన్లకొద్దీమంత్రులు, ముఖ్యమంత్రి ఇతరాష్ట్రాలముఖ్యమంత్రులు ఇక్కడే మకాంవేసి అంగబలం, ధనబలం, కండబలం ఉపయోగించిన ఆప్రజలు కలిసికట్టుగా కాంగ్రెస్‌కే పట్టంకట్టారన్నారు.

## గెలిపించి తీరుతానని సోనియాకు మాటిచ్చా: డికెఎస్

**న్యూఢిల్లీ, మే 13:** కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ వెల్లువలా విజయం సాధించడంపై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్ ఉద్వేగభరితంగా స్పందించారు. సోనియా గాంధీకి తాను కర్ణాటకను గెలిపించి ఇస్తానని మాట ఇచ్చానని, మాటనిలబెట్టుకున్నానన్నారు. సోనియా రాహుల్, ప్రియాంకగాంధీ, మల్లిఖార్జున్‌ఖర్గేలకు తాను స్పష్టమైన హామీ ఇచ్చానని, కర్ణాటకను గెలిపించి తీరుతానని చెప్పానని అన్నారు. తాను జైలులో ఉన్న సమయంలో సోనియాగాంధీ స్వయంగా వచ్చిన తనను పరామర్శించిన సందర్భం జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని 61 ఏళ్ల శివకుమార్ చెప్పారు. ముఖ్యమంత్రి పదవికి ప్రధాన అభ్యర్థిగా రేసులో ఉన్న శివకుమార్ తమ భవిష్యత్తు కార్యాచరణ హైకమాండ్‌నిర్ణయిస్తుందని చెప్పారు. మూడేళ్లుగా తన కంటికి నిద్ర కరువయిందని, తనపై ఎంతో నమ్మకం ఉంచిన సోనియాకు తాను కృతజ్ఞతలు చెపుతున్నట్లు తెలిపారు. ఆరోజునుంచి ఇప్పటికీ తాను నిద్రపోలేదన్నారు. మాజీ సిఎం సిద్ధరామయ్యతోసహా అందరూ పార్టీ విజయానికి విశేషకృషిచేసారని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం డికెఎస్‌తోపాటు సిఎం పదవికి 75 ఏళ్ల సిద్ధరామయ్యకూడా రేసులో ఉన్న సంగతి తెలిసిందే. కర్ణాటక ప్రజలు మార్పు కోరుకున్నారని, ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. కౌంటింగ్‌ప్రారంభించిన రెండు గంటల్లోపే కాంగ్రెస్‌పార్టీ సగానికిపైగా సీట్లలో ఆధిక్యం చూపించింది.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:13/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 348620
2nd Prize Rs.7000/- 53579
3rd Prize Rs.3500/-
00240 06153 07959 16024 17049
25096 57679 82109 85039 90504
4th Prize Rs.200/-
0372 1288 4927 5433 5623 5991 6281
7383 8262 9408
5th Prize Rs.100/-
1032 1651 1825 1946 2485 3974 8527
8923 9544 9892
6th Prize Rs.50/-
0017 2106 3436 5036 6427 7779 9676
0099 2117 3495 5043 6694 7983 9706
0142 2178 4006 5171 6726 8102 9728
0178 2196 4083 5185 6779 8420 9738
0550 2290 4180 5237 7071 8483 9819
0574 2346 4323 5249 7187 8524 9873
0600 2613 4360 5290 7223 8708 9882
0959 2622 4484 5295 7354 8838 9907
1257 2657 4519 5570 7391 8841 9941
1316 2945 4581 5676 7507 8934 9999
1474 3007 4691 5870 7565 9055
1543 3088 4826 6112 7609 9175
1892 3179 4829 6158 7639 9223
1979 3263 4849 6216 7754 9239
2007 3323 5017 6282 7755 9412

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 537661
2nd Prize Rs.7000/- 75156
3rd Prize Rs.3500/-
17160 20743 41875 43586 49360
51651 54127 68712 69090 84525
4th Prize Rs.200/-
0390 0740 0971 0996 3814 5442 5901
6172 7360 9333
5th Prize Rs.100/-
0042 0627 2131 2132 2410 3090 5691
6469 9610 9680
6th Prize Rs.50/-
0053 1928 2947 4514 5695 6614 8726
0094 2041 3016 4585 5763 6977 8807
0189 2140 3025 4968 5781 7065 9150
0451 2172 3042 4994 5808 7432 9299
0460 2278 3200 5016 5815 7469 9324
0582 2280 3279 5130 5820 7479 9591
0883 2281 3285 5215 5962 7594 9632
0924 2291 3462 5296 6254 7677 9735
1041 2540 3515 5303 6394 7687 9918
1169 2562 3548 5372 6463 7781 9960
1332 2615 3641 5391 6472 8512
1407 2670 4026 5429 6486 8574
1638 2794 4246 5478 6492 8644
1656 2862 4334 5493 6527 8664
1879 2866 4417 5538 6591 8669

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:13/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 797872
2nd Prize Rs.7000/- 49245
3rd Prize Rs.3500/-
35353 36156 38301 58714 70151
73538 76495 83453 84722 89590
4th Prize Rs.200/-
0318 0876 3094 3312 4747 7197 7220
7434 7586 9618
5th Prize Rs.100/-
0611 1328 1701 1954 2822 6164 6657
6675 7656 8534
6th Prize Rs.50/-
0185 1705 3035 4180 6361 7767 8764
0200 1719 3073 4181 6527 7852 8784
0204 1740 3174 4349 6564 7985 8984
0212 1755 3272 4412 6647 8039 9213
0363 1766 3309 4694 6689 8050 9289
0411 1864 3450 4738 6702 8117 9433
0470 1914 3564 4782 6729 8146 9471
0566 2049 3629 5045 6737 8150 9564
0698 2092 3685 5252 6846 8354 9677
0734 2262 3789 5438 6854 8355 9991
0788 2342 3867 5559 7169 8389
0842 2473 3970 5877 7660 8491
1195 2700 4051 5915 7677 8572
1208 2701 4110 5947 7747 8734
1679 2905 4156 5975 7756 8752

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 958313
2nd Prize Rs.7000/- 28351
3rd Prize Rs.3500/-
00430 06990 07042 08341 10923
39507 72265 76878 86387 95492
4th Prize Rs.200/-
1473 2491 3991 5324 5347 6622 6960
7238 7523 9557
5th Prize Rs.100/-
0389 2713 3409 6503 6599 6665 7036
8690 9522 9568
6th Prize Rs.50/-
0065 1395 2812 4330 6400 7850 8917
0083 1449 2904 4453 6539 8024 9069
0234 1548 2935 4573 6550 8066 9141
0319 1629 3115 4743 6660 8080 9191
0585 1648 3438 4802 6755 8165 9334
0712 1885 3457 4814 6782 8246 9498
0775 1907 3462 5264 6927 8307 9640
0892 2050 3464 5687 6945 8385 9651
0981 2150 3574 5720 7152 8400 9729
1079 2319 3617 5736 7153 8417 9887
1098 2463 3642 5906 7168 8523
1149 2522 3792 6012 7178 8771
1282 2566 3941 6058 7365 8775
1336 2594 4007 6140 7525 8836
1343 2597 4238 6242 7672 8893

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:13/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 646524
2nd Prize Rs.7000/- 67175
3rd Prize Rs.3500/-
01911 02808 07151 16592 18991
48467 55940 68719 91836 95742
4th Prize Rs.200/-
0726 1588 2463 4128 5491 6680 6799
7865 7982 8488
5th Prize Rs.100/-
0966 1552 2010 2086 2766 3051 6146
7323 7367 9316
6th Prize Rs.50/-
0076 0945 2870 4750 6606 8023 9097
0158 1011 2894 4889 6619 8056 9385
0216 1151 3220 4904 6812 8119 9533
0289 1164 3233 4970 6814 8149 9544
0339 1230 3265 5008 6846 8257 9578
0498 1350 3426 5114 6899 8314 9688
0513 1360 3452 5176 6918 8508 9724
0563 1421 3683 5206 7081 8656 9736
0656 1618 3766 5588 7176 8668 9854
0758 1649 3847 5823 7377 8703 9952
0776 1908 3951 5931 7409 8714
0812 2089 4103 6221 7545 8733
0815 2148 4192 6288 7612 8784
0842 2331 4438 6314 7699 8840
0909 2765 4625 6520 7962 9084

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 718195
2nd Prize Rs.7000/- 68291
3rd Prize Rs.3500/-
01506 11708 17144 39827 46753
48750 78402 79627 86969 88127
4th Prize Rs.200/-
1422 3293 3793 4357 4612 5343 5579
6380 6595 7992
5th Prize Rs.100/-
1235 3309 3840 5211 5283 5727 7105
8131 8244 8492
6th Prize Rs.50/-
0028 1469 2943 4252 5854 7572 8932
0114 1860 2963 4271 6336 7577 9032
0202 1941 3058 4305 6484 7656 9153
0290 2006 3067 4315 6561 7809 9185
0291 2396 3076 4471 6677 8033 9544
0507 2406 3216 4474 6778 8181 9574
0529 2455 3450 4490 6843 8258 9869
0725 2490 3833 4494 6899 8272 9879
0803 2507 3878 4535 6994 8475 9895
0875 2566 3914 4958 7032 8687 9934
1049 2648 3934 5305 7041 8692
1067 2711 3937 5326 7098 8705
1127 2812 3952 5336 7322 8752
1220 2866 4075 5541 7323 8771
1418 2898 4136 5846 7450 8803

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:13/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 824945
2nd Prize Rs.7000/- 85238
3rd Prize Rs.3500/-
00831 10749 13825 31820 41514
56877 57239 67113 80431 86285
4th Prize Rs.200/-
1706 2933 4164 4346 4933 5458 6181
6261 8465 9363
5th Prize Rs.100/-
0299 1775 2826 3537 6143 7450 7661
8057 8945 9414
6th Prize Rs.50/-
0114 1279 2588 4045 6159 7930 9330
0129 1361 2630 4270 6163 8029 9409
0134 1499 3040 4368 6197 8086 9440
0190 1539 3149 4586 6223 8279 9479
0390 1848 3153 4798 6669 8290 9523
0434 2008 3195 4826 6875 8405 9569
0442 2053 3278 4969 6914 8486 9572
0474 2101 3289 4999 6986 8532 9608
0961 2105 3291 5038 7062 8722 9801
0967 2131 3344 5055 7088 8813 9884
1030 2156 3525 5156 7242 8988
1102 2282 3539 5359 7244 9026
1107 2338 3563 5545 7309 9075
1171 2371 3784 5844 7342 9144
1242 2449 3934 6131 7900 9235

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 334890
2nd Prize Rs.7000/- 00951
3rd Prize Rs.3500/-
01697 02226 08752 14038 18612
30706 31306 48818 63301 80540
4th Prize Rs.200/-
0523 2019 2786 5251 6276 6862 7578
8845 9105 9759
5th Prize Rs.100/-
1814 2421 3240 3903 4715 4797 7164
7430 7928 8269
6th Prize Rs.50/-
0050 1285 3416 4679 6196 7873 8951
0139 1333 3503 4844 6262 8001 9007
0205 1505 3523 4880 6352 8004 9403
0240 1758 3712 5061 6393 8074 9440
0293 1803 3766 5066 6731 8172 9675
0431 2177 3861 5243 6820 8186 9680
0477 2184 3913 5444 6909 8187 9714
0566 2240 3942 5481 7208 8217 9754
0573 2296 4113 5589 7213 8288 9908
0729 2336 4179 5597 7222 8340 9990
0894 2369 4249 5629 7270 8383
0930 2412 4286 5873 7285 8425
0977 2550 4363 6048 7528 8528
1077 2998 4500 6107 7724 8744
1272 3070 4543 6186 7848 8755

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:13/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 235223
2nd Prize Rs.7000/- 27549
3rd Prize Rs.3500/-
14135 27351 46984 57944 59290
63446 64704 75621 77313 85981
4th Prize Rs.200/-
0353 1194 1454 4016 6163 7028 7103
8642 9288 9895
5th Prize Rs.100/-
1067 2588 3084 3658 5318 5381 5660
6383 7510 7651
6th Prize Rs.50/-
0036 1620 3324 4733 5724 7284 8899
0037 1859 3704 4760 5845 7612 8976
0169 1901 3989 4794 6010 7752 9222
0352 1914 3991 4811 6165 7785 9299
0455 1927 4045 4829 6276 7806 9516
0488 1982 4052 4888 6296 7857 9544
0672 2031 4332 4903 6299 7862 9613
0759 2062 4334 4929 6451 7967 9725
0778 2143 4379 4943 6477 8056 9736
1156 2156 4394 4969 6520 8139 9767
1185 2649 4447 5311 6800 8254
1379 2827 4547 5500 6805 8362
1383 2904 4575 5579 6902 8584
1447 3209 4690 5580 6955 8736
1606 3234 4693 5671 7116 8867

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 154588
2nd Prize Rs.7000/- 52709
3rd Prize Rs.3500/-
16956 24081 53513 64293 71576
75582 79366 86140 89559 91736
4th Prize Rs.200/-
0817 1773 3579 3748 4492 6924 7776
8319 8927 9894
5th Prize Rs.100/-
5783 7005 7134 7576 8082 8275 8335
8491 9281 9674
6th Prize Rs.50/-
0157 1688 3658 5467 6918 7946 9383
0207 1690 3875 5490 7043 7950 9427
0437 1995 3894 5530 7065 8170 9458
0655 2063 3924 5567 7100 8203 9488
0775 2112 4002 5763 7144 8339 9530
0858 2437 4043 5768 7466 8618 9572
0899 2449 4181 5813 7496 8681 9590
1032 2702 4286 6002 7509 8749 9660
1188 2748 4332 6021 7558 8818 9678
1301 3139 4451 6374 7564 8850 9748
1329 3260 4467 6510 7662 8866
1489 3288 4567 6605 7694 8985
1622 3337 4630 6626 7741 9022
1661 3366 4917 6684 7756 9196
1672 3545 4922 6777 7892 9228

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:13/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 685226
2nd Prize Rs.7000/- 63848
3rd Prize Rs.3500/-
17603 28504 39317 41210 52136
63343 74535 85736 96344 96821
4th Prize Rs.200/-
1114 1746 1761 1965 2302 2316 3691
4348 5291 5843
5th Prize Rs.100/-
0882 1771 2880 3042 4121 4691 6818
7064 7706 8040
6th Prize Rs.50/-
0047 1716 2870 3722 5301 7098 8687
0129 1772 2919 3849 5399 7155 8731
0140 1830 3005 3934 5434 7171 8790
0165 1842 3169 3958 5439 7222 8837
0389 1876 3200 4064 5630 7414 9115
0648 1971 3217 4219 5732 7965 9167
0682 2000 3248 4259 5902 7987 9223
0827 2090 3255 4287 5933 8138 9306
0892 2249 3356 4329 5998 8259 9535
0904 2267 3374 4483 6265 8274 9661
0936 2374 3392 4624 6564 8312
1011 2389 3456 4990 6768 8370
1128 2731 3510 4993 6808 8407
1283 2802 3566 5136 6951 8416
1413 2863 3684 5242 6958 8576

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 527931
2nd Prize Rs.7000/- 73933
3rd Prize Rs.3500/-
16726 27302 38727 49355 51269
62192 62960 73434 84461 95439
4th Prize Rs.200/-
0575 1572 2853 3437 4175 5406 7710
8257 8777 9177
5th Prize Rs.100/-
0940 2499 5508 6507 7835 8047 8269
9111 9438 9465
6th Prize Rs.50/-
0048 2189 3649 4475 6534 7922 9250
0088 2217 3663 4558 6557 7955 9259
0270 2280 3669 4705 6770 8131 9384
0284 2289 3670 4815 6801 8448 9462
0503 2448 3715 4917 6805 8488 9547
0519 2458 3777 4918 6905 8506 9628
0599 2558 3864 4922 6935 8513 9717
0879 2884 3940 4947 7009 8528 9847
1102 2954 4021 4969 7022 8555 9875
1111 2961 4188 5723 7250 8665 9987
1169 2998 4220 5757 7463 8709
1300 3287 4310 5779 7507 8780
1302 3321 4332 5846 7593 9115
1455 3323 4421 6108 7826 9147
2090 3441 4470 6163 7888 9188



# 29న షార్ నుంచి జిఎస్ఎల్వి ఎఫ్12 ద్వారా ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మే 13 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 29న నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం చేపట్టనున్నారు. భూ, జల మార్గాలలో మార్గదర్శిగా ఉపయోగపడనున్న ఎన్‌విఎస్-01 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలోకి చేర్చనున్నారు. నావిక్ శాటిలైట్ సిరీస్‌లో భాగంగా ఈ ఉపగ్రహాన్ని ఇస్రో రూపొందించింది. 2016లో ప్రయోగించిన ఐఆర్ఎన్ఎస్ఎస్-1జి శాటిలైట్‌కు రీప్లేస్‌గా ప్రస్తుతం ఎన్‌విఎస్-01 ఉపగ్రహాన్ని తయారు చేశారు. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ నెల 29న ఉదయం ఈప్రయోగం ఉంటుందని పేర్కొంది. ఇప్పటికే నావిక్ సిరీస్‌లో కొన్ని ఉపగ్రహాలు అంతరిక్షంలోకి ప్రవేశించి నావిగేషన్ సేవలను అందిస్తున్నాయి. ఈ తాజా ప్రయోగం కూడా సక్సెస్ సాధించి గూగుల్ వంటి సమాచార సేవలను ఖచ్చితమైన రీతిలో అందిస్తాయని దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు.



# జైభీమ్ పార్టీ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ అరెస్ట్

**విజయవాడ,మే13, ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్-5 జోన్‌కు వ్యతిరేకంగా పాదయాత్రను తలపెట్టిన జైభీమ్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్‌ను శనివారం పోలీసులు అరెస్ట్ చేసారు. 'న్యాయం కోసం నేను సైతం' కీలక నినాదంతో శనివారం విజయవాడ నుంచి అమరావతి ప్రాంతంలోని అంబేద్కర్ స్మృతివనం వరకు పాదయాత్ర చేయాలని జడ శ్రావణ్‌కుమార్ నిర్ణయించుకున్నారు. ఆ మేరకు ఆయన మీడియాకు వెల్లడించారు. ప్రకటించినట్లుగానే శనివారం ఉదయం విజయవాడ నుంచి జడ శ్రావణ్‌కుమార్ పాదయాత్రకు సిద్ధమవుతుండగానే ఆయన బసచేసిన హోటల్ ముందు పోలీసులు భారీగా మోహరించారు. బయటకు రాగానే ఆయన్ను పోలీసులు అరెస్ట్‌చేసి భవానిపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తనను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని జడ శ్రావణ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. తనను పోలీస్ స్టేషన్‌లో ఉంచినా, జైల్లో పెట్టినా, ఎక్కడికి తీసు కుని వెళ్ళినా దీక్ష కొనసాగుతుందన్నారు.

# జొన్నాడలో హిజ్రా దారుణ హత్య

**ఆలమూరు, మే 13, ప్రభా తవార్త:** అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో 216(ఏ) జాతీయ రహదారిపై కాలువ డ్యామ్ వద్ద హిజ్రాను గుర్తు తెలియని వ్యక్తులు దారుణ హత్య చేసి పంట కాలువలో విసిరి వేశారు.



స్థానికులు తెలియజేసిన వివరాల ప్రకారం... పశ్చిమగోదావరి జిల్లా మాధవరం మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మరిపట్ల ఆనంద్ (33) అనే వ్యక్తి (హిజ్రాను) గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి తీవ్రంగా గాయపరిచి హత్య చేసి పంట కాలువలో విసిరి వేశారు. ఈ మేరకు శనివారం ఉదయం కొత్తపేట డిఎస్పి కె.వెంకట రమణ, రావులపాలెం సర్కిల్ సిఐ రజిని కుమార్, రావులపాలెం ఎస్సై వెంకటరమణ కలిసి హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని పూర్తి ఆధారాలు కొరకు వేలిముద్ర నిపుణులను, డాగ్ స్క్వాడ్ బృందాన్ని పిలిపించి స్థానిక ఎస్సై ఎస్. శివప్రసాద్ తమ సిబ్బంది సహకారంతో మరిన్ని ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై స్థానిక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# విజయవాడలో నిర్విఘ్నంగా సాగుతున్న మహాయజ్ఞం

## ప్రజా సంక్షేమం కోసమేనని స్పష్టం చేసిన ఉపముఖ్యమంత్రి కొట్టు

**విజయవాడ,మే13, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడనగరంలోని ఇందిరా గాంధీ క్రీడామైదానంలో జరుగుతున్న చండీ. రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్విఘ్నంగా జరుగుతుంది. యాగశాలల్లో సంప్రదాయక క్రతువులన్నీ శుభోక్తంగా జరుగుతున్నాయి. రుత్వికుల వేద ఘోషతో యాగశాల ప్రాంతం వేద ఘోషతో ప్రతిధ్వనిస్తుంది. మంగళదాయక శోభ మైదానంలో వర్ధిల్లుతుంది. భక్తజనం ఈ యాగాన్ని సందర్శించేందుకు భారీగా భక్తజనం భారీగా వివిధ ప్రాంతాలనుంచి తరలివస్తున్నారు. శనివారం రెండవ రోజుకు చేరుకున్న ఈ యజ్ఞశాల సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ దగ్గర దేవాదాయశాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ మహాయజ్ఞం రెండవ రోజుకు చేరుకుంటున్నది. ప్రజా సంక్షేమం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శాస్త్రోక్తంగా, శాస్త్రీయంగా ఇటువంటి యజ్ఞం ఎక్కడా జరుగలేదన్నారు. ఇది మహోత్కృష్ట కార్యక్రమం అన్నారు. ఎవరు ఊహించని విధంగా పూర్వకాల, ఇతిహాసాలలో మునులు ఆనాటి మహారాజులు నిర్వహించిన మహాయజ్ఞ కార్యక్రమాన్ని దేవాదాయశాఖ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సీఎం జగన్ అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా నిర్వహించడానికి రెవెన్యూ, పోలీసు, నగరపాలక సంస్థ, విద్యుత్, అగ్నిమాపక శాఖ అన్ని శాఖలకు చెందిన వారు సహకారం అందిస్తున్నార న్నారు. ఇది వారు అదృష్టంగా భావిస్తున్నారన్నారు. మహా యాగాన్ని, ఇక్కడి పవిత్ర కృతులను చూసిన ప్రతి భక్తుడు తమ జన్మ తరించిందని ఇటువంటి మహాభాగ్యాన్ని చేసే



శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ

అదృష్టాన్ని కల్పించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. ప్రతిరోజు చదురాగమ యాగశాలల యందు, 108 కుండములతో అగ్నిస్థాపన హోమాలు జరుగుతున్నాయి. తమిళనాడు నుండి వచ్చిన రుత్వికులతో వారికటాం మేరకు కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామన్నారు. 550మందికిపైగా రుత్వికులు, వారికి సహాయంగా 300మంది యజ్ఞయాగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. 32మంది సన్నాయి, డోలు వాయిద్య కళాకారుల శాస్త్రోక్తంగా యాగశాలకు అనుసంధానం చేస్తూ సహకారం అందిస్తు న్నామన్నారు. యాగశాలలకు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆర్. సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాత్రికేయులకు అండగా ప్రభుత్వం

## రాష్ట్ర సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

## జర్నలిస్టులకు అన్ని ఆరోగ్యసేవలు అందిస్తాం: మంత్రి విడదల రజిని

## పాత్రికేయుల కోసం నాలుగు నగరాల్లో హెల్త్ క్యాంపులు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తి నిర్వహణలో అత్యంత వత్తిడికి గురవుతూ తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న పాత్రికేయులకు ఏపీ ప్రభుత్వం అండగా నిలబడుతుందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణ( వేణు) తెలిపారు. మహిళా పాత్రికేయుల ఆరోగ్యవిషయంలోను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడతో సహా నాలుగు ప్రధాన నగరాలైన విశాఖ, రాజమండ్రి, తిరుపతిలతో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. విజయవాడ నగరంలోని లయోలా కళాశాల ప్రాంగణంలో శనివారం నుంచి రెండు రోజుల పాటు అందుబాటులో ఉండే విధంగా సమాచార పౌరసంబంధాల శాఖ వైద్య ఆరోగ్య సహకారంతో ఉచిత వైద్యఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఉచిత మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమంలో భాగంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, మణిపాల్ హాస్పిటల్ మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసారు. 17 వైద్యపరీక్షలను అందుబాటులో ఉంచిన ఈ శిబిరాన్ని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజినితో కలిసి రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణగోపాలకృష్ణమాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ఆదేశించారన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం అక్రిడిటేషన్‌లు, నాలుగు ఆరోగ్యశిబిరాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తులో గ్రామీణ విలేకరులకు అందుబాటులో వైద్యసేవలు తెచ్చామన్నారు. వారందరికి హెల్త్ కార్డులు ఇస్తున్నామన్నారు. ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజున చాలా మంది జర్నలిస్టుల హెల్త్ క్యాంప్‌ను పెట్టాలని కోరారన్నారు. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని క్యాంపు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. హెల్త్ క్యాంపులో ఒక్కొక్కరికి రూ.10వేల ఖర్చుతో మొత్తం టెస్టులు చేస్తారన్నారు. జర్నలిస్టులకు ఏ వైద్య సహాయం అవసరమైనా తమ కార్యాలయానికి వచ్చి సంప్రదించవచ్చునన్నారు. సీఎం జగన్ పాత్రికేయ సంక్షేమ కార్యక్రమాలు, వైద్య ఆరోగ్మ సేవలరు అందించేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. సంస్కరణలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేది జర్నలిస్టులన్నారు. ఎన్నికష్టాలు ఉన్నా జర్నలిస్టులు విలువ కోసం పని చేస్తున్నారన్నారు. జర్నలిస్టులు నిజాన్ని మంచి చూపిస్తారని నమ్ముతున్నానన్నారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు, కన్సల్టెన్సీ అనంతరం తదుపరి వైద్యం కూడా చేయిస్తామన్నారు. గ్రామ స్థాయిలోనే వారి ముంగిటలోనే వైద్యం అందేలా ఫ్యామిలి డాక్టర్ స్కీం ఏర్పాటు చేసామన్నారు. 17 మెడికల్ కాలేజీల్లో 5 మెడికల్ కాలేజీలకు క్లియరెన్స్ వచ్చిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు, ఇబ్బందులపై ప్రభుత్వానికి అవగాహన ఉందన్నారు. వారి ఆరోగ్య సంక్షేమంపై ప్రభుత్వానికి శ్రద్ధ ఉందన్నారు. జర్నలిస్ట్లులు అనేక ఒత్తిడుల మధ్య పనిచేస్తారన్నారు. వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జర్నలిస్టు హెల్త్ స్కీంలో రూ.1250తో హెల్త్‌కార్డు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. జర్నలిస్టులు అందరు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేయించుకోవాలన్నారు. 11 ప్రధాన ఆస్పత్రులు నుంచి వచ్చిన వారు ఇక్కడ 17 టెస్టులు నిర్వహిస్తున్నారు. మెమోగ్రఫీ చికిత్స కూడా అందు బాటులో ఉందన్నారు. తప్పని సరిగా అన్ని వైద్యచికిత్సలు చేయించుకోవాలన్నారు. శిబిరంలో మొదటి రోజు వైద్యపరీక్షలు, రెండవ రోజు చికిత్సలు, గుర్తించిన వైద్యసమస్యలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఎం తిరుమల కృష్ణబాబు మాట్లాడుతూ శిబిరంలో క్యాన్సర్ గుర్తింపు సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మహిళా జర్నలిస్టులతో సహా పాత్రికేయ మిత్రులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. క్యాన్సర్‌పైఅవగాహన కలిగించాలన్నారు. ఆరోగ్యశ్రీ సీఇవో ఎం.ఎన్ హరేందరప్రసాద్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సుమన్ తదితరులు ఈ శిబిర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పాత్రికేయుల వైద్యశిబిరం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

# రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

## ధర్నాలో బంధువుల ఆరోపణ

## త్రిసభ్య కమిటీ నివేదిక మేరకు కఠిన చర్యలు

**గుంతకల్లు రైల్వే, మే 13 ప్రభాతవార్త:** మా ఇంటి దేవతను రైల్వే ఆసుపత్రి వైద్యులు చంపేశారు బాబూ.. అంటూ బాధిత కుటుంబ సభ్యులు రోధిస్తూ ఆరోపించారు. రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతో పరిమళ మృతిచెందిందని ఆరోపించారు. వీళ్ల వైద్యులా.. యమకింకరులా అంటూ గుండెలు బాదుకుంటూ మృతురాలి చిన్నారుల గోడ, ఉరుసు ఊరికేపోదని మృతురాలి బంధువులు పేర్కొనడం బాధాకరం. రైల్వే ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలోపం.. నిర్లక్ష్యంల కారణంగా నిత్యం పరిమళం వెదజల్లాల్సిన సుగంధం మట్టిలో విలీనం అయిపోయింది.. స్థానిక రైల్వే ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణ లోపం.. నిర్లక్ష్యం.. నిర్వాకాల వెరసి పరిమళ (26) అనే మహిళ మృతి చెందిన సంఘటనపై శుక్రవారం స్థానిక డివిజనల్ రైల్వే సుపత్రి ప్రాంగణంలో బాధిత కుటుంబాల రోదనలు నిరననలు ధర్నాలతో ఆసుపత్రి ప్రాంగణం విషాద వలయంగా మారింది. వివరాల్లోకి వెళితే.. నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్, యశ్వంతపూర్ సి అండ్ డబ్ల్యూ డిపోలో హెల్పర్‌గా పని చేస్తున్న శివకుమార్‌ది అనంతపురం జిల్లా, గుంతకల్లు నియజకవర్గంలోని పామిడి మండలం దేవరపల్లి గ్రామం, శివకుమార్‌కు భార్య పరిమళ, మూడేళ్ల కుమారుడు నిరుపం, నాలుగేళ్లకుమార్తె గీతికలు ఉన్నారు. సొంత ఊరికి దగ్గరలో ఉంటుందన్న ఉద్దేశ్యంతో శివకుమార్ తన భార్య పరిమళకు స్థానిక రైల్వే డివిజనల్ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించాలని నిర్ణయించి మంగళవారం ఉదయం పరిమళ తల్లి అరుణమ్మ, అత్త సావిత్రలతో కలిసి రైల్వే ఆసుపత్రికి వచ్చారు. అయితే స్థానిక రైల్వే ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్, కార్డియాలజిస్ట్ వంటి సీనియర్ వైద్య నిపుణులు లేకపోవడంతో ఒప్పందం వైద్యురాలితోపాటు మరోవైద్యుడితో కలిసి పరిమళకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశారు. అనంతరం పరిమళ ఆరోగ్యం క్షీణించడంతోపాటు క్రమేణా విషమించి మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాల వారు శుక్రవారం స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే



మహిళ మృతికి నిరసనగా ధర్నా నిర్వహిస్తున్న బంధువులు ఇన్‌సెట్‌లో మృతురాలు (ఫైల్)

పరిమళ మృతిచెందిందని ఆరోపించారు. ఈ అంశాన్ని వైద్యులు, వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సకాలంలో మెరుగైన వైద్యం, చికిత్స అందకపోవడంతోనే పరిమళ మరణించిందన్నారు. విచారణ కమిటీ కేవలం ఒక పక్షం వాదనలు మాత్రమే వినకుండా, ఇరుపక్షాల వాదనలను వినాలని వారు డిమాండ్ చేశారు. విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామని పేర్కొంటూ, అవసరమైతే పరిమళ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాలని గట్టిగా కోరారు. ఇదిలా ఉండగా తమ తల్లి, ఈలోకం విడిచి వెళ్లిపోయిందన్న విషయం తెలియని ఆ పసికందులు తమ తల్లి రాక కోసం ఆతృతగా ఎదురు చూస్తున్న ఆ ఎదురు చూపులు, చూపరుల హృదయాలను ద్రవింప చేశాయి. బరువెక్కిన వేదన భరిత హృదయాలతో కళ్లలో నీళ్ల తెప్పించాయి. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ గజలక్ష్మి ప్రభావతి, మాట్లాడుతూ.. మహిళా మృతిపై జోనల్ ఉన్నతాధికారులు త్రి సభ్య కమిటీ వేశ్శారని, వాటి నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పలు దఫాలుగా జరిగిన చర్చల్లో ఐపిఎఫ్ రమేష్‌గౌడ్, ఎఎన్ఓ ఈశ్వరమ్మ, చీఫ్ ఆఫీసర్ సూపరింటెండెంట్ జహంగీర్ బాషా, చీఫ్ మాట్రన్ సుదర్శణమ్మ, రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఇంటెలిజెన్స్ బృందాలు, బాధత కుటుంబాలకు చెందిన సంబంధిత బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి అంజనాద్రిలో హనుమత్ జయంతి

## 16న ధర్మగిరిలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపైన మరోదివ్యక్షేత్రం ఆకాశగంగ సమీపంలోని "అంజనాద్రి"లోనే అంజనీదేవి హనుమంతునికి జన్మనిచ్చిందని పురాణాలు, శాస్త్రాలు ఆధారంగా టిటిడి పండితుల కమిటీ ధృవీకరించిన నేపథ్యంలో తిరుమల అంజనాద్రిలో హనుమజ్జయంతి ఉత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఆదివారం నుంచి గురువారం వరకు ఐదురోజులపాటు అంజనాద్రిలోనే హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా జరిపిస్తున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు టిటిడి చేపట్టింది. ఆదివారం హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోంది. హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా అంజనాద్రి ఆకాశగంగ, జపాలి, నాదనీరాజన వేదిక, ధర్మగిరి విజ్ఞాన పీఠం, బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఐదురోజులు ఉత్సవాలు నిర్వహించనుంది. ఈనెల 16వతేదీ మంగళవారం దాదాపు 16గంటల పాటు 67మంది ప్రముఖ పండితులతో తిరుమల ధర్మగిరి వేదపాఠశాలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం చేపడుతున్నారు. 16వతేదీ



మంగళవారం ఉదయం 5.50గంటల నుంచి రాత్రి 10.30గంటల వరకు నిరాటంకంగా అఖండపారాయణంలో 2,900శ్లోకాలను పండితులు పారాయణం చేయనున్నారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్ళి సీతమ్మజాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియజేసే పూర్తి ఘట్టంలోని ఈ శ్లోకాలు విశ్రాంతి లేకుండా రామకార్యం కోసం వెళ్ళిన విధంగా పండితులు నిరంతరాయంగా సంపూర్ణ సుందరకాండను పారాయణం చేస్తారు.



# ప్రజలందరినీ గంగమ్మతల్లి చల్లగా ఆశీర్వదిస్తుంది

## సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతిస్వామి

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పుణ్యక్షేత్రంలో, మహానగరంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మతల్లి ఆశీస్సులతో దేశంలోని ప్రజలందరూ చల్లంగా ఉండాలని కోరినట్లు కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతిస్వామి తెలిపారు. తిరుపతినగరానికి గంగమ్మతల్లి గ్రామదేవతగా ప్రజలను కాపాడుతోందని అన్నారు. అమ్మవారికి ఆలయం పునర్నిర్మాణం చేపట్టి, విగ్రహప్రతిష్టాపన చేయడం, మహాకుంభాభిషేకం, గంగమ్మజాతర ఉత్సవాలు వేడుకగా జరిపించడంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి కృషి అభినందనీయమన్నారు. శ్రీకృష్ణదేవరాయులు అనేక యుద్ధ సమయాల్లో ఎల్లమ్మఅమ్మవారిని పూజించి విజయాలు అందుకున్నారన్నారు. ఆధ్యాత్మిక యుద్ధాల్లో భూమన కరుణాకర్‌రెడ్డి తప్పకుండా విజ యం సాధించాలని ఆశీర్వదించారు. శనివారం ఉద యం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వద్దకు విచ్చేసిన సిద్దేశ్వరానందభారతిస్వామి, రమ్యానందభారతి స్వామిలకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్లు, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలోనికి తీసుకెళ్లి గంగమ్మ దర్శనం చేయించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గోవిందుని దర్శన కోటా క్యాలండర్ విడుదల

## ప్రతినెలా ఇదే తేదీల్లో ఆన్‌లైన్‌లో భక్తులకు జారీ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 90రోజులకు ముందుగానే విడుదల చేస్తున్న ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రతినెలా ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్లు, వృద్ధులు, దివ్యాంగులు, ప్రత్యేక దర్శనాల టోకెన్లు, అంగప్రదక్షిణ టోకెన్లు, శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇకనుంచి భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రతినెలా నిర్ణీతేదీల్లో ఆన్‌లైన్‌లో విడుదల చేసేవిధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చర్యలు తీసుకున్నారు. తదనుగుణంగా టిటిడి ఐటి విభాగం సిబ్బందికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా ప్రతినెలా 18వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఆనందనిలయుడికి జరిపించే ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాలసేవ, అర్చన, అష్టదళపాద పద్మారాధన వంటి సేవలకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో నమోదవు తుంది. ప్రతినెలా 21వతేదీ ఆలయంలో ప్రత్య క్షంగా పాల్గొనే సేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను 500 రూపాయలు ఆన్‌లైన్‌లో పాల్గొనే సేవకు కనెక్ట్‌చేయబడిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు జారీ అవుతాయి. ప్రతినెలా 23వతేదీ శ్రీవాణి ట్రస్ట్ దాతలకు సంబంధించిన బ్రేక్ దర్శనం టిక్కెట్లు, గోవిందుని అంగప్రదక్షిణం, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడే ప్రత్యేక భక్తులకు టోకెన్లు, ప్రతినెలా 24వతేదీ 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు, ఇక 25వతేదీ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ వివరాలు, తేదీలను గుర్తుంచుకుని భక్తులు తమకు అనుకూలమైన దర్శన టిక్కెట్లు, గదులను బుక్‌చేసుకోవాలని టిటిడి ఇఒ ధర్మారెడ్డి కోరారు.

# తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

## శ్రీవారిసేవలో సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ రమణ

**తిరుమల,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని, అంతా శుభాలు కలగాలని ప్రార్థించినట్లు సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. శనివారం ఉదయం సుందర తిరుమల శుద్ధ తిరుమల కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జస్టిస్ రమణ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయ ధ్వజ స్తంభానికి మొక్కిన అనంతరం ఆనందనిలయుడ్ని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# తనిఖీల పేరుతో కళాశాలలపై వేధింపులు..

## ఎపి ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాంతికుమార్

**విజయవాడ, మే13, ప్రభాతవార్త:** తనిఖీల పేరుతో రాష్ట్రంలో ఉన్న ఒకేషనల్ కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వ వేధింపులకు గురిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి శాంతి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని ఒక హోటల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించని కార్పోరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు కొమ్ము కాస్తోందన్నారు. ఎక్కువ మొత్తాల్లో ఫీజులు చెల్లించలేని గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఒకేషనల్ కళాశాలలపై తరచుగా ఇన్‌స్పెక్షన్ పేరుతో దాడులు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తనిఖీలు రద్దు చేసి కళాశాలల ఉనికిని కాపాడాలని కోరారు. అదే విధంగా కళాశాలలకు బోధనా రుసుము పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతు బాలరాజు, కార్యదర్శి అయితా బత్తుల బుజ్జి దొర, కోశాధికారి నక్కా నాగేంద్రప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, శ్రీనివాసరావు, లింకన్, దేవదానం, మోజెస్, జెవి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు శాంతికుమార్

# వాయులింగేశ్వరుని సేవకు పోటెత్తిన భక్త జనం

## స్వల్ప తోపులాట: తెలంగాణ బాలునికి గాయాలు

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు. అయితే భక్తుల రద్దీ అధికం కావటంతో తెలంగాణ రాష్ట్రం వికరాబాదు తాండూరు నుంచి ఓ కుటుంబం స్వామి దర్శనానికి వచ్చారు. అయితే రద్దీతో తోపులాట చోటు చేసుకోవటంతో ఆ కుటుంబానికి చెందిన సాయిప్రదీప్ అనే బాలుడు పడిపోయాడు. ఆతని తలకు గాయాలయ్యాయి. అతన్ని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స ఇప్పించారు.

**భక్తుల బస గురించి పట్టించుకోరేం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శుక్రవారంరాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు.



**సామాన్య భక్తుల తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది. లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం, ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. రాత్రి వచ్చిన భక్తులు తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు. కనీసం టీ కూడా దొరకని స్థితి. ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

**సత్రాలు నిర్మించింది ఎవరి కోసం**

శ్రీకాళహస్తీశ్వ రాలయం రూ.12కోట్లు వెచ్చించి లోబావిలో 125గదులు నిర్మించారు. అయితే అక్క డకు వెళ్ళటానికి వచ్చిన భక్తులకు దారి తెలియదు. దేవస్థానంకు సంబంధించి కృష్ణారెడ్డి మండపంలో గతంలో సమాచార కేంద్రం ఉండేది ఏ కారణాల చేతనో దానిని మూసివేసారు. అక్కడ సమాచార కేంద్రం లేదా సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయటానికి దేవస్థానం అధికారులు ఎందుకుచొరవ చూపటం లేదన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ రిసెప్షన్ ఏర్పాటు చేసి ఏ దేవస్థానం సత్రం ఎక్కడ ఉంది. అందులో బస వసతి ఏమిటి? అనేది వివరించవచ్చు.

ఐసిస్ ఉగ్రవాదం నుంచి ప్రపంచ దేశాలు బయటపడుతున్న తరుణంలో భారత్‌లో హెచ్‌యుటి పేరిట మరో ఉగ్రవాదసంస్థ పుట్టుకువచ్చింది. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో హెచ్‌యుటి బలంగానే వుండగా ఇప్పుడు భారత్‌లోనూ బలపడేందుకు ఈ సంస్థ వ్యూహాలు రచించసాగింది. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌తోపాటు హైదరాబాద్‌ను ముందుగా ఈ సంస్థ టార్గెట్ చేసినట్లుగా తేలింది. ఈసంస్థపై కొంతకాలంగా నిఘా వుంచిన కేంద్ర నిఘావర్గాలు మధ్యప్రదేశ్, తెలంగాణా పోలీసులను హెచ్చరించడంతో గత మంగళవారం నాడు ఈ సంస్థకు చెందిన 16 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు. మరుసటి రోజు మరొకడు దొరికిపోయాడు. మొత్తం 17 మంది పట్టుబడగా ఇందులో హైదరాబాద్‌లోఆరుగురు వున్నారు.వీరిలో ముగ్గురు ఉగ్రవాదులుహిందూ మతం నుంచి ముస్లిం మతంలోకి మారినట్లు తాజాగా వెలుగు చూసింది. పట్టుబడ్డ వారిని మధ్యప్రదేశ్‌కు తరలించి విచారణచేయసాగారు. వీరిలో భోపాల్‌కు చెందిన మహమ్మద్ సలీం ఇతను నగరంలోని ఓ వైద్య కళాశాలలో ఓ కీలక విభాగానికి హెచ్‌ఓడిగా వున్నాడు. ఇతగాడి అసలు పేరు సౌరబ్ రాజ్ వైద్య.ఇతనితో పాటు ఒడిషాకు చెందిన అబ్దుల్ రెహమాన్ ఇతను నగరంలోని ఓ బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు,పాతబస్తీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ అబ్బాస్‌లు జన్మతా హిందువులు అయినప్పటికీ మతం మార్చుకునిముస్లిం మతంలోకి మారినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. వీరు ఎందుకు మతం మారారు? కేవలం ఉగ్రవాద సంస్థలో చేరేందుకే వీరు మతం మారారా? మరేదైనా కారణాలున్నాయా? అనే విషయమై మధ్యప్రదేశ్ పోలీసులతోపాటుతెలంగాణ కౌంటర్ ఇంటెలి జెన్స్ పోలీసులు ఆరాతీస్తున్నారు. ఇదే విషయమై కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులుసైతం హైదరాబాద్ వచ్చి దీనిపై రెండురాష్ట్రాల పోలీసులతోమాట్లాడి వివరాలను సేకరించారు.కాగాహైదరాబాద్‌లో పట్టుబడ్డఆరుగురు ఉగ్రవాదులతోపాటు ఇంకా ఎవరైనావున్నారా?అనేకోణంలోవిచారణసాగుతోంది.

# ఆగని ఉగ్రమూకల ఆగడాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

సర్వమత సమభావానికి చిహ్నంగా వున్న హైదరాబాద్ మహా నగరంలో ఉగ్రమూకల కదలికలు, ఆగడాలు ఆగడం లేదు. దేశంలో ఎక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరిగినా దాని మూలాలు ఇక్కడే రట్టవుతుండడం హైదరాబాద్‌కువున్న పేరు ప్రతిష్టలను మంటగలుపుతున్నాయి.1992 డిసెంబర్‌లో యుపిలోని బాబరీ మసీదు విధ్వంసం తరువాత జంట నగరాలలో వెలుగు చూసిన ఉగ్రవాదం అనంతర కాలంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలనుంచి తాజాగా యూరప్‌లోని కొన్ని దేశాలు, మధ్య ఆసియా దేశాలతోపాటు దాయాది దేశం పాకిస్థాన్, భారత్‌కు మిత్రదేశంగా వున్న బంగ్లాదేశ్‌లోనూ బలంగావున్న హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థ దేశంలో వేళ్లూనుకునేందుకు చేసిన కుట్ర భగ్నమవడం సంచలనం రేపింది. ఈ క్రమంలో 17 మంది ఉగ్రవాదులు పట్టుబడగా ఇందులో 11మంది మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఆరుగురు హైదరాబాద్‌లో దొరికిపోయారు. హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఆరుగురు ఉగ్రవాదుల్లో ముగ్గురుజన్మతా హిందువులు అయినా మత మార్పిడితో ముస్లింలుగా మారి ఉగ్రవాదులుగా రూపాంతరం చెందడం పోలీసులను షాక్‌కు గురిచేసింది. హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థ భారత్‌లో రావడం కొత్తగానే వున్నా ఇది కొన్నేళ్ల క్రితం ప్రపంచ దేశాలను వణికించిన ఐసిస్ తరహాలో తానుకూడా రెచ్చిపోవాలనుకునే సంస్థగా చెప్పుకుంటోంది. నిన్నటివరకు జంట నగరాలలో పాకిస్థాన్ ప్రేరేపిత ఐఎస్ఐ ఉగ్రవాద సంస్థలే హింసకు పాల్పడగా ఆ తరువాత ఐసిస్‌కూడా ఇందులో చేరి కుట్రలకు తెరలేపింది.దీంతో ఉగ్రవాదం అనేకరూపాలు సంతరించుకుని31ఏళ్ల కాలంలో అనేక విధ్వంసాలకు నిలయంగా మారింది. ఈ క్రమంలోనే ఒక ఆత్మాహుతి ఘటనతోపాటు నాలుగు బాంబు పేలుళ్ల ఘటనలు జరగగా ఆత్మాహుతికి పాల్పడ్డ ఉగ్రవాదితో కలిపి 63మంది చనిపోయారు. ఇదే సమయంలో పలువురు రాజకీయ నాయకులతోపాటు కొందరు పోలీసు అధికారులు కూడా హత్యకు గురయ్యారు. ఇదంతా ఒక ఎత్తు కాగా మక్కా మసీదులో జరిగిన బాంబు దాడిలో ఏడుగురు, అనంతరం జరిగిన పోలీసు కాల్పుల్లో 11మంది మరణించడం మరో సంచలన ఘటనగా చెప్పాలి. ఈ పేలుడుకు మొదట పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు కారణంగా భావించినా ఆ తరువాత మరో సంస్థగా తేలడంతో ఈ సంస్థకు చెందిన వారిని అరెస్టు చేశారు. మొదట్లో హైదరాబాద్ వరకే పరిమితమైన ఉగ్రవాద కార్యకలాపాలు ఆ తరువాత తెలంగాణలోని పలు ప్రాంతాలకు విస్తరించడంతో ఆయా ప్రాంతాలలో కూడా ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాపోతోంది. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తరహాలో రాష్ట్రంలో ఉగ్రవాద కదలికలను శాశ్వతంగా అణచి వేసేందుకు ప్రత్యేక



విభాగం వుండాలని నిపుణులు కోరుతున్నారు.హైదరాబాద్ మహా నగరం నాలుగు వందల శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన నగరంగా అంతర్జాతీయ గుర్తింపు వున్నా ఇక్కడ తరచూ వెలుగు చూస్తున్న ఉగ్రమూకల కదలికలు అన్నివర్గాల వారిని అశాంతికి గురిచేస్తున్నాయి.1992లో బాబ్రీ మసీదు విధ్వంసానికి ముందు నగరంలో ఎలాంటి ఉగ్రవాద కదలికలు లేవని చెప్పాలి. అంతకు ముందు నగరంలో మత కలహాలు జరిగిన ఘటనలు వున్నా ఇవన్నీ రాజకీయ నేపథ్యంలోనే జరగడం గమనార్హం.అయితే 1992 తరువాత నగరంలో ఉగ్రవాద కదలికలు మొదలయ్యాయి. 1992లో మొదట అబిడ్స్, హుమాయూన్ నగర్ పోలీస్ స్టేషన్‌పై బాంబు దాడులు జరగగా ఆ తరువాత బిజెపి నాయకులు వరుసగా హత్యకు గురయ్యారు. దీని తరువాత ఈహత్యలకు కారకులైన ఉగ్రవాదులు తిరుమల్‌గిరిలో పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. దీనితరువాత ఉగ్రవాద కార్యకలాపాలు మరింత పెరిగాయి.ప్రతియేటా డిసెంబర్ ఆరవ తేదీన జరిగే బ్లాక్ డే పాతబస్తీలో పదేళ్లకుపైగా హింసకు దారితీసి ఏటా చాలామంది అమాయకులు బలవడం వరకువెళ్లింది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ ప్రేరేపిత జెకెఎల్ఎఫ్ సంస్థ నగరంలో రంగప్రవేశం చేసింది.ఈ సంస్థ ఉగ్రవాదులను పట్టుకునేందుకు టోలిచౌకిలోని బృందావన్ నగర్‌కు వెళ్లిన అప్పటి ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ కృష్ణ ప్రసాద్‌తో పాటు గన్‌మెన్ వెంకటేశ్వరరావు ఉగ్రవాదులకాల్పుల్లో చనిపోయారు. దీని తరువాత జరిగిన పోలీసు ఎన్‌కౌంటర్‌లో లాయక్‌అహ్మద్ అనే ఉగ్రవాది హతమయ్యాడు. అనంతరం మరో ఉగ్రవాది ముజీబ్ అహ్మద్‌ను అరెస్టు చేసి అతనికి జీవితఖైదు పడేలా చేయడంలో పోలీసులు విజయం సాధించారు.అయితే జీవితఖైదు శిక్ష పూర్తిచేసుకుని విడుదలైన ముజీబ్ మరోమారు ఉగ్రవాదిగా మారి పట్టుబడడం సంచలనం రేపింది.దీని తరువాత నగరంలో పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్ ఏ తోయిబా, హుజీతో పాటు మరికొన్ని ఉగ్రవాదసంస్థలు హైదరాబాద్‌ను అనేక మార్లు టార్గెట్‌చేయగా ఈ సంస్థల కుట్రలను పోలీసులు నిర్వీర్యం చేశారు. ఇదే సమయంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదసంస్థలు నగరంలో రెండుచోట్ల బాంబు పేలుళ్లకు పాల్పడి ఇద్దరిని బలిగొన్నారు.దీని తరువాత 2006 లో బేగంపేట్‌లోని అప్పటి టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై బంగ్లాదేశ్‌కు చెందిన దాలిన్ అనే ఉగ్రవాదితో పాక్ ఉగ్రవాద సంస్థలు ఆత్మాహుతి దాడిచేయించగా సత్యనారాయణ అనే హోంగార్డుతోపాటు ఉగ్రవాదిదాలిన్ కూడా చనిపోయాడు. ఈ ఘటన తరువాత సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ గణేష్ దేవాలయాన్ని పేల్చడానికి కుట్రపన్నడం, ఇదే సమయంలో నగరంలోని పలుచోట్ల పైపుబాంబులు పేల్చేం దుకు కుట్ర చేయడం. వీటిని పోలీసులు భగ్నం చేయడంతోపాటు పలువురు ఉగ్రవాదులను అరెస్టుచేశారు.ఈ క్రమంలోనే నగరంలోనిమలక్‌పేట్‌కు చెందిన బిలాల్‌అనే ఉగ్రవాది తన సోదరులతో కలిసి నగరంలో బాంబులుపేల్చడానికి కుట్రపన్నగా దీనిని కూడాపోలీసులు భగ్నంచేయగా అనంతరం బిలాల్ పాకిస్థాన్‌కు పారిపోయాడు. అనంతర కాలంలో బిలా ల్ పాక్‌లో పోలీసుకాల్పుల్లో హతమయ్యాడు. ఇక ఇదంతా ఒక ఎత్తుకాగా 2007 మే నెలలో మక్కామసీదులో జరిగిన బాంబుపేలుడులో ఏడుగురు,అనంతరం చెలరేగిన అల్లర్లను నివారించేందుకు జరిగిన పోలీసుకాల్పుల్లో మరో 11మంది మరణించడం దేశవ్యాప్తంగా కలకలంరేపింది. దీని తరువాత అదే ఏడాది ఆగస్టునెలలో లుంబినీపార్క్, గోకుల్ ఛాట్‌లో జరిగిన జంటపేలుళ్లలో 42మంది బలికాగా వంద మందికి పైగా క్షతగ్రాతులయ్యారు. మక్కామసీదు బాంబు పేలుడు, పోలీసు కాల్పులకు ప్రతీకారంగానే ఈ జంట పేలుళ్లకు పాల్పడినట్లు పాక్ ప్రేరేపిత ఇండియన్ ముజాహిదీన్ సంస్థ ఉగ్రవాదులు లేఖ వదలడం సంచలనంరేపింది.ఇదే సమయంలో మలక్‌పేట్‌లో పేలకుండా వున్న మరోబాంబును పోలీసులునిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ కుట్రకు కారకుడైన కర్ణాటకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోగా మిగతావారిలో పదిమంది పట్టుబడ్డారు. ఈ కేసుపై ఆరేళ్లక్రితం ఎన్ఐఎ ప్రత్యేకకోర్టు తీర్పును వెలువరించి నిందితులకు ఉరి శిక్షను విధించింది. దీని తరువాత 2013 ఫిబ్రవరి 21వతేదీన దిల్‌సుక్‌నగర్‌లో సంభవించిన జంటబాంబు పేలుళ్ల మరోసారి దేశవ్యాప్తంగా కలకలం రేపాయి. ఈ జంట పేలుళ్లలో 18మంది మరణించగా 150 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటనకు కూడా ఇండియన్ ముజాహిదీన్ సంస్థ కారణంగా తేలింది.దిల్‌సుక్‌నగర్ జంట పేలుళ్లకు ముందు 2002 నవంబర్ నెలలో దిల్‌సుక్‌నగర్‌లోని సాయిబాబాదేవా లయం వద్దజరిగిన బాంబుపేలుడులో ఇద్దరు మరణించగా మరోపదిమంది గాయపడ్డారు.ఉగ్రవాదులు భక్తులు ఎక్కువగా వుండే సమయంలో పేలేవిధంగా టైమర్‌ను అమర్చగా ఆశ్చర్యకరంగా భక్తులందరు వెళ్లిపోయిన తరువాత ఈ బాంబు పేలి పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. ఒకవేళ ఇది భక్తులుఎక్కువగావున్న సమయంలో పేలివుంటే మృతులసంఖ్య భారీగా వుండేదనడంలో ఎలాంటి సందేహంలేదు.సిమి ఉగ్రవాదుల కుట్రను పోలీసులు భగ్నం చేయగా దీనికి ప్రతీకారంగా సిమి కార్యకర్తలు అప్పటి బషీర్‌బాగ్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయంపై ఆకస్మికంగా దాడిచేశారు.సిమి కార్యకర్తలుపక్కాగా వ్యవహరించి ఆదివారం నాడు అప్పటిపోలీసు కమిషనర్ ఆర్‌పిసింగ్ మీడియా సమావేశం నిర్వహించే సమయంలోదాడికిపాల్పడి కమిషనరేట్‌లో బీభత్సం సృష్టించారు.అయితే పోలీసులు ఎదురు దాడిచేసి వారిని అరెస్టుచేయడంతో పెద్ద ముప్పుతప్పింది. ●

# గడిచిన గండం!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు తర్వాత ఒక సందేహం కలుగుతుంది. ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా బలపడ్డాడా? లేక బలహీనపడ్డాడా? అని. షిండేసహా 16మంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు అనర్హత వేటు వేస్తుందనీ, ఆ వెంటనే ప్రభుత్వం పతనమవుతుంది గనుకవెంటనే కొత్త సంకీర్ణంతో, కొత్తప్రభుత్వం ఏర్పడుతుందనీ చాలా మంది భావించారు. ముఖ్యంగా ఎన్సీపి అగ్రనేత అయిన అజిత్‌పవార్ తాను మరికొందరు ఎమ్మెల్యేలతో కలిసి బిజెపితో సంకీర్ణంగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా వ్యూహం రూపొందించారు. అయితే గత గురువారం (11,మే) సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టింది గాని, దిగిపొమ్మని షిండేకు చెప్పలేదు. ఉద్ధవ్‌ధాకరేను తిరిగి ముఖ్యమంత్రిగా నియమించే అవకాశం లేదని స్పష్టంగా చెప్పింది. ఈ రెండు కోణాల నుంచి చూస్తే షిండే ప్రస్తుతానికి గండంగడిచి గట్టెక్కినట్లే. సభ్యుల అనర్హత విషయంలో తాము జోక్యంచేసుకొనబోమనీ, ఆ వ్యవహారాన్ని పరిష్కరించవలసింది స్పీకరేనని స్పష్టంచేయడం వల్ల ఈ విషయం కూడా ఇప్పట్లో తేలవచ్చు. తేలకనూపోవచ్చు. అంటే ఆ కోణం నుంచి కూడా షిండే ప్రస్తుతానికి బయటపడినట్లే భావించాలి. పదవి ఊడిపోయి ఒడ్డున పడతాడనుకొన్న షిండే నిక్షేపంగా అదే ముఖ్యమంత్రి పదవిలో మరి కొంతకాలం కొనసాగనున్నాడని కూడా ఈ తీర్పు తర్వాత స్పష్టమైంది. రాజకీయ నాయకులకు ఓ గంట గడువిస్తే చాలు. ఎన్ని వ్యూహాలైనా అల్లగలుగుతారు. ఎంతైనా బలపడగలుగుతారు. ఇప్పుడు షిండేకు చాలా వ్యవధే దొరికింది.అందువల్ల శివసేన కథ ముందు ముందు మరి కొన్ని మలుపులు కూడా తిరుగుతుంది. ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ థాకరే 2022 జూన్ 29న రాజీనామా చేయడంతో ఆ పదవి ఖాళీ అయింది.దానితో షిండే నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అత్యధిక ఎమ్మెల్యేల మద్దతుతో బిజెపి ముందుకు వచ్చింది. ఆ పార్టీలో అగ్రనేత అయిన దేవేంద్ర ఫడ్నవిస్ గతంలో ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం ఉన్నది గనుక ఆయనే తిరిగి సిఎం అవుతారని షిండేకు డిప్యూటీ సిఎం ఇస్తారనీ అంచనాలువెలువడ్డాయి. అయితే వాటిని తారుమారు చేస్తూ బిజెపి అధిష్ఠానం నిర్ణయం తీసుకొంది. శివసేనలో చీలికతెచ్చి, ఉద్ధవ్ నాయకత్వంలోని మహావికాస్ అఘాడీ ప్రభుత్వాన్ని కూలగొట్టి బిజెపి అధికారంలోకి రావడానికి కారణమయ్యారనే 'అభిమానం'తో ముఖ్యమంత్రి పదవిని షిండేకే ఇచ్చి ఫడ్నవిస్‌ను వెనుక నిలబెట్టారు. అదొక వ్యూహం. మొత్తానికి ప్రభుత్వం మారింది, కొత్త నాయకత్వం వచ్చింది గాని, దానిలో షిండేవర్గం 'అనర్హత' చట్రంలో ఇరుక్కుంది. ఉద్ధవ్ శివసేన సహజంగానే సుప్రీం కోర్టును ఆశ్రయించడం, దానిపై వాదోపవాదాలు జరిగిన తర్వాత ఎట్టకేలకు కోర్టు తీర్పు వెల్లడించడం జరిగాయి కానీ,



ఏక్‌నాథ్ షిండే


ఎక్కడిగొంగళి అక్కడేఉంది.తీర్పు ముందు ఏ పరిస్థితి ఉన్నదో, తీర్పు తర్వాత కూడా అదే పరిస్థితి ఉంది. గవర్నర్ కోశ్యారి నిర్ణయాలను సుప్రీంకోర్టు తప్పుపట్టడం మామూలే. 2022 జూన్ 21న చేసిన తీర్మానంలో ఎమ్మెల్యేలెవరూ ఎంవిఎ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొన్నట్లుగా బహిరంగ ప్రకటన ఏదీ చేయలేదు. శివసేన పార్టీలో అంతర్గతంగా ఒక సంక్షోభం తలెత్తిందనే విషయం అప్పటికే అందరికి తెలిసిందే. అయినా, సాంకేతికంగా అటువంటి ప్రకటనలేవీ నాయకత్వం నుంచి వెలువడలేదు. అటువంటప్పుడు విశ్వాస పరీక్షకు ఎలా ఆదేశాలిస్తారని సుప్రీంకోర్టు గవర్నర్‌ను ప్రశ్నించింది. కానీ ఆ క్షణానికి గవర్నర్ తన విచక్షణాధికారాలను ఉపయోగించి నిర్ణయం తీసుకొని ఉండవచ్చు దాని వెనుక రాజకీయ శక్తుల ప్రభావం పడినాపడవచ్చు. గవర్నర్ల నిర్ణయాల మీద వారి పార్టీ అధిష్ఠానం ఆలోచనల ప్రభావం ఉండదని చెప్పలేం కదా! నిజానికి ఉండకూడదు. కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఎన్నో జరిగిపోతున్నాయి. అలాగే అదికూడా జరిగి ఉంటుంది. షిండే వర్గానికి చెందిన భరత్ గోగ్వాలేను విప్‌గా స్పీకర్‌నియమించడం కూడా చట్టవిరుద్ధమే. అయినా నియమించేశారు.దానినికూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. థాకరే విశ్వాస పరీక్షను ఎదుర్కొనకుండానే రాజీనామా చేయడం వల్ల యథాతథస్థితిని పునరుద్ధరించలేమని సుప్రీంకోర్టు చెప్పింది. సాంకేతికంగా అది వాస్తవమే.దానివల్ల షిండేకు బలం చేకూరినట్లయింది. అసెంబ్లీలో ముందుగా అసలైన శివసేన ఏదో తేలుస్తాననీ,అన్నివర్గాల వాదనలు విన్న తర్వాతే అనర్హత విషయంపై నిర్ణయం తీసుకొంటాననీ ప్రస్తుతస్పీకర్ రాహుల్ నర్వేకర్‌అంటున్నారు.మంచిదే. కానీ ఇప్పట్లో తేలుతుందా? సుప్రీంకోర్టులోనే తేలని విషయం స్పీకర్ కోర్టులో ఎప్పటికి తేలుతుంది? అనే అనుమానం సహజంగానే కలుగుతుంది. అటు ఉద్ధవ్ వర్గం,ఇటు షిండేవర్గాల వాదనలు మళ్లీ మొదటినుంచి వినాలంటే అందుకు ఎంతైనా వ్యవధి అవసరమవుతుంది.అంటే అప్పటిదాకా షిండే పదవికి ఢోకా లేనట్లే అనుకోవాలి. ఇక చాలా అవకాశం దొరికింది గనుక మంత్రి మండలిని విస్తరించడం వంటివి చేసి షిండే మరింత బలపడే సూచనలున్నాయి. గత ఆగస్టులో 18 మంది కేబినెట్ మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పదవులు ఎరవేస్తే ఉద్ధవ్ శిబిరం నుంచి మరికొందరు రావచ్చుకూడా. మరో 20, 25 మంత్రి పదవులు ఇచ్చే అవకాశంఉంది.గనుక వలసలు మరింతగా పెరుగుతాయి. ఇలా పదవి ఊడుతుందనుకున్న షిండే మరింత బలపడే సూచనలే ఎక్కువగా ఉన్నాయి. బిజెపి అధిష్ఠానం తన వ్యూహం మార్చుకుంటే తప్ప షిండే పదవికి ముప్పులేనట్లే భావించాలి. సుప్రీం తీర్పు చాలా వాస్తవాలు చెప్పినా పరిస్థితిలో మార్పు వచ్చే ఆదేశాలేవీ ఇవ్వకపోవడం గమనించవలసిన అంశం. ఉద్ధవ్ ప్రస్తుతానికి ఏవో ప్రకటనలు చేయడం మినహా నిశ్శబ్దంగా ఉండవలసిందే. ●

# ఇమ్రాన్ పార్టీలో 'డర్టీహ్యారీ' ప్రకంపనలు!

పాకిస్థాన్

**గన్ని మోహన్**

దాయాది దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరత మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుతో మరింతపెరిగిపోయింది. దేశంమొత్తం ఇపుడు అరెస్టులు,అల్లర్లు, ఘర్షణలు, ఉద్రిక్తతలతో అట్టుడికిపోతోంది.ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు అక్రమమని రెండు వారాలపాటు బెయిల్ మంజూరు చేసినా ఇపుడుదేశంలో చల్లారని మంటలు రాజకీయ అనిశ్చితిని మరింత పెంచేసాయి.తనను హత్య చేసేందుకు పాకిస్థాన్ మిలిటరీ మేజర్ కుట్రలు పన్నారని, రెండు పర్యాయాలు తనపై హత్యాయత్నం జరిగిందంటూ సాక్షాత్తూ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ సంస్థ చీఫ్‌పైనే పాక్‌మాజీ ప్రధాని విమర్శలు ఎక్కు పెట్టారు.పాకిస్థాన్ గూఢాచర్య సంస్థ ఐఎస్ఐ చీఫ్‌గా వ్యవహరిస్తున్న ఫైసల్ నసీర్‌పైనే ఇమ్రాన్ ఈ వ్యాఖ్యలు చేసారన్నది నిర్వివాదాంశం. ఇటీవలి కాలంలో ఇమ్రాన్ తరచూ 'డర్టీహ్యారీ' పదం ఎక్కువ వినియోగించారు. ఈ పదానికి విస్తృతఅర్థం కూడా తెలుసుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి డర్టీహ్యారీ అనేది ఒక హాలీవుడ్ సినిమా క్లింట్ ఈస్ట్‌వుడ్ ఈసినిమాలో ప్రధానపాత్ర పోషించాడు. ఇన్‌స్పెక్టర్ హెరాల్డ్ ఫ్రాన్సిస్ పాలన్ అనేపేరుతో అత్యంత కఠినవైఖరితో నడిచే అధికారిగా క్లింట్ ఈస్ట్‌వుడ్ కనిపిస్తాడు. నేరస్తులను పట్టుకోవడం కోసం వృత్తిపరమై, చట్టపరమైన పరిమితులు కూడా దాటేసేపాత్రలో క్లింట్ ఈస్ట్‌వుడ్ కనిపిస్తాడు. ఈడర్టీ హ్యారీ పదం అమెరికాలో విస్తృత ప్రాచుర్యం పొందింది. ఒక ఐకాన్‌గా మారిపోయింది. కర్కశంగా, అత్యంత కఠినంగా వ్యవహరించే పోలీస్ అధికారులను డర్టీహ్యారీ అని పిలవడం ఇపుడు పరిపాటిగా మారిపోయింది. ప్రస్తుతం ఐఎస్ఐ మేజర్ జనరల్ ఫైసల్ నసీర్‌ను ఇమ్రాన్ డర్టీ హ్యారీపేరుతో సంబోధిస్తున్నారు. తనను హత్యచేసేందుకు డర్టీహ్యారీని ప్రయోగించారని ఒక ర్యాలీలో సైతం ఆరోపించారు. అంతేకాకుండా జైలులోనే తన హత్యకు కుట్రలు చేసారని వీటన్నింటిలోనూ డర్టీ హ్యారీ పాత్ర ఉందని చెపుతూ వస్తున్న ఇమ్రాన్ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తం ఫైసల్‌నసీర్‌పైనే పెట్టారు.తనపార్టీకి చెందిన జర్నలిస్టు అర్షద్ షరీఫ్‌ను కూడా మేజర్‌జనరల్ నసీర్ హత్యచేయించారని, విదేశాల్లో తలదాచుకున్న తన మద్దతుదారుడిని విషవలయాన్ని ప్రయోగించి మట్టుబెట్టారని ఇమ్రాన్ ఆరోపించారు.అరెస్టు అయ్యేముందు కూడా తన కారులో కూర్చుని ఒక విడియోను రికార్డు చేసి మరీ తన సోషల్‌మీడియా ఖాతాలోపోస్టుచేసారు. తనను ఈ డర్టీహ్యారీ అతని మిత్రబృందం హత్య చేసేందుకు కుట్రలుచేసారని, నాజీవితం డర్టీహ్యారీ చేతుల్లో అంతంకావడమే అల్లా కోరికఅయితే అందుకు సిద్ధంగానే ఉన్నానని, మీరుకూడా సిద్ధంగా ఉన్నారా అంటూ ప్రజలనుద్దేశించి ప్రశ్నిస్తున్న విడియోను ప్రచారంలోకి వదిలారు. రానున్న రోజుల్లో పాకిస్థాన్ శ్రీలంక కంటే దారుణ పరిస్థితులు ఎదుర్కొనేప్రమాదం పొంచి ఉందంటూ ఇమ్రాన్ హెచ్చరికలు చేసారు. ప్రస్తుతం గూఢాచర్యసంస్థకు ఫైసల్ నసీర్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు.అంతేకాకుండా కౌంటర్ ఇంటెలిజెన్స్, కౌంటర్ ఆపరేషన్స్ కూడా ఆయనే పర్యవేక్షిస్తారు. వివిధ అత్యున్నత అవార్డులను సైతం పొందిన వ్యక్తి. పాక్‌లో అత్యున్నత పురస్కారాలు తంగా ఇ బసాలత్, హిలాల్ ఇ షుజాత్ వంటివాటిని అందుకున్న మేజర్ జనరల్‌గా నసీర్‌కు పేరుంది. మిలిటరీ సర్కిళ్లలో సూపర్‌స్పైగా ఆయనకు పేరుంది. ఐఎస్ఐ రాజకీయ విభాగం,దేశభద్రత విభాగాలుపర్యవేక్షిస్తారు. ప్రముఖ రచయిత చరిత్రకారుడు షమ్మా ఖాలిద్ కుమారుడే ఈ ఫైసల్‌నసీర్.ఇపుడు ఫైసల్‌పైనే ఇమ్రాన్ తనవిమర్శలు ఎక్కుపెట్టారు. గత ఏడాది నవంబరునుంచి రెండు పర్యాయాలు తన హత్యకు కుట్రలుచేసారని, తృటిలో తప్పించుకున్నానన్నారు. అలాగే అరెస్టుచేసిన తర్వాత జైలులో తనకు ఎలాంటి వసతులు కల్పించలేదని, కనీసం మంచినీరు కూడా ఇవ్వలేదని, గుండెపోటును ప్రేరేపించే ఉత్పత్తులు ఇంజెక్షన్లు ఇచ్చారని ఇమ్రాన్ వాపోయారు.అల్ ఖదీర్‌ట్రస్ట్ అవినీతికేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ఆవ రణలోనే ఇమ్రాన్‌ను అరెస్టుచేసి నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. కేవలం ఈ ఒక్క కేసు మాత్రమే కాకుండా మాజీ ప్రధానిపై మొత్తం 121కేసులు విచారణ పెండింగ్‌లో ఉన్నాయి.వీటన్నింటిని విచారిస్తే ఇమ్రాన్ ఇక భవిష్యత్తు జీవితం మొత్తం కారాగారవాసమే అవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఈలోపు తనపై హత్యకు కుట్రలు జరిగాయని వాటికి ప్రధాన బాధ్యత ప్రణాళిక అంతా కూడా 'డర్టీహ్యారీ' పనేనని ఇమ్రాన్ ఆరోపించారు.పాక్‌సైన్యంపై ఇటీవలి కాలంలో ఇలాంటి ఆరోపణలు ఎక్కువయ్యాయని, శృతిమించడం మంచి పరిణామంకాదని మొట్టమొదటిసారి సైన్యం, ఐఎస్ఐ తరపున ప్రకటన విడుదలైంది.గతంలో నవాజ్ షరీఫ్, ఆయన కుమార్తె మరియంనవాజ్, పిపిపినేతలు,చాలా మంది సైన్యంపై బహిరంగఆరోపణలు చేసారు.ఇపుడు ఇమ్రాన్‌సైతం అందుకు తక్కువేమీ తినకుండా నేరుగా ఐఎస్ఐ చీఫ్‌పైనే తనఆరోపణలు ఎక్కుపెట్టారు. విమర్శల్లో ఎంతనిజం ఉందన్నది పక్కనపెడితే గతఏడాది నవంబరు 22వ తేదీ కరాచిర్యాలీలో ఆయనపై దాడులు జరిగాయి. ఈదాడిలో స్వల్పగాయాలతో బయటపడిన ఇమ్రాన్ ఆ తర్వాతకూడా తనపై మరోసారి కుట్రలు జరిగాయని చెపుతూ వస్తున్నారు.ఇదంతా ఒకప్పుడు తానుప్రధానిగా ఉన్న కాలంలోకూడా పనిచేసిన సైనికగూఢాచర్యం అధికారిపైనే కావడం గమనార్హం. గతంలోకూడా ఇమ్రాన్ తన సన్నిహితుల హత్యోదాంతాల్లో ఈ సైనకాధికారి పేరునే ఉదహరించారు. సరిహద్దుల్లో చొరబాట్లను ప్రేరేపించడం, ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు వేయడం వంటివి ఈ ఫైసల్ నసీర్‌కు వెన్నతో పెట్టినవిద్య.అవి ఆయన దినచర్యలో భాగంగానే మారిపోయాయి ఇపుడు ఈ ఆరోపణలు సంగతి అటుంచితే ఇమ్రాన్ పుణ్యమాని పాకిస్థాన్‌లో కూడా ఒక డర్టీహ్యారీ ఉన్నట్లు ఆయన విసురుతున్న విమర్శలవల్ల బాహ్యప్రపంచానికి తెలిసింది. ●



ఫైసల్‌నసీర్

# అవనిలో వెలసిన ప్రత్యక్ష దైవం 'అమ్మ'



సుంకవల్లి సత్తిరాజు

నేటి సమాజంలో కని పెంచిన వారినికాటికి పంపే కాఠిన్యం ప్రబలమైపోయింది. ఎక్కడ చూసినా తల్లి దండ్రులను అత్యంత ఘోరంగా అనాథాశ్రమాల్లో వదిలేస్తున్నారు. కొంతమంది ఆ పుణ్యానికి కూడా నోచుకోవడం లేదు. భిక్షమెత్తుకుని బతుకుతూ ఎండకు ఎండి, వానకు తడిచి అనాథల్లా ఎక్కడో ప్రాణం వదిలేస్తున్నారు. కర్మకాండలకు కూడా నోచుకోలేక, శవాలను కుక్కలు,నక్కలు పీక్కుతినే అత్యంత దారుణమైన అమానుషత్వం నేటి ఆధునిక వ్యవస్థలో నెలకొంది. మనకు చదువులు నేర్పిన సంస్కారం ఎక్కడకుపోతున్నది. మనిషి గమ్యం ఎటువైపు పయనిస్తున్నది.మనుషులకు జంతువులకుతేడా ఏమిటి? అనే ప్రశ్న తీవ్రంగా వేధిస్తున్నది?ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారికి భవిష్యత్తులో తమకూ ఇదే దుర్గతి ప్రాపిస్తుందన్న జ్ఞానం కరవైనది. మన భవిష్యత్తుకోసం జీవితమంతా వెచ్చించిన వారికి జరుగుతున్న ఈ దురన్యాయం సమాజానికి శాపం. పేగు బంధం కడువిచిత్రమైనది.ఈ బంధం కారణంగానే ఎంతో మంది తమ జీవితాలను తమ బిడ్డల కోసం ధారవోసి, చివరి దశలో చూసే దిక్కులేక ఆవేదనతో క్రుంగికృశించిపోయి, మానసికంగా నలిగిపోయి మరణించిన వారెందరో నేటి సమాజంలో జరుగుతున్న అమానుషత్వానికి బలైపోతున్న వారి చరిత్రకు సాక్ష్యంగా చరిత్రలో మిగిలిపోతున్నారు. అమ్మ స్థానం అడుగంటిపోతున్నది. విలువకట్టలేని అమ్మస్థానానికి విలువనివ్వని కృతఘ్నుల లోకంలో విలువలు అధఃపాతాళంలోకి జారిపోతున్నాయి. అమ్మ అవనిలో వెలసిన దైవం. కనిపెంచిన దైవం అమ్మ కనిపించని దైవం కంటే మిన్న. నాస్తి మాతృ సమం దైవం' అన్నమాట అక్షరసత్యం. అవనికి అందం అమ్మ. 'బొమ్మలాంటి మనల్ని మనిషిగా మార్చిన అమ్మను తృణీకరించి తూలనాడడం తగునా?అమ్మలేనిదే మానవ జన్మశూన్యం. నవమాసాలు మోయడమే కాదు,నడకనేర్పి, నడత నేర్పి, అలనా పాలనా చూసి,లాలించి, గోరు ముద్దులు తినిపించి మన బతుకుకొక అర్థంచెప్పి, బతుకు తెరువుకు మార్గం చూపించి మరబొమ్మలాంటి మనల్ని మనిషిగా తీర్చిదిద్దే మహిమాన్విత శక్తి కేవలం అమ్మకే సొంతం. బాల్యంలో తప్పటడుగులను సరిచేసిన అమ్మ తనబిడ్డ యవ్వనదశలో వేసే తప్పటడుగులను సరిదిద్దలేదు కదా! అడ్డాలనాడే బిడ్డలు గాని గడ్డాలొచ్చాక బిడ్డలు కారు కదా! పెంచి, పెద్దవారిని చేసి, విద్యాధికులను చేసి, తన బిడ్డ గొప్పవాడైతే చూడాలని తపించే తల్లిని నడిరోడ్డుపాలు చేసి,నగుబాటు చేయడం తగునా? పెరిగి పెద్దయ్యాక, సమాజంలో మనకంటూ ఒకస్థానం కల్పించిన అమ్మ తమ స్తోమతకు సరితూగదని త్యజించడం అత్యంత అమానవీయం. తృణమోపణమో చెల్లించిఅమ్మను వదిలించుకోవాలని చూసే ప్రబుద్ధులు మానవత్వానికే మాయని మచ్చ. వార్థక్యంలో వృద్ధాశ్రమాలకు అంకితమిచ్చి తామూ మనుషులమేనంటూ ఏడాదికోసారి మాతృదినోత్సవం అంటూ హడావిడి చేస్తే చేసిన పాపంపోతుందా? వైతరణి వదిలి పెడుతుందా? తల్లిని హింసించి బతికినవారంతా హీనాత్ములు. మాతృహృదయ ఘోష మానవాళికి శాపం.మాతృమూర్తిని వేధించకూడదు. మానవత్వంతో మెలగాలి. మాతృదినోత్సవం ఒక పాశ్చాత్య సంస్కృతి. ఇది అనాదిగా వస్తున్న మన మానవీయ విలువలను ధ్వంసం చేసే ఆధునిక ప్రక్రియ. బతికుండగానే 'అమ్మ'ను అప్యాయతతో బతికించుకోవాలి.బతికుండగానే మానసికంగా చంపేసి, చనిపోయాక గొప్పలకోసం శిలావిగ్రహాలు పెట్టి అమ్మను కృత్రిమంగా ఆరాధిస్తూ అమ్మ ఆత్మను చంపేయడం అనాగరికం. తల్లిదండ్రుల మీద మమకారం లేని వారినిపుట్టలోని చెదలతో పోల్చిన వేమన శతకపద్యం నేటియువతకు శిరోధార్యం.పొలంలోని కలుపుమొక్కలు పంటకు నష్టం.పెద్దలకు విలువ నీయని యువతరం ధరిత్రికే భారం. సమాజంలో మానవత్వం నశించింది. కుటుంబ వ్యవస్థలో దానవత్వం ప్రబలింది.అడుగడుగునా అమానవీయ కోణం ఆవిష్కరించబడింది.ఇలాంటి పరిణామాల ఫలితమే మనుషుల మనసులు శిలాసదృశంలా ఘనీభవించడానికి మూలకారణం. కుటుంబవ్యవస్థలో మమకారాలు నశించాయి. రక్తసంబంధాలు గాడి తప్పాయి. పెద్దల పట్ల గౌరవం సన్నగిల్లింది. మనలో మానవత్వపు ఛాయలు మటుమాయమైన ఫలితమే వృద్ధాశ్రమాల ఆవిర్భావానికి మూలకారణం. మానవీయ విలువలు నేర్పని చదు



వులు నిరర్థకం. విదేశీ వ్యామోహంలో పరిపక్వత లేని ప్రేమల మాయామోహంలో పడి తల్లిదండ్రులను, పెద్దలను అగౌరవపరిచే ప్రబుద్ధులు తయారైనారు. తమకోసం అహర్నిశలూ శ్రమించిన పెద్దలను పూచిక పుల్లల్లా తీసిపారేసే నైజం ప్రబలింది.విదేశీ సంస్కృతిని అలవరుచుకుని, మాతృదినోత్సవం, పితృదినోత్సవం అనే పేర్లతో సంవత్సరానికొకసారి మొక్కుబడిగా వారిని పరామర్శించడం అనాగరిక పోకడలకు నిదర్శనం. అవసానదశలో అవయవాలు పనిచేయక, దిక్కూమొక్కూ లేని దౌర్భాగ్య పరిస్థితుల్లో దారితెన్నూ దొరకని నైరాశ్యంలో అనాథలై ఆత్మహత్యల పాలవుతున్న అభాగ్యులకు వృద్ధాశ్రమాలే దిక్కవడం కడు శోచనీయం. వృద్ధాశ్రమాలు తిండి పెట్టగలవేమో కానీ తమ సొంత ఇంట్లో ఉన్న సంతృప్తి వృద్ధాశ్రమాల్లో లభిస్తుందా? తమకోసం సర్వం త్యాగం చేసి, చివరకు మెడబట్టి గెంటించుకునే దుస్థితి హృదయ శల్యమే కదా! ఇకనైనా మనం మేల్కొని రేపు మన గతి కూడా ఇంతేనన్న స్పృహతో మెలగవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటి యువతరమే రేపటి వృద్ధతరమన్న కనీస పరిణితి నెలకొనాలి. విద్యార్థిదశలోనే పెద్దలను ఎలా గౌరవించాలో తల్లిదండ్రులను అవసాన దశలో ఎలా సంరక్షించాలో పాఠ్యాంశాలలో చేర్చాలి,నేర్పాలి. మాతృదినోత్సవాల పేరిట జరిగే సభలు, సమావేశాలు,మాతృవేదనకు పరిష్కారమార్గాలు కావు.బిడ్డల భవిష్యత్తు కోసం తపించి, శ్రమించిన తొలి గురువు జన్మప్రదాత అమ్మ. అలాంటి మాతృమూర్తికి ముదిమి వయసులో జరుగుతున్న పరాభవాలు, ఈసడింపులు, నీతిబాహ్యమైనవి. మనిషిని మనిషిగా గౌరవించని అవివేకం వ్రేళ్లూనుకోవడం దురదృష్టకరం. మనిషి మరణించినా మనిషి ఆశయాలు సజీవంగా బతకాలి. బతుకుతూ మరణించడం కంటే మరణించి జీవించడం మేలు. భావితరాలకు వెలుగునిచ్చే అనుభవ పాఠాలు పెద్దల వద్దనున్న నిగూఢమైన అస్తిపాస్తులు.భావితరాలకు ప్రతినిధులైన నేటి విద్యార్థులను సరైన దారిలో తీర్చిదిద్దే విద్యాధనం ఉపాధ్యాయుల చెంతఉంది. మనం చెప్పే విషయాలేవీ విద్యార్థుల చెవికెక్కకపోవచ్చు. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుల్లా మనవంతు ప్రయత్నంచేయాలి. మన ప్రయత్నంకాలక్రమంలో సుమధుర ఫలాలనివ్వడం తథ్యం.ఆనాడే మాతృదినోత్సవాల పేరిట జరుగుతున్న మనసులేని మనుషులు జరిపే కృత్రిమమైన ప్రచార ఆర్భాటాలకు స్వస్తివాక్యం చెప్పగలం. గతించిన అమ్మను కలలో స్మరించడం కాదు ఇలలో పూజించాలి. చిన్నప్పటి నుంచి పిల్లలను గారాబంగా పెంచుతూ, ప్రయోజకులను చేయాలనే తపనతో విరిసీ విరయని ప్రాయంలో విద్యాలయాలకు బంధీ చేస్తున్నాం. చదువుల పేరుతో వారిని నిజమైన మానసిక ఎదుగుదలకు దూరంచేస్తున్నాం. ఉన్నత చదువులను చదివించి డబ్బు సంపాదనవైపు వారిదృష్టిని మళ్లిస్తున్నాం. ఉన్నత చదువులు చదివినా ఉన్నతంగా ఎదగని వారు పెద్దలను ఎలా గౌరవిస్తారు? తమ పిల్లలు గొప్పగొప్ప ఉద్యోగాలు చేయా లని తపన తప్ప వేరేలక్ష్యం తల్లిదండ్రులకు ఉండడం లేదు. ఇంట్లో అందరితో కలిసి అప్యాయతలతో గడపవలసిన బాల్యాన్ని చదు వుల పేరుతో బలిచేస్తున్నాం. అమ్మచేతిలో గోరుముద్దలు తిని పెరగాల్సిన పసిప్రాయాన్ని హాస్టళ్లకు అంకితం చేస్తున్నాం. చిన్న తనంలో నేర్పని మంచిచెడుల విచక్షణా జ్ఞానం పెద్ద వయ సులో అలవడునా? చదువుల్లో, సమాజంలో లేని విలువలు యువతలో అలవడునా? పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర సమానమే అయిన ప్పటికీ అమ్మ ప్రేమలోనే బిడ్డలమానసిక ఎదుగుదల సాధ్యపడు తుంది. మాతృప్రేమ వెలకట్టలేనిది.ఈ ప్రపంచంలో కృతఘ్నుతకు మించినపాపం లేదు. ఎన్నో త్యాగాలు చేసి, కొవ్వొ త్తిలా జీవితాన్ని కరిగించి, అన్నీ సమకూర్చి, తమ కొక స్థాయిని సమకూర్చి పెట్టిన వారిని మరచిపోయి కృతజ్ఞత మరచి, కృతఘ్నులుగా మారడం అత్యంత శోచనీయం. ఇలాంటి ఘోరాలు ఇక ముందు జరగకూ డదంటే మన విద్యావ్యవస్థను విలువలతో నింపాలి. తమ బిడ్డల కోసం ఎన్నో త్యాగాలు చేసి సృష్టికి అందం సమకూర్చిన 'అమ్మ'ను దేవతగా పూజించాలనే నర్మగర్భిత సందేశంతో అంతర్జాతీయ మాతృదినోత్సవం జరగడం ఒక ప్రత్యేక తను సంతరించుకుంది. గ్రీస్ దేశంలో రియా అనే దేవతను మదర్ ఆఫ్ గాడ్స్‌గా పిలుస్తారు. ఆమెను పూజించే క్రమంలో గ్రీస్ దేశంలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవం జరిగింది. తర్వాత కాలంలో జూలియా వర్డ్‌హోవే, మేరీ జెర్విస్‌లు తల్లి ప్రాధాన్యత చాటి చెప్పేందుకు విభిన్న పద్ధతుల్లో మాతృదినోత్సవాలను జరపడం జరిగింది. గ్రీస్ దేశంలో ప్రారంభమై అమెరికా లాంటి దేశాలకుపాకి కాల క్రమంలో ప్రపంచ మంతటికి విస్తరించిన మాతృదినోత్సవ వేడుకలు అంతర్జాతీయ శోభను సంతరించుకు న్నాయి. ప్రతియేటా మే రెండో ఆదివారం జరిగే అంతర్జాతీయ మాతృదినోత్సవం కేవలం ప్రచారానికి పరిమితం కారాదు. ●

## పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ను

# జైల్లోనే హత్య చేసేలా కుట్ర!

**ఇస్లామాబాద్, మే 13:** మాజీ ప్రధాని, తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్‌ను జైల్లోనే గుట్టుగా మట్టుబెట్టేందుకు కుట్రలు జరిగాయని ఆయన తరఫు న్యాయవాదులు సంచలనాత్మక ఆరోపణలు చేశారు. ఖాన్ అరెస్టు అక్రమమని, వెంటనే విడుదల చేయాలని పాక్ సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఇమ్రాన్‌తో న్యాయవాదులు భేటీ అయ్యారు. జైల్లో నిద్రపోనివ్వలేదని, మరుగు వసతి, మంచం లేని ఒక గదిలో ఉంచారని ఇమ్రాన్ తమకు తెలిపినట్లు వారు చెప్పారు. మూత్రవిసర్జనకు కూడా అనుమతించడం లేదని, చిత్రహింసలు పెట్టి నెమ్మదిగా గుండెపోటును ప్రేరేపించే పదార్థాలు, ఇంజెక్షన్లు ఇచ్చారని ఇమ్రాన్ వాపోయినట్లు న్యాయవాదులు తెలిపారు. అరెస్టు అనంతరం ఇస్లామాబాద్‌లోని పోలీస్ లైన్స్‌కు తీసుకెళ్లి ఆహారమైనా ఇవ్వలేదని ఆరోపించారు. అల్ ఖదీర్ ట్రస్ట్ అవినీతి కేసులో ఇమ్రాన్‌పై ఇస్లామాబాద్ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ జరిపి, రెండువారాల రక్షణాత్మక బెయిల్ మంజూరు చేసింది. ఖాన్ ఈ



నెల 9న అరెస్టయిన అరెస్టు అయిన తర్వాత దాఖలైన ఏ కేసులోనూ ఆయన్ని ఈ నెల 17 వరకు అరెస్టు చేయవద్దని, కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఇదే కోర్టులో మరో ధర్మాసనం ఇంకో పిటిషన్‌పై ఆదేశించింది. ఒక హత్య కేసులో ఖాన్‌కు ఇచ్చిన బెయిల్‌ను ఈ నెల 22 వరకు పొడిగిస్తున్నట్లు మూడో ధర్మాసనం ప్రకటించింది. దీంతో ఒకేరోజు వేర్వేరు కేసుల్లో ఇమ్రాన్‌ను తాత్కాలిక ఉపశమనం లభించినట్లయింది. సుప్రీంకోర్టు రక్షణలో ఖాన్‌ను ఉంచి, తదుపరి విచారణ కోసం హైకోర్టులో హాజరుపరచాలని, అక్కడి ఆదేశాలకు కట్టుబడి ఉండాలని పాక్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించడంతో భారీ భద్రత మధ్య ఆయన్ని పోలీసులు కోర్టుకు తీసుకువచ్చారు. ఖాన్ అనుకూల న్యాయవాది ఒకరు నినాదాలు చేయడంతో ఇద్దరు న్యాయమూర్తులు కొద్దిసేపు కోర్టురూం నుంచి బయటకు వెళ్లిపోయారు. తమ క్లయింట్‌పై ఉన్న అన్ని కేసులను ఒకేచోటకు చేర్చి, వాటిలోని వివరాలేమిటో తెలిపేలా ఆదేశించాలని ఖాన్ న్యాయవాదులు కోరారు. విచారణ ముగిశాక పిటిఐ అధినేత విలేకరులతో తనను అరెస్టు చేసి జైలుకు తీసుకువెళ్లాకే వారెంటు చూపించారని, ఇది ఆటవిక న్యాయమని అన్నారు. కోర్టు వద్దకు ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు. బెయిల్ మంజూరైన తర్వాత కూడా రాత్రి పొద్దుపోయేవరకు కోర్టులోనే ఇమ్రాన్ ఉన్నారు. తనను బలవంతంగా అక్కడ ఉంచారని, మళ్లీ ఏదో చేయాలనే దురుద్దేశం దాని వెనుక ఉందని వీడియో సందేశం వెలువరించారు. చివరకు పోలీసు ఉన్నతాధికారి వాహనంలో తన భద్రత సిబ్బందితో కలిసి అక్కడినుంచి వెళ్లారు. పాకిస్థాన్‌లో న్యాయం చచ్చిపోయిందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర వ్యాఖ్య చేశారు. ఇమ్రాన్‌కు బెయిల్ ఇవ్వడం ద్వారా పాక్ సుప్రీం కోర్టు ద్వంద్వ ప్రమాణాలను చాటుకుందని కేబినెట్ సమావేశంలో విమర్శించారు.

# ఒకేఒక్క రోజు ప్రచారం : లక్ష పైచిలుకు మెజారిటీ

## - సత్తా చాటిన డికె శివకుమార్



**బళ్లారి, మే 13 :** డికె శివకుమార్ పేరు కర్నాటక రాజకీయాల్లో అత్యంత ప్రముఖంగా వినిపిస్తూ ఉంటుంది. రాష్ట్రంలోని పార్టీ అభ్యర్థుల లోనే అత్యంత ధనవంతుడైన శివకుమార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్‌గా కొనసాగుతున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, కాంగ్రెస్‌కు చిక్కులు వచ్చినా ఆదుకోవడానికి శివకుమార్ ముందుంటారు. ట్రబుల్ షూటర్‌గా పేరొందిన డికె క్యాంపు రాజకీయాలు నిర్వహించడంలో ఆయనకు ఎవ్వరూ సాటిరారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు సుమారు ఏడాది ముందు నుంచే డికె రాజకీయ ఎత్తుగడల్లో, వ్యూహాల్లో బిజీబిజీగా కాలం గడిపారు. రాష్ట్రం మొత్తం పర్యటిస్తూ ఎన్నికల్లో విజయం కోసం అహర్నిషలూ శ్రమించారు. అయితే ఆయన తన స్వంత నియోజకవర్గమైన కనకపురలో మాత్రం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం లేకుండా పోయింది. అనేక మంది కాంగ్రెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి విజయం కోసం ఆయా నియోజకవర్గాల్లో కాళ్లకు బలపం కట్టుకుని మరీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ తరుణంలో ఆయన నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించేందుకు సమయం సరిపోలేదు. దీనితో కేవలం ఒకే ఒక్క రోజు కనకపురలో పర్యటించి ఓటర్లను, నేతలను కలిసారు. తాను రాష్ట్ర పార్టీ బాధ్యతలు చూస్తున్నందున మరోసారి కలవడానికి కాని, అన్ని ప్రాంతాలు పర్యటించడానికి గాని అవకాశం కలగడం లేదని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఆయన ప్రచారం చేయకపోయినా ఓటర్లు ఆయనకు అండగా నిలిచారు. రాష్ట్రంలో పార్టీ తరపున కీలక బాధ్యతలను నిర్వహిస్తున్న డికెను ఓడించాలని ముందు నుంచీ బిజెపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వచ్చింది. కనకపుర బిజెపి అభ్యర్థిగా అశోక్ పోటీ చేశారు.

ఆయన నియోజకవర్గంలోనే ఉండి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అయినా ఫలితం దక్కలేదు. కౌంటింగ్ ప్రారంభం నుంచి ప్రతి రౌండ్‌లో డికె తన సత్తా చాటుతూ వచ్చారు. ఏకంగా లక్షకుపై ఓట్ల మెజారిటీతో విజయం సాధించి తన నియోజకవర్గంలో తనకు ఏమేరకు పట్టు ఉందో నిరూపించారు.



## పంజాబ్, యూపి, ఒడిశాలో వెలువడిన ఉప ఎన్నికల ఫలితాలు

**న్యూఢిల్లీ, మే 13:** ఇటీవల పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో నిర్వహించిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల ఫలితాలు కొద్దిసేపటి కిందట వెలువడ్డాయి. పంజాబ్‌లోని జలంధర్ పార్లమెంట్ నియోజకవర్గానికి నిర్వహించిన ఉప ఎన్నికల్లోన్ల ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి సుశీల్ కుమార్ రింకూ విజయం సాధించారు. కాంగ్రెస్ ఎంపి సంతోష్ సింగ్ మరణంతో జలంధర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరిపారు. ఒడిశాలోని ఝార్సుగూడ అసెంబ్లీ నియోకవర్గం ఉప ఎన్నికల్లో బిజెడి విజయం సాధించింది. బిజెడి అభ్యర్థి దీపాలీ దాస్ గెలిచారు. ఇక్కడ సిట్టింగ్ స్థానాన్ని బిజూ జనతాదళ్ నిలబెట్టుకుంది. ఇక, ఉత్తరప్రదేశ్‌లో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నిక నిర్వహించగా రెండు చోట్ల అప్నాదళ్‌నే విజయం వరించింది. యుపిలో సువార్, ఛన్బే అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిపారు. సువార్‌లో అహ్మద్ అన్సారీ నెగ్గారు. సమాజ్‌వాది పార్టీ సీనియర్ నేత అజామ్‌ఖాన్ తనయుడు అబ్దుల్లా అజామ్ ఖాన్‌కు కోర్టు 15 ఏళ్ల నాటి కేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించడంతో సువార్‌లో ఉప ఎన్నిక నిర్వహించారు. ఛన్బే నియోజకవర్గంలో రింకి కోలే గెలిచారు. యుపిలో అప్నాదళ్ అధికార బిజెపికి భాగస్వామిగా ఉంది.

## నియోజకవర్గంలో అడుగుపెట్టకపోయినా

# గెలుపు వరించింది

### - ధార్వాడ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి అదృష్టం

**బళ్లారి, మే 13 :** ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే నెలల తరబడి ప్రచారం చేయడమే కాకుండా పోలింగ్‌కు ముందు రేయింబవళ్లు చమటోడ్చినా గెలుపు అవకాశాలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం నామినేషన్ వేయడానికి కూడా వెళ్లకుండా, ప్రచారం చేయకుండా కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఏకంగా 18 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు. కర్నాటకలోని ధార్వాడ రూరల్ నియోజకవర్గంలో వినయ్ కులకర్ణి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగాను, ఒకసారి మంత్రిగాను ఆయన అక్కడి ప్రజలకు సేవలందించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కులకర్ణికి అనేక సమస్యలు చుట్టుముట్టాయి. ఒక హత్యకేసులో ఆరోపణలు ఉండటంతో కోర్టు ఉత్తర్వుల కారణంగా ఆయన కనీసం నామినేషన్ వేసే సమయంలో కూడా ప్రత్యక్షంగా హాజరు కావడానికి వీలులేకుండా పోయింది. ఆయన తరపున బంధువులు, కార్యకర్తలు హాజరై నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం ధార్వాడ జిల్లా కలెక్టర్ యోగేష్ గౌడ హత్య కేసులో ఆరోపణలు ఆయనను ధార్వాడ జిల్లాలోకి ప్రవేశించకూడదని కోర్టు నిషేదాజ్ఞలు జారీ చేసింది. ఎన్నికల ప్రచారానికి అనుమతి ఇవ్వాలని కోర్టుకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీనితో ఆయన ప్రత్యక్షంగా ఓటర్లను కలిసే అవకాశం కోల్పోయారు. ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి అమృత్ అయ్యప్ప దేశాయ్‌కి ఈ అంశం సానుకూలంగా మారడంతో ఆయన పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించుకునే అవకాశం కలిగింది. దేశాయ్‌ని గెలిపించాలని బిజేపీ అగ్రనేతలు ఈ నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించారు. సిఎం బసవరాజ్ బొమ్మై, నటుడు సుదీప్, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, సీనియర్ నేత యడియూరప్ప, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఎమ్మెల్యే బసవగౌడ పాటిల్ వంటి నేతలు పర్యటించారు. దీనితో కులకర్ణి విజయావకాశాలపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కోర్టు ఉత్తర్వుల కారణంగా కులకర్ణి జిల్లాలోకి అడుగుపెట్టే అవకాశం లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. అభ్యర్థిగా బరిలో ఉన్న కులకర్ణి సోషల్ మీడియా ద్వారా ఓటర్లకు చేరవయ్యేందుకు ప్రయత్నించారు. వీడియోలు, ఆడియోల ద్వారా ఓటర్లను అభ్యర్థించారు. కోర్టు ఉత్తర్వుల కారణంగా తాను ప్రత్యక్షంగా మీ ముందుకు రాలేకపోతున్నానని విన్నవించుకుంచుకున్నారు. దీనితో ఆయన పట్ల ఓటర్లు సానుభూతి వ్యక్తం చేశారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున కులకర్ణి తరపున ప్రచారంలో పాల్గొన్నారు. అయితే అనూహ్యంగా విజయం కులకర్ణికి వరించింది. ప్రత్యర్థిపై భారీ విజయాన్ని సాధించారు. బిజెపి అభ్యర్థి అమృత్ అయ్యప్ప దేశాయ్‌కు 70 వేల 546 ఓట్లు రాగా, కులకర్ణికి ఏకంగా 88 వేల 660 ఓట్లు పోలయ్యాయి. దీనితో సుమారు 18 వేల 114 ఓట్ల మెజారిటీతో కులకర్ని విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## 68.74 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, మే 13:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతూనే ఉన్నాయి. శనివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.74 లక్షల మంది చనిపోయారు. మరో 39, 005 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.06 కోట్లకుపైగా ఉంటే మరో 2.07కోట్లమంది



ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.91 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6306 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,627 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,125 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మో 8,16,388 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాలపరంగాచూస్తే ఇప్పటివరకూ 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,750 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,189 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,611 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,722 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1220, మృతులు 11

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,79,402

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1220 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,79,402కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,31,137మంది కోలుకోగా 18, 009 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5, 31,767చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,217కి చేరగా,80,18,643మంది వరకు కోలుకున్నారు. 1,48,542మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,02,879కి చేరింది.అందులో 68,26,393మంది కోలుకున్నారు. 71,893 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,679కి చేరింది. అందులో 40,46,970మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,177కి చేరింది. అందులో 35,71,463మంది కోలుకున్నారు. 38,075మంది మరణించారు.

## కుమారస్వామి తనయుడి పరాజయం

### - తల్లి త్యాగం వృథా

**బళ్లారి, మే 13 :** కర్నాటక ఎన్నికల్లో ఈసారి ఓటర్లు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ ఇచ్చేందుకు వీలుగా ఓటర్లు ఏకతాటిపై నిలిచారు. మరో సారి అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న ప్రయత్నించిన బిజెపి చుక్కలు చూపించగా, తక్కువ సీట్లు సాధించినా కింగ్‌మేకర్‌గా మారాలని, కలిసివస్తే ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవాలని కలలు కన్న జెడిఎస్‌కు షాక్ ఇచ్చారు. కుమారస్వామి కుమారుడు నిఃల్ కుమారస్వామికి పట్టం కట్టాలని అతని తల్లి అనిత కుమారస్వామి చేసిన త్యాగం కూడా వృధాగా మారింది. గత ఎన్నికల్లో జెడిఎస్ అధినేత కుమారస్వామి తక్కువ సీట్లు సాధించినా, ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలకు మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో చక్రం తిప్పారు. ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని భావించారు. అయితే అనూహ్య పరాజయాన్ని మూటకటుకున్నారు. ఎన్నికల్లో కుమారస్వామి విజయం సాధించినా అతని తనయుడు నిఃల్ మాత్రం పరాజయం పాలయ్యాడు. ఈ ఎన్నికల్లో నిఃల్ రామనగర నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ స్థానానికి అతని తల్లి అనిత కుమారస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈసారి తన తనయుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్న కోరికతో తన స్థానాన్ని త్యాగం చేసి కుమారుడికి బిఫారం అందించారు. నిఃల్‌పై కాంగ్రెస్ నుంచి ఇక్బాల్ హుస్సేన్, బిజెపి నుంచి గౌతమ్ గౌడ పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి హుస్సేన్ ఈ స్థానం నుంచి గెలుపొందారు. అయితే నిఃల్ గతంలో లోక్‌సభ ఎన్నికల్లో మాండ్య నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అప్పట్లో ఆయనపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సుమలత విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో కుమారస్వామి చన్నపట్నం, రామనగర స్థానాల నుంచి పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారు.

దీనితో రామనగర నియోజకవర్గానికి రాజీనామా చేసి తన భార్య అనితను అభ్యర్థిగా బరిలో దింపి గెలిపించు కున్నారు. ప్రస్తుతం ఈస్థానం కుమారుడు నిఃల్‌కు ఇవ్వగా ఆయన విజయం సాధించలేకపోయారు.

## గాజాలో మళ్లీ మొదలైన దాడులు



**గాజాసిటి, మే 13:** ఇజ్రాయెల్ సైన్యం, పాలస్తీనా మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. కాల్పుల విరమణ కోసం ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ఘర్షణలు ఆగడంలేదు. శుక్రవారం పాలస్తీనా మిలిటెంట్లు జెరూసలేంపైకి రాకెట్లు ప్రయోగించారు. అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు గాజాస్ట్రిప్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడ్డాయి. ఇందులో ఇద్దరు పాలస్తీనావాసులు చని పోయారని స్థానిక అధికారులు తెలిపారు. ఒక అపార్ట్‌మెంట్‌లోని ఏడో అంతస్థు మంటల్లో చిక్కుకుందని పేర్కొన్నారు. గాజాస్ట్రిప్‌లోని ఇజ్రాయెల్ బలగాలకూ..ఇస్లామిక్ జిహాదీలకు మధ్య మంగళవారం ఘర్షణలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. శుక్రవారం గాజా నుంచి జెరూసలేం దిశగా జిహాదీలు రాకెట్లను ప్రయోగించిన ఘటనలో ఎంతమంది చనిపోయారన్నది ఇంకా వెల్లడి కాలేదు. ఒక రాకెట్ ఇజ్రాయెల్ ఆధీనంలోని బాత్ అయిన్ సెటిల్‌మెంట్ సమీపంలో ఖాళీ ప్రదేశంలో పడింది.

## ఆరోసారి గెలిచిన కాంగ్రెస్ కురువృద్ధుడు అప్పాజీ

**దావణగేరే, మే 13:** కాంగ్రెస్ కురువృద్ధుడు 92 ఏళ్ల శివశంకరప్పఎన్నికల్లో వరుసగా నాలుగోసారి గెలిచారు. 92ఏళ్లవ్యక్తికి టికెట్ ఇస్తే గెలిచి ఆయనేంచేస్తాడని పార్టీలోనే ఆయనకు టికెట్ ఇచ్చినపుడు గుసగుసలు వినిపించాయి. అయితే టికెట్‌సాధించి దావణగేరే దక్షిణ నియోజకవర్గంనుంచి సుమారు 28 వేల ఓట్ల మెజారిటతో గెలుపొంది చరిత్ర సృష్టించారు కాంగ్రెస్ అభ్యర్థి శివశంకరప్ప.తనకు టికెట్ ఇవ్వడంపై వ్యాఖ్యలుచేసిన వారికి ధీటుగా కౌంటర్ ఇచ్చారు. నేను రేసుగుర్రాన్ని అని అందుకే కాంగ్రెస్ పార్టీ నాకు టికెట్ ఇచ్చిందని,భారీ మెజార్టీతోగెలుస్తానని చెప్పారు. మాటల్లోనే కాదు చేతల్లోనూ చూపించారు. సుమారు 28 వేల ఓట్లమఎజార్టీతో ఆయన గెలుపొందారు. కర్ణాటక ఎన్నికల చరిత్రలోనే కురువృద్ధునిగా బరిలోకి దిగిన శంకరప్ప(అప్పాజీ)మరోసారి గెలిచి తన సత్తాచూపించారు. శివశంకరప్పకు 84,298 ఓట్లురాగా ఆయన సమీప



బిజెపి అభ్యర్థి అజయ్‌కుమార్‌కు 56,410 ఓట్లు వచ్చాయి. శామనూరు శివశంకరప్ప 1994లో రాజకీయాల్లోకివచ్చారు. అదే ఏడాది దావణగెరె నియోజకవర్గంనుంచి తొలిసారి గెలిచారు. 1999లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి చవిచైసిన ఆయన 2004లో మరోసారి దావణగేరేనుంచి పోటీచేసి గెలిచారు. 2008నుంచి దావణగెరె దక్షిణ నియోజకవర్గంనుంచి పోటీలో ఉన్నారు. 2స013,2018, 2023లో వరుసగా గెలిచి మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యారు. ఈ ఎన్నికల్లో శివశంకరప్పకు పోటీగా అజయ్‌కుమార్‌ణు బిజెపి నిలిపింది. నియోజకవర్గంలోమెజార్టీ ఓటర్లు ముస్లింలతో అజయ్‌కు మంచి సంబంధాలున్నాయి. బిజెపి విజయం ఖాయం అనుకున్నారు. కానీ నియోజకవర్గ ఓటర్లు అప్పాజీ అని పిలుచుకునే శివశంకరప్పకే మళ్లీ పట్టంకట్టారు.

## రాహుల్ యాత్ర చేసిన 36 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపు



**బెంగళూరు, మే 13:** కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపులో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కీలక పాత్ర పోషించింది. రాహుల్ పర్యటించిన జిల్లాల్లో పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 51 నియోజకవర్గాల్లో రాహుల్ యాత్ర చేయగా 36 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్ర చామరాజనగర్ జిల్లా నుంచి కర్ణాటకలోకి ప్రవేశించింది. తర్వాత మైసూర్, మాండ్య, తుమకూరు, చిత్రదుర్గ, బళ్లారి, రాయచూరు జిల్లాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ ఏడు జిల్లాల్లో మొత్తం 51 నియోజకవర్గాలు ఉన్నాయి. చామరాజనగర్‌లోని 4 నియోజకవర్గాల్లో 3, మైసూర్‌లోని 11 నియోజకవర్గాల్లో 8, మాండ్యలోని 7 నియోజకవర్గాల్లో 5, తుమకూరులోని 11 సీట్లలో 6, చిత్రదుర్గలోని 6 నియోజకవర్గాల్లో 5, బళ్లారిలో 5 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. రాయచూర్‌లోని ఏడింటిలో కాంగ్రెస్ 4 గెలుచుకుంది.

## సిద్ధరామయ్యవైపే అధిష్ఠానం మొగ్గు?

**బెంగళూర్, మే 13:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టనుండగా..ముఖ్యమంత్రి పదవికి ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. సిఎం పదవి



కోసం మాజీముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ డికె శివకుమార్ మధ్య పోటీ నెలకొన్నదన్న వార్తల నేపథ్యంలో ఊహాగానాలు జోరందుకున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధరామయ్యవైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్యను ప్రజాదరణ ఉన్న నేతగా ఆ రాష్ట్రంలోని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వెనకబడిన కురుబ సామాజిక వర్గానికి చెందిన నేతగా సిఎం పదవికి సిద్ధరామయ్యనే ఎంపిక చేయాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. 2024 లోక్‌సభ ఎన్నికలకు పార్టీకి ఓబీసి వర్గాల్లో ఆదరణను పెంచుకునేందుకు సిద్ధరామయ్యనే ఎంపిక చేస్తారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, కర్నాటకలో పార్టీని విజయతీరాలకు చేర్చడంలో డికె శివకుమార్ కీలక పాత్ర పోషించారన్న టాక్ కూడా ఉంది. ట్రబుల్ షూటర్‌గా కూడా కాంగ్రెస్ శ్రేణుల్లో డికెకు పేరుంది. పార్టీకి నిధులు సమకూర్చడంలోనూ డికెదే కీలక పాత్రగా చెబుతున్నారు. అంతేగాక కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి దాడులను ఎదుర్కొని నిలిచిన నేతగా కూడా డికె పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో సానుభూతి ఉంది. దాంతో, సిఎం పదవికి ఎవరిని నిర్ణయిస్తారనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితేనన్నది గమనార్హం.

## టైటిల్ 42 ఎత్తివేత.. అమెరికా సరిహద్దుల్లో జనం జాతర

**వాషింగ్టన్, మే13:** అమెరికాలో ఆశ్రయం కోరేవారిపై టైటిల్ 42 పేరుతో ఇప్పటివరకు కొనసాగిన ఆంక్షలు ముగిశాయి. దీని స్థానంలో కొత్త శరణార్థి విధానాన్ని అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. మెక్సికోతో పాటు ఇతర దేశాల నుంచి అమెరికాకు శరణార్థుల తాకిడి గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. వీటిని కట్టడి చేసేందుకు అమెరికా ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. మెక్సికోతోపాటు ఇతర దేశాల నుంచి



అమెరికా శరణార్థుల తాకిడి గత కొన్నేళ్లుగా విపరీతంగా పెరుగుతున్న విషయం తెలిసిందే. వీటిని కట్టడి చేసేందుకు అమెరికా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతూనే ఉంది. ఈ క్రమంలో కొవిడ్ 19 విజృంభణ సమయంలో శరణార్థులపై టైటిల్ 42 పేరుతో అమెరికా విధించిన ఆంక్షల గడువు మే 11తో ముగిసింది. దీని స్థానంలో బైడెన్ ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావడంతో అమెరికా సరిహద్దుకు భారీ సంఖ్యలో వలసదారులు తరలివస్తున్నారు. కరోనావేళ అత్యవసర ఆరోగ్య పరిస్థితిలో అమెరికా ప్రభుత్వం టైటిల్ 24 నిబంధనను తీసుకొచ్చింది. 2020 మార్చి నెలలో ట్రంప్ ప్రభుత్వం తెచ్చిన ఈ విధానం ప్రకారం అమెరికా మెక్సికో సరిహద్దుకు వచ్చే వలసదారులను తిరిగి వెనక్కి పంపించడంతోపాటు శరణుకోరడాన్ని తిరస్కరించవచ్చు. ఇది అమల్లోకి వచ్చినప్పటి నుంచి సుమారు 28 లక్షల మంది వలసదారులను తిరస్కరించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే శరణార్థులను నిలువరించినప్పటికీ చట్టపరమైన చర్యలు లేకపోవడం వచ్చినవారే మళ్లీ మళ్లీ వచ్చేందుకు కారణమయింది. జోబైడెన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టైటిల్ 42ను పక్కనపెట్టాలని నిర్ణయించింది. కొవిడ్ ఆంక్షలు సైతం సడలించిన నేపథ్యంలో దీని స్థానంలో కొత్త నియమాలు తీసుకువస్తామని ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు మాత్రం పాత విధానాన్నే కొనసాగించాలని కోరాయి. అయినప్పటికీ బైడెన్ ప్రభుత్వం కొత్త విధానానికే కట్టుబడడంతో టైటిల్ 42 గడువు మే 11తో ముగిసింది. బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చే కొత్త నిబంధనల ప్రకారం ఎవరైనా అమెరికాకు వచ్చి శరణుకోరవచ్చు. ఇలా వచ్చేవారంతా ముందస్తుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వివిధ దేశాల నుంచి వచ్చేవారిని అమెరికా, మెక్సికో సరిహద్దులో పరీక్షిస్తారు. జాతి, మతం తదితర కారణాలతో స్వదేశంలో వేధింపుల భయం ఉందని చెప్పి ఆశ్రయం కోరేవారిని సరిహద్దులోనే ఇంటర్వ్యూ చేసి వారి అర్హతను తేల్చుతారు. ఒకవేళ ఎవరైనా అక్రమంగా సరిహద్దు దాటి ప్రవేశిస్తే మాత్రం అయిదేళ్లపాటు తిరిగి రానివ్వరు. అలా వచ్చినవవారు క్రిమినల్ విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. గతంలో వలసదారులు అక్రమంగా ప్రవేశించి శరణు కోరితే పరిశీలించి అనుమతి ఇచ్చేవారు.

## మాజీ సిఎం జగదీష్‌షెట్టార్‌కు తప్పని ఓటమి

## పార్టీ మారినా ఆదరించని ఓటర్లు

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వెల్లువలాంటి విజయం నమోదుచేస్తే ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగిన మాజీ సిఎం జగదీష్‌షెట్టార్‌కు మాత్రం ఓటమి ఎదురయింది. హుబ్లి ధార్వాడ్ సెంట్రల్ నియోజకవర్గంనుంచి పోటీచేసిన షెట్టార్‌బిజెపి అభ్యర్థి మహేశ్ తెంగినకాయ్‌చేతిలో 30 వేల ఓట్లతో ఓటమి చవిచూసారు. ఎన్నికలకు ముందు బిజెపి ఆయనకుటికెట్‌నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలోచేరి హుబ్బలిస్థానంనుంచి పోటీచేసారు.



ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన షెట్టార్ సిఎంగా కూడా పనిచేసారు. ఎన్నికల సమయంలో ముందునుంచి షెట్టార్‌పేరు నలుగురతూనే వచ్చింది. ఎఐసిసి అద్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ షెట్టార్‌కాంగ్రెస్‌లోకి రావడం పార్టీకి మరింత శక్తినిచ్చిందని, భారీ మెజార్టీ సాధించి తీరుతామని క్రటించారు. అయితే బిజెపి మాత్రం షెట్టార్‌కు ఓటమి తప్పదని ముందునుంచీ చెపుతూనే వచ్చింది. మాజీ సిఎం యెడియూరప్ప మాట్లాడుతూ షెట్టార్ పార్టీ మారి తప్పుచేసారని పేర్కొన్నారు. మేం ఆయనకు రాజ్యసభ సభ్యత్వం కల్పించి కేంద్ర మంత్రిగాచ ూడాలనుకున్నామని, అమిత్‌షా కూడా షెట్టార్‌తో మాట్లాడారన్నారు. అయితే జగదీశ్ పార్టీని వీడి తప్పుచేసారని ప్రతి నిమిషం ఆయనకు చిత్తశుద్ధితో మద్దతిచ్చామని యెడియూరప్ప చెప్పారు.

# వేసవి ప్రత్యేక రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మే 13 ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే నడుపుతున్న వివిధ ప్రాంతల మధ్య నడుపుతున్న మరికొన్ని వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతిసోమవారం హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్07643 వేసవి ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 26 వరకు పొడిగించారు. అలాగే ప్రతి మంగళవారం తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07644 ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07481 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 25 వరకు ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతి వ ఎళ్లే నెంబర్ 07482 ప్రత్యేక ఎక్స్‌ప్రెఉస్ రైలును జూన్ 26 వరకు ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07631 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 24 వరకు ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07632 ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 25 వరకు పొడిగించారు. ప్రతిశుక్రవారం విజయవాడ నుంచి నాగర్ సోల్ వెళ్లే నెంబర్ 07698 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 30 వరకు,

ప్రతి శనివారం నాగర్ సోల్ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 07699 ఎక్స్‌ప్రెస్ రైలును జులై 01 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోల వెళ్లే నెంబర్ 07605 ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 30 వరకు, ప్రతి ఆదివారం అకోల నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07606

ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జులై 02 వరకు, ప్రతి సోమవారం పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జూన్ 26 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 27 వరకు పొడిగించామన్నారు.

# అవినీతి అక్రమాలు, భూదందాలు, అరాచకాలే అభివృద్ధా?



బిజెపి చార్జిషీట్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

## విచారణ జరపండి: బిజెపి చార్జిషీట్

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత నాలుగేళ్ళుగా వైకాపా ప్రభుత్వంలో సాగిన అవినీతి,అక్రమాలు, భూదందాలు, అరాచకాలపై సమగ్ర విచారణ జరిపి నిరుపేదలకు న్యాయం చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. కేంద్ర బిజెపి కమిటి పిలుపు మేరకు శ్రీకాళహస్తిలోని నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర మీడియా ప్రతినిధి సారధ్యంలో శనివారం పట్టణంలోని పెండ్లిమండపం కూడలి వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గంలోని అందరు బిజెపి నాయకులు హాజరై తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తినియోజకవర్గంలో ఎన్నికల మానిఫేస్టోలో అధికార పార్టీ నాయకుడు ఎన్నో హామీలు ఇచ్చారని అయితే వాటిని అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు. ప్రజారంజకపాలన అందిస్తామని ప్రజావ్యతిరేక పాలనను సాగిస్తున్నారన్నారు. పెదవి విప్పితే పోలీసు కేసులంటూ భయభ్రాంతుల్ని చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు.

**ఎస్ ఎస్ కెనాల్ సాధించారా?ఒక్క రోడ్డు అయినా వేసారా?**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాలను సస్యశ్యామలం చేసే ఎస్ఎస్ కెనాల్ సాధన కోసం ఎన్నికల ముందు పాదయాత్రలు చేసిన నాయకుడు అధికారంలో వచ్చి నాలుగున్నర సంవత్సరం పూర్తి అయినా పట్టించుకోలేదన్నారు. ఇక నియోజకవర్గంలో ఒక్క రోడ్డును అయినా వేసారా? అని ప్రశ్నించారు.

**పప్పు బెల్లాల పంచటమే అభివృద్ధా?**

ప్రజలకు పప్పు బెల్లాల అప్పులు తెచ్చిపంచటమే అభివృద్ధా అని బిజెపి నాయకులు ప్రశ్నించారు. వైకాపా పాలనలో గ్రామానికి ఒక రౌడీని తయారు చేసుకున్నారని ఆరోపించారు. వైకాపా నాయకులు,ప్రజా ప్రతినిధులు అరాచకాలకు పాల్పడుతూ అవినీతి అక్రమాలు,భూదందాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కాగా స్వర్ణముఃఖ నదికి కడుపు కోత విధించి నిరుపేదలకు అందాల్సిన ఇసుకను ఇతర రాష్ట్రాలకు విచ్చల విడిగా అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ, ప్రైవేటు భూముల దందాకు వైకాపా కార్యాలయం నిలయంగా మలచుకున్నారని ఆరోపించారు. జగనన్న కాలనీ పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. రాజీవ్‌నగర్‌లో జగనన్న కాలనీలోని ప్లాట్లను పేదలకు అందించాల్సి ఉండగా ప్రజాప్రతినిధి తన అనుచరులకు పంచిపెట్టి అమ్ముకోవటానికి వీలు కల్పించారని శివమెత్తారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిధులు ఎలా దారిమళ్ళిస్తున్నారో?

ఇక్కడ ఉత్సవాలకు పెడుతున్న ఖర్చులు ఎలా ఎవరి పేరుతో వెచ్చిస్తున్నారో బహిరంగ రహస్యమే అన్నారు. స్కిట్ ఇంజనీరింగ్ మనుగడను ముప్పు వచ్చినా పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సందర్భంగా పొందుపరచిన జాబ్ క్యాలండర్ అమలు ప్రశ్నార్థకంగా మారిందని ధ్వజమెత్తారు. ఈ ఆందోళనలో నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకులు కోలా ఆనంద్‌కుమార్, కండ్రిగ ఉమ,చంద్రప్ప,సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగలను పట్టుకున్న చొప్పదండి పోలీసులు

## - 20 బైకుల స్వాధీనం - పోలీసులను అభినందించిన సిపి, ఎసిపి

## - వివరాలను వెల్లడించిన రూరల్ ఎసిపి టి. కరుణాకర్ రావు



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పోలీసులు బైకు దొంగలను పట్టుకున్నారు. అది చాకచాక్యంగా వ్యవహరించి 25 ద్విచ్చక్ర వాహానాలను దొంగిలించిన ముఠాను చొప్పదండి పోలీసులు చేదించి 20 బైకులను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు కరీంనగర్ రూరల్ ఎసిపి టి. కరుణాకర్‌రావు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ మేరకు కరీంనగర్‌లోని కొతిరాంపూర్‌కు చెందిన ఆనందం శ్రీకాంత్ చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన కుక్కల శివకుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. ఏప్రిల్ 19న ఆర్నకొండ గ్రామానికి చెందిన చిలుముల దీలిప్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆర్నకొండకు చెందిన కుక్కల శివకుమార్ కరీంనగర్ వెంకట్ బజాజ్ షోరూంలో పనిచేస్తున్న ఆనందం, శ్రీకంత్ ఇద్దరు తన మోటర్ సైకిల్ అమ్మినారని మూడు నెలలలోపు బండి రిజిస్ట్రేషన్ చేస్తానని చెప్పి రిజిస్ట్రేషన్ చేయాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17న కుక్కల శివకుమార్‌ను బండి రిజిస్ట్రేషన్ చేయించమని అడుగగా తిట్టి చంపుతామని బెదిరించారని తెలిపారు. వారిద్దరు కలిసి ఆర్నకొండకు చెందిన ఆవుల శ్రీకాంత్, ఆవుల రాజులకు కూడా మోటర్ సైకిల్లు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించకుండా మోసం చేశారని ఫిర్యాదులోతెలిపారు. ఈ ఫిర్యాదును ఆసరాగా చేసుకుని చొప్పదండి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందుతుల కోసం వెతుకగా వారి తప్పించుకుని తిరుగగా వారి సెల్‌ఫోన్ ఆదారంగా పోలీసులు చాకచాక్యంగా వ్యవహరించి శనివారం ఉదయం కుక్కల శివకుమార్‌ను, ఆనందం,శ్రీకాంత్‌లను చొప్పదండి బస్టాండ్ సమీపంలో పట్టుకున్నారు. ఆనందం శ్రీకాంత్ కరీంనగర్‌లోని సీతారాంపూర్‌లో గల వెంకట్ బాజాజ్ షోరూంలో ఫ్రీ డెలివరి ఇంచార్జిగా పనిచేస్తున్నాడు. కస్టమర్లకు వాహానం చెక్ చేసి డెలివరి ఇస్తాడు. గోదాంలో గల మోటర్ సైకిళ్లను గోదాం నుండి షోరూం కు తీసుకుని వస్తుంటాడు. కాని అతని జల్సాలకు డబ్బులు సరిపోక సులభంగా డబ్బులు సంపాదించాలని ఆర్నకొండకు చెందిన కుక్కల శివకుమార్ షోరూంకు వెళ్లినప్పుడు పరిచయం చేసుకున్నాడు. ఆనందం, శ్రీకాంత్ చాలా రోజుల నుండి షోరూంలో పనిచేయడంతో యాజమాన్యం అతనిని పూర్తిగా నమ్మినారు. ఈ నేపథ్యంలో కుక్కల శివకుమార్ సహాయంతో షోరూం నుండి దొంగతనంగా ఎవరికి అనుమానం రాకుండా మోటారు సైకిళ్లను తీసుకుని వచ్చి అవి డ్యామెజి ఉన్నాయని రిజిస్ట్రేషన్ తర్వాత చేస్తామని నమ్మించి తక్కువదరకు అమ్ముకునేవారు 40 వేల నుండి 50 వేల వరకు ఒక్కో వాహానాన్ని అమ్ముకునేవారు. రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఇబ్బందులు రావడంతో చొప్పదండి లో ఫిర్యాదు చేయగా చొప్పదండి సిఐ ఎస్సై ఉన్నతాధికారుల అదేశాల మేరకు చాకచాక్యంగా వ్యవహరించి ఇద్దరిని ఆదుపులోకి తీసుకుని వాహానాలను స్వాదీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా రైటర్ వేణు, కానిస్టెబుల్ సమ్మయ్యలను అభినందించారు. కరీంనగర్ సిపి సుబ్బారాయుడు ఎసిపి కరుణాకర్‌రావులు సిఐ గోపతి రవీందర్‌ను, ఎస్సై ఉపేంద్రచారిని, ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం 20 ద్విచ్చక్ర వాహానాలను స్వాదీనం చేసుకున్నామని, మరో 5 ద్విచ్చక్ర వాహానాలను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

# జగన్మోహానరెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

## - ధ్వజమెత్తిన మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్



విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

**జగ్గయ్యపేట, మే 13, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి అనుభవరాహిత్యంతో చేస్తున్న తప్పులు, అవినీతి, అ క్రమాలకు రోజులు దగ్గరపడ్డాయని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో రఘురామ్ నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ జిఓ నెం 01ను హైకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతించారు. ప్రజాస్వామ్యమే ఉన్నతమైనదని, అధికారం తెచ్చిన అహంకారం, నియంత ఆలోచనలు రాజ్యాంగ బద్ధమైనవి కావని సిఎం జగన్మోహనరెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. బ్రిటీష్ పాలకులను తలదన్నేలా జగన్మోహనరెడ్డి పరిపాలన అత్యంత దారుణంగా ఉందని, మహాత్మాగాంధీ లక్షలాది మందితో చేసిన దండియాత్రకు బ్రిటీష్ పాలకులు అడ్డుచెప్పలేదని, యాత్రలో పాల్గొన్న వారి వివరాలు కూడా అడగలేదని అన్నారు. లోకేష్ పాదయాత్రలో 400ల రోజులుగా ఎవరెవర్ని కలుస్తున్నారు, వారి వివరాలు ఏమిటి అనేది పోలీసులు సేకరించటం పోలీస్ వ్యవస్థకు సిగ్గుచేటన్నారు. ప్రజాసంక్షేమం పేరుతో జగన్మోహనరెడ్డి చేస్తున్న మోసాలు, మోసపూరిత సంక్షేమ పథకాలు, ప్రభుత్వ డొల్లతనం, ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకరత బయటపడుతుండటంతో అక్కసుతో కక్ష పూరితంగా జిఓ ఆర్జీ-01 ను తీసుకు వచ్చారని ఆరోపించారు. కాగా ఈనెల 15వ తేదీతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర 100 రోజులు పూర్తిచేసు కుంటున్న సం దర్భంగా జగ్గయ్యపేటలో సంఘీభావ పాదయాత్ర నిర్వహి స్తున్నట్లు నాయ కులు తెలిపారు. మధ్యాహ్నం గం.3లకు ప్రారంభమై సాయంత్రం గం.7ల వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈపాదయాత్రను విజయవంతం చెయ్యాలని విజ ్ఞప్తిచేశారు. సమావేశంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, గొట్టె నాగరాజు, గుంజా నరసయ్య, మారేపల్లి శౌరి, కొర్రకూటి సైదులు, అడుసుమిల్లి కృష్ణ, రవి, కొఠారి లక్ష్మీనారాయణ, నల్లని శ్రీను తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పుట్టిన రోజు సందర్భంగా శనివారం పట్టణంలోని బంగారం కొట్ల కూడలిలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో బాటసారులకు దద్దోజనం, మజ్జిగ, చల్లటి పానీయాలను పంపిణీచేశారు. తొలుత సుబ్బారావు చేత కేక్‌కట్ చేయించి పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నాయకులు శ్రీరాం ధనుంజయ, కాటగాని స్వామి, మేకా వెంకటేశ్వర్లు, గెల్లా సంధ్యారాణి, పేరం సైదేశ్వరరావు, గెల్లా వైకుంతేశ్వరరావు, తాండవ కృష్ణ, ఎస్ఎస్ఆర్ యూత్ పాల్గొన్నారు.



# కోడికత్తి శ్రీనివాసరావుకు బెయిల్ మంజూరు చేయకపోవడం దారుణం

## - మాజీ ఎంపి హార్షకుమార్

**ముమ్మిడివరం, మే 13, ప్రభాతవార్త:** కోడి కత్తి కేసులో జనిపెల్ల శ్రీనివాసరావుకు బెయిల్ ఇవ్వకపోవడం అన్యాయమని మాజీ ఎంపీ జీవి హార్షకుమార్ పేర్కొన్నారు. శ్రీనివాసరావు స్వగ్రామమైన తానేలంకకు హార్షకుమార్ శనివారం వెళ్లి శ్రీనివాసరావు తల్లి సావిత్రి తండ్రి తాతారావు సోదరుడు సుబ్రరాజులను ఆయన పరామర్శించారు. కోడి కత్తి కేసులో శ్రీనివాసరావు ఐదు సంవత్సరాలుగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో మగ్గిపోతున్నాడని అన్నారు. ఎన్ఐఏ కూడా ఆ కేసులో కుట్ర కోణం లేదని తెలిసినా బెయిల్ ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. చేతికి అందివచ్చిన కొడుకును జైలులో నాలుగు గోడల మధ్య బంధించి ముసలి తల్లిదండ్రులకు తీరని వ్యధ ఎన్నాళ్లు అని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శ్రీనివాసరావుకు జగన్‌పై ఉన్న అభిమానంతో ఆయన అధికారంలోకి రావాలని సానుభూతి వస్తుందని ఈ ఘటనకు పాల్పడినట్టు తెలుస్తుందన్నారు. మర్డర్ కేసులో 40, 50 రోజుల్లో బెయిల్ వస్తుందని శ్రీనివాసరావును ఐదేళ్లైన జైల్లో ఉంచడం అన్యాయమన్నారు. ఎస్సీలపై జరుగుతున్న దాడులు హత్యలకు నిరసన తెలపడానికి త్వరలోనే తాను ఒక కార్యక్రమం చేపడుతున్నట్లు హార్షకుమార్ తెలిపారు.

# పాఠశాలల ప్రారంభం నాటికి జెవికె కిట్లు అందించాలి

## - ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్

**పొన్నూరు,మే 13,ప్రభాతవార్త:** పాఠశాలల పున: ప్రారంభం నాటికి జగనన్న విద్యా కానుకలను అందజేసే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని పాఠశాల విద్యాశాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ ఆదేశించారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న జెవికె -4 స్టాక్ పాయింట్‌ను సందర్శించి పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన పుస్తకాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. జగనన్న విద్యా కానుకలు ఏ మేరకు వచ్చాయి. వాటిలో రావాల్సిన వస్తువులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల పున:ప్రారంభానికి జెవికె కిట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. రక్తహీనత గలిగిన విద్యార్థిని జాలాది రూప తిరుపతమ్మ ఇంటిని సందర్శించి మాత్రలు సమక్రమంగా వేసుకొంటున్నారా.?లేదా? అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. రక్తపోటు నివారణకు పోలిక్ యాసిడ్ మాత్రలను సకాలంలో వేసుకోవాలని సూచించారు. సెక్రటరీ వెంట ఆర్జేడి విఎస్.సుబ్బారావు,సమగ్ర శిక్ష ఎపిసి జి.విజయలక్ష్మి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి ఎం.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవల్లో పద్మశాలీల స్ఫూర్తి ఆదర్శనీయం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మే 13, ప్రభాతవార్త :** సమాజంలో నిస్వార్ధంగా సేవలందిస్తున్న పద్మశాలలు స్వచ్చంద సేవా సంస్థలకు స్ఫూర్తిని అందిస్తూ ఆదర్శాన్ని పాదుకొల్పుతున్నాయని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అభినందించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కకళా వేదిక వద్ద శనివారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఉదయభాను ప్రారంభించారు. బాటసారులకు దద్దోజనం, ఐస్‌క్రీమ్స్, అరటిపండ్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పద్మశాలీ సంక్షేమ సంఘ నాయకులు బాటసారుల దాహార్తి తీరుస్తున్న తీరు స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. పద్మశాలీ సంక్షేమ సంఘ సభ్యులు ప్రభుత్వం ద్వారా శ్మశానం అభివృద్ధికి నిధులు, కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు స్థలం కోరారని, వారికి తప్పకుండా వీటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అధ్యక్షులు పెనుమల్లి చంద్రమౌళి మాట్లాడుతూ తమ కులబాంధవుల సహకారం, తోడ్పాటుతో 21 రోజులుగా ఈసేవలు కొనసాగిస్తున్నామని, వేసవి కాలం పూర్తయ్యేవరకు బాటసారులకు ఔషదీయ మజ్జిగ, పెనుగన్నం, ఐస్ క్రీమ్స్, రస్నా, నిమ్మరం, చల్లని మంచినీరు పంపిణీచేస్తూ బాటసారులకు ఉపశమనం కలిగిస్తామని వివరించారు. శనివారం సంగెపు రాజశేఖర్, యాపిల్‌ఎను, కుక్కడపు సురేష్ సౌహార్ధంతో దద్దోజనం, ఐస్‌క్రీమ్స్, అరటిపండ్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కాగా ఈసేవా కార్యక్రమంలో సంఘ నాయకులు చంద్రమౌళితోపాటు భారత జగన్మోహనరావు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, దుర్గగుడి డైరెక్టర్ నంబూరి రవి, పద్మశాలి సంఘ నేతలు యేశాల సీతరామ్మూర్తి, బొట్ల



బాటసారులకు దద్దోజనం, ఐస్‌క్రీమ్, అరటిపండ్లు పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను

వీరభద్రం, పొట్టాబత్తిన రఘునాథ్, యాపిల్ శ్రీను, గోశిక శ్రీను, రచ్చ శ్రీను, మోతుకూరి సాయి, మెటికల సాయి, సంగెపు నాగేశ్వరరావు, సంగెపు రాజశేఖర్, మహేశ్వరపు సాయి, సంగెపు తారక్, వినయ్, ఏనుగుల వీరబాబు, కప్పడపు సురేష్, కర్నాటి రాజేశ్వరి, పాపాని రాజేశ్వరి, వెంకటలక్ష్మి, రాజమ్మ, రోహిణి, గోశిక శ్రీను, కర్నాటి మురళి, యలగందుల రాంకిరణ్, సాయి, గోలి సాయి, మోతుకూరి సాయి, సీనియర్ పాత్రికేయులు అల్లి రవిచంద్, అల్లి లక్ష్మీకిషోర్, యలదండి శ్రీనివాసరావు, పెనుమల్లి రాంబాబు పాల్గొన్నారు.

# 12 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## - ముగ్గురు అరెస్టు

**తిరుపతి కార్పొరేషన్, మే 13, ప్రభాతవార్త** రాజంపేట సానిపాయ పరిధిలోని రాయవరం సెక్షన్ రోళ్ల మడుగు వద్ద 12 ఎర్రచందనం దుంగలతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు డిఎస్పీ చెంచుబాబు ఆదేశాలు మేరకు ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు టీమ్‌లు సానిపాయ, తిరుపతి బేస్ క్యాంపుల నుంచి కూంబింగ్ చేపట్టారు. ఆర్ఎస్ఐ రాఘవేంద్ర సానిపాయ నుంచి బయలుదేరి గొల్లపల్లి, మల్లిమడుగు పాయింట్లు తనిఖీ చేసుకుంటూ రాయవరం సెక్షన్ వానరాసిపల్లి ఫారెస్టు బీట్ వద్ద రోళ్లమడుగు మార్గంలో వెళుతుండగా, శనివారం తెల్లవారు జామున ఊటగుంట వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, వారు దుంగలను పడేసి పారిపోయారు. అయితే తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన భాగ్యరాజ్ (29)ని పట్టుకోగలిగారు. ఆ ప్రాంతంలో పడేసిన 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి ఆచూకీ కోసం తిరుపతి బేస్ క్యాంపు అనుపల్లి వద్ద కూంబింగ్ చేస్తున్న ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ బృందానికి సమాచారం ఇచ్చారు. వీరు ఆ మార్గంలో తనిఖీలు చేస్తుండగా, ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిళ్లతో కనిపించారు. వారిని విచారించడంతో, ఊటగుంట నుంచి తప్పించుకున్న వారిగా గుర్తించారు.

వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా ఓంశివన్ (32), చిత్తూరు జిల్లా ఇరువారంకు చెందిన మొయినుల్లా (40) కనుగొని అరెస్టు చేసి , వీరి నుంచి రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

మిగిలిన వారి కోసం గాలిస్తున్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తీసుకుని వచ్చి కేసు నమోదు చేసారు. పట్టుబడిన 12 ఎర్రచందనం దుంగలు 334కిలోలు ఉండగా, వాటి విలువ రూ. 10 లక్షల వరకు ఉండవచ్చునని అంచనా వేశారు. ఎస్ఐ బి. మోహన్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గాలి జనార్ధన్‌రెడ్డి గెలిచాడు, సతీమణి, సోదరులు ఓడారు

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో** ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి, కళ్యాణి రాష్ట్ర ప్రగతి పార్టీ అధ్యక్షులు గాలి జనార్ధన్‌రెడ్డి కర్ణాటక ఎన్నికల్లో చేసిన ప్రయత్నం ఫలించ లేదు. కొన్ని సీట్లైనా సాధించి కింగ్ మేకర్ కావాలనుకున్న గాలి ప్రయత్నాలు ఫలించ లేదు. బిజెపి అధిష్టాన వర్గం తనను గుర్తించ లేదని కోపంతో కొత్తపార్టీ ఏర్పాటు చేసి ఒక రకంగా బిజెపిని దెబ్బకొట్టినట్లైంది. దాదాపు 40 అసెంబ్లీ స్థానాల్లో గాలి జనార్ధన్‌రెడ్డి కళ్యాణ ప్రగతి రాష్ట్ర ప్రగతి పార్టీ తరపున అభ్యర్థులను దింపడంతో కొన్ని ప్రాంతాల్లో బిజెపి గెలుపుకు గండి కొట్టినట్లైంది. కర్ణాటక ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి సతీమణి గాలి లక్ష్మిఅరుణ, జనార్ధన్‌రెడ్డి సోదరులు గాలి కరుణాకర్‌రెడ్డి, గాలి సోమశేఖర్‌రెడ్డి, స్నేహితుడు శ్రీరాములు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. వీరిలో గాలి జనార్ధన్ సతీమణి లక్ష్మిఅరుణ కళ్యాణి రాష్ట్ర ప్రగతి పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. గాలి సోదరులు బిజెపి తరుపున పోటీ చేసి ఓడిపోయారు. బళ్లారి అర్బన్ స్థానంలో గాలి లక్ష్మి అరుణ కళ్యాణిరాష్ట్ర ప్రగతి పార్టీ తరుపున పోటీ చేయగా గాలి సోమశేఖర్‌రెడ్డి బిజెపి తరుపున పోటీ చేయగా ఈ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారు. గాలి కరుణాకర్‌రెడ్డి అర్బన్ హళ్లి తరుపున, శ్రీరాములు బళ్లారి రూరల్ నుంచి బిజెపి తరుపున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థుల చేతుల్లో ఓడిపోయారు.

# ప్రజల తీర్పును గౌరవిస్తాం: హెచ్‌డి కుమారస్వామి

**బెంగళూరు, మే 13:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కింగ్‌మేకర్ అవుతుంది జెడిఎస్‌కు ఊహించని భంగపాటు ఎదురైంది. ఆ పార్టీ కేవలం 20 స్థానాల్లోనే ఆధిక్యం కనబరుస్తోంది. గత ఎన్నికల్లో గెలిచిన 37 సీట్లతో పోల్చితే ఈ సంఖ్య చాలా తక్కువ. దీంతో ప్రజల తీర్పుని గౌరవిస్తామని జెడిఎస్ నేత మాజీ సిఎం కుమారస్వామి తెలిపారు. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని ముందుకెళతామని చెప్పారు. ప్రజల కోసం తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాగా చెన్నపట్టణం నుంచి పోటీ చేసిన హెచ్‌డి కుమారస్వామి ఘనవిజయం సాధించారు. హోలెనరసీపుర్ నుంచి బరిలోకి దిగిన ఈయన సోదరుడు హెచ్‌డి రేవన్న కూడా గెలుపొందారు. కానీ రామనగరం నుంచి పోటీ చేసిన కుమారస్వామి తనయుడు నిఃల్ కుమారస్వామి మాత్రం ఓటమిపాలయ్యారు. తన తాత హెచ్‌డి దేవెగౌడ కంచుకోటగా చెప్పుకొనే ఈ నియోజకవర్గంలో నిఃల్ ఓడిపోవడం జెడిఎస్‌ను కలవరపాటుకు గురి చేసింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్న కర్ణాటక అసెంబ్లీలో మెజారిటీకి 113 స్థానాలు అవసరం. ప్రస్తుతం కాంగ్రెస్ 137 స్థానాలోన్ల గెలుపు దిశగా దూసుకుపోతోంది. బబిజెపి 64 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో ఉంది. జెడిఎస్ 20, ఇతరులు 4 స్థానాలోన్ల లీడింగ్‌లో ఉన్నారు. మరోవైపు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు మొదలుపెట్టింది. బెంగళూరులో రేపు సిఎల్పీ సమావేశం నిర్వహించనుంది. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆదివారం సాయంత్రం గవర్నర్‌ను కలవనుంది.

# బిజెపిని ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

## - ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 13 ప్రభాతవార్త:**తాజాగా కర్ణాటక రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 136 స్థానాలు కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగించింది. రేపు 2024లో జరగబోవు ఎన్నికల్లో సైతం బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించి ఇంటికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్‌ఎస్‌యుఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యుఐ శ్రేణులు బాణాసంచా పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నేఖాన్,ఏబిసి నేషనల్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ,తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శంకర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్లతో కలిసి మల్లికార్జున్ మాట్లాడుతూ మొదటగా కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ చేసిన కన్యాకుమారి టు కాశ్మీర్ 150 రోజుల పాదయాత్ర ఫలితమే నేడు ఈ విజయమని అన్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు,మత విద్వేషాలను ప్రజలు తిప్పి కొట్టిన కారణంగానే ఈ ఫలితమన్నారు. దేశ వ్యాప్తంగా ఇదే ఫలితాలు వచ్చి 2024లో రాహుల్ ప్రధాని కావడం తథ్యమన్నారు.

# కాణిపాకంలో భారీగా పెరిగిన వేసవి రద్దీ

## -దర్శనాలకు నాలుగు గంటల సమయం

**కాణిపాకం, మే 13 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం ఆదివారం వేసవి భక్తుల రద్దీతో పోటెత్తింది. ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాణిపాకం స్వామివారి దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండే పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. అలాగే తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్,

క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే భక్తులు వచ్చిన వివిధ రకాల వాహానాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు పూర్తిగా నిండిపోయాయి. పార్కింగ్‌కు స్థలాలు లేకపోవడంతో పుణ్యసముద్రం రోడ్డులోని బహుదానదిలో సైతం పార్కింగ్ చేయాల్సి వచ్చింది. దీనితో పలు చోట్ల వాహానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.


పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# వార్తకు స్పందన



జీలుగుమిల్లి, మే-13, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి యాంటీ రేబిస్ ఇంజక్షన్ కొరకు వెళ్లిన ఓ బాధితురాలని ఆసుపత్రిలో అనాధికారకంగా విధులు నిర్వహిస్తున్న నర్స్ ఇంజక్షన్ అంటే భయమా మరి కుక్కతో ఎలా కరిపించుకున్నావు అని అమర్యాదగా మాట్లాడిన తీరుపై, మరియు ప్రభుత్వ దవాఖానాలో ప్రైవేటు వైద్యం శీర్షికన శుక్ర, శనివారాల్లో కథనాలు రాయడం జరిగింది. దీనిపై డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డా. రాజీవ్ జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. కుక్క కాటు బాధితురాలు పట్ల అమర్యాదగా మాట్లాడటం వాస్తవమేనని, సదరు నర్స్ బీఎస్సీ నర్సింగ్ చేశారని, ఆమెకు సెలవులు అని, వర్క్ నేర్చుకునేందుకు ఆసుపత్రిలో గత 20 రోజులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఆమెను తొలగించినట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని, అదే క్రమంలో ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల మర్యాదతో సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు డాక్టర్ రాజీవ్ తెలిపారు. ఈ విచారణలో డాక్టర్ సుష్మ, డాక్టర్ గాయత్రి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం



తాడేపల్లిగూడెం,మే13,ప్రభాతవార్త : ఆకాశమంత పందిరి...భూలోకమంత విస్తరి....అన్నట్లుగా నభూతో నభవిష్యత్ లా తాడేపల్లిగూడెంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరిగింది. తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, కనుల పండుగగా శ్రీనివాసుని కళ్యాణం సాగింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నలుమూలల నుంచే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు హాజరై శ్రీవారి కళ్యాణాన్ని తిలకించి తరించారు. స్థానిక తణుకు రోడ్డు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ ఏర్పాట్లతో శుక్రవారం రాత్రి శీనివాస కళ్యాణం నిర్వహించారు. సుమారు నాలుగు ఎకరాల సువిశాల ప్రాంగణంలో వేలాది మంది కూర్చుని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం వీక్షించేలా కుర్చీలు ఏర్పాటు చేసారు. భారీ క్రేన్‌లు, డ్రోన్‌లు, బాణసంచా కాల్పులు, మిరుమిట్లు గొలిపే ధగధగలాడే విద్యుత్ దీపాల కాంతులతో శ్రీనివాసుని కళ్యాణ ప్రాంగణమంతా దేదీప్యమానంగా వెలుగులు విరజిమ్మింది. కేవలం అక్కడ మాత్రమే కాకుండా పట్టణమంతా శ్రీవారి కళ్యాణ శోభ సంతరించుకుంది. ప్రధాన రహదారులైన తణుకు రోడ్డు, ఏలూరు రోడ్డు, భీమవరం, నల్లజర్ల రోడ్డులో భారీగా విద్యుత్ దీపాలు, మైకులు ఏర్పాటు చేసారు. దారి పొడవునా గోవింద నామ స్మరణతో మార్మోగింది. తొలుత స్థానిక ఏలూరు రోడ్డు లోని చక్కా వెంకట రమణమూర్తి ఇంటి నుంచి కళ్యాణ మూర్తులను కోలాటం, వివిధ వేషధారణలతో భారీ ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు. అనంతరం వేద పండితులు, అర్చక స్వాములు శ్రీవారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వీక్షించిన భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగిది. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అవసరమైన అన్నిఏర్పాటు చేసారు. సుమారు 8 వేల మంది కూర్చునేలా కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు 15 వేల ప్రసాదం ప్యాకెట్లుతో పాటు వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు 30 వేలు పంపిణీ చేసారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా కళ్యాణ ప్రాంగణానికి దక్షిణం వైపున విశాలమైన ఖాళీ స్థలంలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేసారు. ఇంత భారీ ఎత్తున శ్రీనివాస కళ్యాణం నిర్వహించిన మారం వెంకటేశ్వరరావు కృషిని ఈ సందర్భంగా అందరూ ప్రశంసించారు.

## జాతీయ లోక్ అదాలత్లో - 695 కేసులు పరిష్కారం -65 లక్షలు పరిహారం

ప్రభాతవార్త..నర్సాపురం :రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్ మరియు పదవ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి పి విజయ దుర్గ అధ్యక్షతన పెండింగ్ మరియు ప్రీ లిటిగేషన్ కేసుల పరిష్కారం నిమిత్తం నరసాపురం కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో మూడు బెంచ్ లు ఏర్పాటు చేసారు. మొదటి బెంచ్ కు న్యాయమూర్తిగా పదవ అదనపు జిల్లా జడ్జి విజయ దుర్గ, సభ్యునిగా న్యాయవాది నక్కా కుమార్ రత్నం, రెండవ బెంచ్ కు న్యాయమూర్తిగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, సభ్యునిగా న్యాయవాది జ్యోతి , మూడవ బెంచ్ కు న్యాయమూర్తిగా 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె శ్రీనివాస్, సభ్యునిగా న్యాయవాది సుభాష్ బాబు వ్యవహరించారు. కక్షిదారులకు సీనియర్ న్యాయవాది . స్వామి నాయుడు ఫ్రైడ్ రైస్ ఏర్పాటు చేశారు. ఈరోజు జాతీయ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు -5, క్రిమినల్ కేసులు -668, బ్యాంకు, మొండి బకాయి కేసులు -18 మొత్తం -691 కేసులు రాజీ అయినాయి. ఈ కేసులో మొత్తం విలువ సుమారు రూ.65 లక్షలు కక్షిదారులు కు ఇచ్చారు.

## కైకలూరులో కాంగ్రెస్ నేతలు సంబరాలు



కైకలూరు మే 13 (ప్రభాతవార్త) నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలో శనివారం సాయంత్రం కర్ణాటక ఎన్నికలో కాంగ్రెస్ విజయ కేతనం ఎగురవేసిన సందర్భంగా ఆ పార్టీ నేతలు మండల పార్టీ అధ్యక్షులు కట్టా నాగరాజు గౌడ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. స్థానిక తాలూకా సెంటర్ లో బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంగినేని బాజ్జి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సరైన తీర్పు ఇచ్చారన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకీ ఆదరణ పెరుగుతుందని, రానున్న రోజుల్లో ఇదే తీర్పు అన్ని రాష్ట్రాల్లోనూ రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నాయకులు, కార్య కర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్ లో
### ముగిసిన జాతీయ సాంకేతిక దినోత్సవం



తాడేపల్లిగూడెం,మే13,ప్రభాతవార్త : దేశ ప్రగతి సారధులు విద్యార్థులేనని ఏపీ నిట్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి.సందీప్ సూచించారు. ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసెర్చ్ అనే అంశం పై రెండు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సందీప్ మాట్లాడుతూ విద్యార్థుల నూతన ఆవిష్కరణలు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేలా ఉండాలన్నారు. ప్రగతిశీల వ్యాపార ఆలోచలనకు ఆకృతిని ఇస్తే అంకుర పరిశ్రమలు ఊపిరి పోసుకుంటాయని చెప్పారు. విద్యనభ్యసించాల్సిన సమయంలో తాత్కాలిక ఆనందాలకు లంగిపోతే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. ఏదైనా సాధించాలనే సంకల్పం, పట్టుదల, కృషిని తమ లక్ష్య సిద్ధికి సోపానాలుగా మలుచుకుంటే విజయ శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుంచి స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమేటిక్స్) కోర్స్ లపై పట్టు సాధించి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని వివరించారు. ఫ్యాకల్టీ సభ్యులు ఎస్.సి.ఈ.ఆర్.టి. డాక్టర్ డి.డేవిడ్, డాక్టర్ మహ్మద్ గౌస్ మాట్లాడుతూ విద్యార్థుల ఆవిష్కరణలను నిట్ ఆచార్యుల బృందం క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు ఆయా ప్రాజెక్టును సమాజ అవసరాలకు అనుగుణంగా మరిన్ని మెరుగులు దిద్దడానికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులతో పాటు హాజరైన పలువురు పర్యవేక్షకులు మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా రెండు రోజుల పాటు వసతి సౌకర్యాన్ని కల్పించిన నిట్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. తమ విద్యార్థులకు తెలియని ఎన్నో కొత్త విషయాలను నిట్ ఆచార్యులు తెలియజేసారని వివరించారు. అనంతరం 35 మంది విద్యార్థులకు ధృవ పత్రాలను అందజేసారు. ముందుగా విద్యార్థులు ప్రాంగణం లోని ఇండోర్ స్టేడియం, ప్రయోగశాలలు, గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్లు డాక్టర్ నభజిత్ భచర్, స్వరాజ్, ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, డాక్టర్ జగన్ మోహనరావు, డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ శ్రీ ఫణికృష్ణ కర్రి, డాక్టర్ సుదర్శన దీప తదితరులు పాల్గన్నారు.

# మద్ది ఆలయంలో హనుమద్ జయంతి సహిత కళ్యాణ మహోత్సవాలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో ఈ నెల 13 నుంచి 17వ తేది వరకు ఐదు రోజుల పాటు శ్రీహనుమద్ జయంతి సహిత కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు విస్తృతమైన ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం చేశారు. గత ఐదు దశాబ్దాల నుంచి ప్రతీ ఏటా హనుమద్ జయంతి ఉత్సవాలు ఇక్కడ జరుగుతున్నాయి. మద్ది ఆలయం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోకి 1997 మే 19 న ఒచి వచ్చింది. 1976 నుంచి ఆలయంలో ధర్మకర్తల మండలి పాలన చేస్తోంది. శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి చరిత్ర ఉపాసనపరులు, వయోవృద్ధులు, చరిత్రకారులు చెప్పిన విషయాలను శాస్త్ర ప్రమాణం చేసినచో మద్ది చెట్టుకు ఆంజనేయ స్వామివారికి ఉన్న సంబంధం తెలుస్తోంది. గర్గ సహిత, పద్మ పురాణం, శ్రీరామాయణంలో చెప్పిన ప్రనకారం మద్ది ఆలయ స్థల పురాణం భక్తులకు తెలిసింది. త్రేతాయుగంలో మద్వాసురుడు అనే రాక్షసుడు ఉ ఒడేవాడు. రావణ సైన్యంలో ఉన్నఢ మద్వాసురుడు అసుర ప్రవృత్తితో కాక ఆధ్యాత్మిక చింతనతో జీవించేవాడట. కాలక్రమంలో రామ, రావణ యుద్ధం వచ్చింది. ఈ యుద్ధంలో రాముని వైపు పోరాడుతున్న ఆంజననేయ స్వామి వారిని చూసి మనసు చలించి అస్త్ర సన్యాసం చేసి హనుమా అంటూ తనువు చాలించాడు. ద్వాపరయుగంలో మధ్వకుడిగా జన్మించి సదాచార సంపన్నుడై నిత్యం భక్తిభావనతో మెసలు తుండే వాడు. విధివశాత్తు కౌరవ పాండువుల యుద్ధం వచ్చింది. యుద్ధంలో కౌరవ పక్షాన పోరాడుతున్నఢ మధ్వకుడు అర్జునుని జెండాపై ఉన్న శ్రీఆంజనేయ స్వామి వారిని చూసి పూర్వజన్మ స్మృతితో ప్రాణత్యాగం చేశాడు. కలియుగంలో మధ్వుడిగా జన్మించి తపస్సు చేసుకొనుచూ సంచరించుచుండెను. అలా తిరిగి తిరిగి ఎర్ర కాల్వ ఒడ్డుకు వచ్చి తపస్సు చేసుకొంటూ నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. ప్రతీ రోజు కాలువలోకి దిగి స్నానము ఆచరించి శ్రీఆంజనేయ స్వామి వారి కోసం తపము ఆచరించే వాడట. ఒక రోజు మహర్షి స్నానం ఆచరించి ఒడ్డుకు చేరబోయి అంతలో కాలువలో పడిపోయెను. ఇంతలో ఎవరో ఆపినట్లుగా ఆగిపోయెను. ఆశ్చర్యం ఒక వానరము మహర్షి చేయి పట్టుకొని ఒడ్డుకు తీసుకొచ్చింది. సపర్యలు చేసి ఒక ఫలం ఆహారంగా ఇచ్చిన వానరం గురించి మహర్షి ఆలోచించలేదు. ఇలా కొంత కాలం మీతో సపర్యలు చేయించుకొన్నానా ? ఎంతటి దౌర్భాగ్యుడిని సాక్షాత్తు స్వామివారిచే సపర్యలు చేయించుకున్నఢ పాపాత్ముడను నేను జీవించి ఉండటం అనవసరం అని విలపించసాగెను.



అంతట స్వామి ప్రత్యక్షమై మద్వా ఇందులో నీ తప్పు వీసమైనా లేదు. నీ స్వామి భక్తికి నేను మెచ్చి స్వయంగా వచ్చి నీకు సేవలు చేశాను. కావున విచారించక ఒక వరము కోరుకోమని చెప్పెను. దానికి స్వామి మీరు ఎల్లప్పుడూ నా చెంత ఉండేలా వరం ప్రసాదించమని ప్రార్థించెను. అప్పుడు స్వామి నీవు మద్ది చెట్టుగా అవతరించు నేను నీ సమీపయిలో శిలరూపంలో ఎక్కడా లేని విధంగా ఒక చేతిలో ఫలము, మరొక చేతిలో గధతో వెలిసెదను. నీ పేరున శ్రీమద్ది ఆంజనేయ స్వామిగా భక్తులు పిలుస్తారని అనుగ్రహింపగా ఆనాటి నుంచి శ్రీమద్ది ఆంజననేయ స్వామిగా ప్రసిద్ధికెక్కెను.

**శ్రీస్వామివారి స్థల మహత్మ్యం :**

ముఖ్యంగా వివాహం కాని కన్యలకు, వరుడికి శ్రీస్వామివారి సన్నిధిలో ఏడు మంగళ వారాలు 108 ప్రదక్షిణలు ఆలయం చుట్టూ చేస్తే వెంటనే వివాహం అవుతుంది. అంతే కాకుండా కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారు, ఏ పని చేసినా కలిసి రాని వారు శ్రీస్వామి వారిని ప్రదక్షిణలతో లబ్ధి పొందుతారు. జన్మలగాయత్తు శని మహర్దశ జరుగుతున్న వారు, అర్థాష్టము, అష్టమ శని, ఏలినాటి శని, కంకట శని జాతకములలో ప్రతీ వారికి ఏదో ఒక సందర్భంలో ప్రవేశించినప్పుడు వచ్చు విపత్తుల బారి నుంచి రక్షన పొందుటకు శనివారం శ్రీస్వామివారికి పూజ చేయడం వల్ల రక్షణ పొందువచ్చును. అంగాకర దోషం వల్ల కుటుంబంలో ఏర్పడిన కలతలు పోయి అనుకూల దాంపత్యం పొందుతారు. స్వామివారిని పూజించిన వెంటనే ఫలితం లభిస్తుంది. విద్యార్థులు సరైన విద్యా అభ్యసించలేకపోవడం, చదివిన వెంటనే మర్చిపోవడం, పరీక్షలలో ఒత్తిడికి లోనగుట ఇవన్నీ రాహు దోషం వల్ల ఏర్పడతాయి. అటువంటి దోష: పోవడానికి శ్రీస్వామివారికి పూజలు చేస్తే ఫలితం ఉంటుంది. ప్రతీ వ్యక్తి జీవితంలో దర్శించవలసిన క్షేత్రం శ్రీమద్ది ఆంజనేయ స్వామి క్షేరం. పిలిచిన వెంటనే పలికే దేవుడిగా స్వామివారిని సేవిస్తూ ఉంటారు. శ్రీసువర్చలా హనుమ కళ్యాణం జరిపించిన వెంటనే వివాహం జరుగునని ప్రతీతి. సుమారు 40 ఏళ్ళకు పూర్వమే ఇక్కడ హనుమ దీక్షలు ప్రవేశపెట్టడం జరిగింది. అవి దినదినాభివృద్ధి చెందుతూ హనుమద్ వ్రతానికి పూర్ణాహుతి



జరిగేలా ప్రతీ సంవత్సరం జరుగుతున్నాయి.

**శ్రీహనుమద్ జయంతి సహిత కళ్యాణోత్సవాలు :**

ఈ నెల 13 నుంచి 17వ తేది వరకు మద్ది ఆలయంలో హనుమద్ జయంతి సహిత కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. 13న ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, నిజరూప దర్శనం, సాయంత్రం యాగశాల ప్రవేశం, ధ్వజారోహణ, బలిహరణ, అగ్నిప్రతిష్ఠన అంకురార్పణ చేశారు. కాగా, 14న హనుమద్ జయంతి ఉత్సవాలు, పంచామృతాభిషేకం, లక్ష తమలపాకుల అర్చనలు, ప్రత్యేక పూజలు, హెూమాలు జరగనున్నాయి. 15న ఉదయం 9 గంటలకు శ్రీసువర్చలా సమేత హనుమత్ కళ్యాణం జరగనున్నది. తదుపరి ప్రత్యేక పూజలు, హెూమాలు, 16న ఉదయం 9 గంటల నుంచి అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారిన కళ్యాణం, ప్రత్యేక పూజలు, హెూమ కార్యక్రమాలు, 17న ప్రత్యేక పూజలు, హెూమాలు, పూర్ణాహుతి, స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానం, సాయంత్రం తెప్పోత్సవం నిర్వహిస్తున్నామని ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు వివరించారు.

# రైతు పోరుబాటలో రైతులు ఎక్కడ

## తణుకులో చంద్రబాబు పర్యటన ఒక అట్టర్ ప్లాప్ షో -మంత్రి కారుమురి

తణుకు,మే13, ప్రభాతవార్త: ప్రతి అంశం రాజకీయం చెయ్యడానికి ఆరటపడే చంద్రబాబు అకాల వర్షాలను రాజకీయాలకు వాడుకోవాలని చూడడటం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి కారుమురి వెంకట నాగేశ్వరరావు అన్నారు. చంద్రబాబు పర్యటన, మంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు పట్ల కారుమురి స్పందిస్తూ శనివారం తణుకు మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమురి మాట్లాడుతూ శుక్రవారం రైతు పోరుబాట పేరుతో తణుకు నియోజకవర్గంలో చంద్రబాబు చేసిన పర్యటనలో టీడీపీ శ్రేణులు తప్ప ప్రజలు, రైతులు ఎక్కడా కనబడలేదన్నారు. అకాల వర్షం కారణంగా రైతు ఎక్కడా నష్ట పోకుండా ప్రతి గింజను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతు ఖాతాలో డబ్బులు కూడా జమ చేయడం జరిగిందన్నారు.గతంలో టీడీపీ పాలనలో ఎప్పుడైనా ఈ విధంగా చూసారా అని ప్రశ్నించారు. మాది రైతు ప్రభుత్వం, చంద్రబాబు అల్టిమేటం జారిచేస్తేనో వేరొకరో చెబితోనే మేము ధాన్యం కొనుగోలు చెయ్యలేదు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ అనేది రైతు భరోసా కేంద్రాలు ద్వారా ఒక క్రమ పద్ధతిలో జరుగుతుందన్నారు. ఇదే అకాల వర్షాలు చంద్రబాబు హయాంలో వస్తే దళారులు ద్వారా బస్తాను 600లు 700లకు కొనుగోలు చేయించేవారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో దళారి వ్యవస్థ కు చరమగీతం పాడటం జరిగిందన్నారు. ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు రైతుల కోసం యాత్ర చెయ్యడం లేదని, టీడీపీలో ఉన్న దళారుల కోసం ఓదార్పు యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం చంద్రబాబు యాత్రలు చేస్తే, రైతులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అందుకే చంద్రబాబు యాత్రలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన టీడీపీ కార్యకర్తలు తప్పు రైతులు ఎక్కడా కనబడలేదన్నారు. తన సామాజిక వర్గానికి చెందిన నాయకులను గెలిపించుకోవడానికి వెనుకబడిన వర్గానికి చెందిన నాపై దుర్భర్షాలు ఆడటం రాష్ట్రంలో ఉన్న బీసీలను అవమానించడమేనన్నారు. ఎస్సిలుగా ఎవరు పుట్టాలనుకుంటారు, బీసీల తోకలు కత్తిరిస్తా అంటూ చంద్రబాబు గతంలో అన్న మాటలను ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు . సంక్షేమం పాలన అంటే తెలియని చంద్రబాబు కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పాలన తెలియలనే గ్రామాల్లో జరిగిన సంక్షేమ కార్యక్రమాలును తెలియచేస్తూ ప్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే రాజకీయం చెయ్యడం కోసం ఐతే ఎన్టీఆర్ కు




చేసిన వెన్నుపోటు, గిట్టుబాటు ధర అడిగిన కాల్దారి రైతుల కాల్చివేత, రైతులకు, ప్రజలకు చేసిన మోసాలను తెలియచేస్తూ ప్లెక్సీలు పెడితే తణుకు నియోజకవర్గంలో చంద్రబాబు అడుగు కూడా పెట్టలేడన్నారు. నాకు పెద్దకర్మ చేసినట్లు చంద్రబాబు మాట్లాడటం కాదు, నిన్న జరిగిన ఆయన బహిరంగ సభకు ప్రజలు రాకపోవడం చూస్తే టీడీపీకే ప్రజలు పెద్దకర్మ చేశారన్నారు. తణుకులో చంద్రబాబు చేసిన రైతు పోరుబాట పర్యటన లో రైతులు లేరు, సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రజలు లేరంటూ, చంద్రబాబు పర్యటనను ఒక అట్టర్ ప్లాప్ షో గా మంత్రి కారుమురి వెంకట నాగేశ్వరరావు అభివర్ణించారు.

## పదో తరగతి ప్రతిభ చాటిన విద్యార్థులకు సత్కారం

భీమవరం టౌన్ మే 12 ప్రభాతవార్త : ఆదిత్య స్కూలులో పదో తరగతి ఫలితాలలో అద్భుత విజయం సాధించిన విద్యార్థులకు అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. జీఎస్ డిఎస్ మేఘన- 586 స్కూల్ ప్రథమ స్థానం, బిహెచ్ఎస్ చైతన్య వర్మ - 581 ద్వితీయ స్థానం, ఎన్ నవ్య 578 తృతీయ స్థానం, హౌసింగ్ బోర్డు బ్రాంచ్ నుండి సిహెచ్ నీలా సంజీవని 586 ప్రథమ స్థానం, జె మదుహాసిని 572 ద్వితీయ, కే పాల్ సుదాకర్ 565 తృతీయ స్థానాలు సాధించారని, ప్రతిభ చాటిన విద్యార్థులకు, 10 సంవత్సరాలకు పైబడి చదివిన విద్యార్థులకు మెమెంటో శాలువ, విఐపి సూట్ కేస్ ట్రాలీ లతో స్కూల్ డైరెక్టరు లయన్, డా ఆదిత్య కృష్ణంరాజు సత్కరించి అభినందనలు తెలియజేశారు. కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో సాధించిన మొట్టమొదటి విజయానికి గుర్తింపునిస్తూ వారి జీవితాంతం గుర్తుండేలా మరిన్ని విజయాలు సాధించడానికి ప్రోత్సహంగా చిరు సన్మానం చేశామని అన్నారు.




స్కూలు ప్రిన్సిపల్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరంలో అనేక కార్పొరేట్ స్కూల్స్ వస్తున్న మపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ గత 26 ఏళ్లుగా అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీ బ్రాంచ్ ప్రిన్సిపల్ కెవి సత్యనారయణ, బి యుగసుధ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భీమవరం టిడిపి చలో తణుకు

భీమవరం మే 13 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన రైతుపోరుబాట పాదయాత్రకు భీమవరం నియోజవర్గం నుండి నియోజకవర్గ ఇన్చార్జి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో 1000 మంది నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు రైతు కూలీలు రైతు సంఘాల నాయకులు తరలి వెళ్లారు. భీమవరం తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద నుండి బయలుదేరిన కార్ల ర్యాలీని పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు జండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీవర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తణుకు నియోజకవర్గంలో చేపట్టిన రైతుపోరుబాట పాదయాత్ర బహిరంగ సభకు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నియోజవర్గం నుండి రైతులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నామని తెలిపారు. డ్వాక్రా అంగన్వాడి సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగని నారాయణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు భారీవర్షాల వల్ల పంట



నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉంటే జగన్ నిర్లక్ష్యంగా రైతులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించినందున టిడిపి అధినేత చంద్రబాబు ఆధ్వర్యంలో రైతుపోరుబాట నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేపు వెంకన్న కౌరు పృథ్వి శంకర్ నాయకులు మాదాసు కనకదుర్గ ఎస్డి నసీమబేగం ఎండి షబీనా చల్లబోయిన గోవింద్ పడమట సోమేశ్వరరావు జంపాన ధనరాజ్ బొక్క శ్రీనివాస్ నల్లం గంగాధర్ కొల్లాటి గోవింద్ పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాధనతోనే నైపుణ్యం అభివృద్ధి

భీమవరం టౌన్ మే 13 ప్రభాతవార్త : ప్రతి వ్యక్తి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలన్న విధి నిర్వహణలో తన నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకోవాలన్నా సాధన తోనే సాధ్యమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ కేవీ సుబ్బరాజు పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ది ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ సెల్ ( ఐ క్యు ఎ సి) ఆధ్వర్యంలో మనసులోని భావాలను వృద్ధి చేసుకోవటం( మైండ్ సెట్ గ్రోత్) అనే అంశంపై ఇంజనీరింగ్ యువ అధ్యాపకులకు రెండు రోజులు పాటు ప్రత్యేక శిక్షణ అందించారు శనివారం ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వేణు రెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో డాక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ సాధన తో సాధించలేనిది ఏమీ లేదన్నారు. ప్రస్తుతం అధ్యయనం సాధన చేయాలనే ఆలోచన ఉంటే అవకాశాలు మెండుగా ఉన్నాయని అయిన నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. దాన్ని అందిపుచ్చుకునేందుకు నిపుణుల సహకారం వారి సూచనలు స్వీకరిస్తే లక్ష్యాలు వాటంతటవే దరిచేరుతాయని ఆయన పేర్కొన్నారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ వృత్తిలోని నైపుణ్యాన్ని పెంపొందించుకుంటేనే అవకాశాలు అందుతాయని అందుకు ప్రతి ఒక్కరూ వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.



విధి నిర్వహణలో ఎందరో జూనియర్స్ ఊహించని స్థాయిలో ఎదగటానికి వారు కల్పించుకున్న అవకాశాలు సాధనలే లక్ష్యాలు అందేలా చేస్తున్నాయని గుర్తు చేశారు. కళాశాల ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ వేణు రెడ్డి మాట్లాడుతూ యువ అధ్యాపకుల కు మంచి మార్గదర్శకత్వం అందించాలనే ఆలోచనతోనే రెండు రోజులు పాటు వర్క్ షాప్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్స్, విష్ణు ఫార్మసీ అధ్యాపకులు, బెంగళూరుకు చెందిన పలువురు సాఫ్ట్వేర్ నిపుణులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నిడమర్రు, మే 13, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నిడమర్రు హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు వై.శేషగిరిరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన నిడమర్రు శాఖ గ్రంథాలయంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ మొక్కలను విరివిగా పెంచడం ద్వారా పర్యావరణ సమతులంగా ఉంటుందన్నారు. తద్వారా పర్యావరణం పరిరక్షించవచ్చన్నారు. అనంతరం వాతావరణ మార్పులు, విపత్తుల నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జి.బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంఎం.పురంలో మంచినీటి సరఫరా

నిడమర్రు, మే 13, ప్రభాతవార్త : భీమడోలు మండలం ఎం.ఎం.పురం, సాయన్నపాలెం గ్రామాల ప్రజలు గత మూడ్రోజులుగామంచినీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. జనసైనికులు సతీష్, దోనే శ్రీను, చినిమిల్లి రాజేష్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



## బీసీల పోరాటానికి మద్దతుగా నిలవాలి

నిడమర్రు, మే 13, ప్రభాతవార్త : చట్టసభల్లో,ఉద్యోగ పదోన్నతుల్లో, బీసీ రిజర్వేషన్ అమలు డిమాండ్లపై తాను చేస్తున్న పోరాటానికి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మద్దతుగా నిలవాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కోరారు. హైదరాబాద్లోని ఆయన నివాసంలో పీఆర్టీయు, టీఎస్ అధికార మాసపత్రిక సబ్ ఎడిటర్ చిత్తలూరి ప్రసాద్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొల్లేపల్లి మధుసూదనరాజు, ఏపీ ఉపాధ్యాయ సంఘ నాయకులు, డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావులు కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కృష్ణయ్యతో చర్చించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడవికొలను ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి వెంకటేశ్వరరావు ఉన్నారు.



## పెనుగొండలో కల్వర్ట్ నిర్మాణ పనులు చేపట్టిన అధికారులు..



పెనుగొండ మే 13 ప్రభాతవార్త: పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ పంచాయతీ పరిధిలో కంబాల వారి వీధిలో మునమర్రు రోడ్డు కింద నుండి ఉన్న సిమెంటుతూర్ల డ్రైనేజీ ఇటీవల ధ్వంసం కావడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో స్పందించిన స్థానిక శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆదేశాలతో రోడ్డు కింద ఉండే పాత డ్రైనేజీని పూర్తిగా తొలగించి, పూర్తిస్థాయిలో కల్వర్టు నిర్మాణ పనులను శనివారం ఉదయం నుంచి కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టారు.

## డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు..



పెనుగొండ మే 13 ప్రభాతవార్త: పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో శనివారం ఉదయం గారగాలమ్మ డ్రైనేజీ పనులను రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

## క్షతగాత్రులను పరామర్శించిన టిడిపి నాయకులు



కొయ్యలగూడెం, మే-13, ప్రభాతవార్త: కొయ్యలగూడెం పట్టణం పరింపుడి ఎస్సీ కాలనీకి చెందిన వారికి శనివారం ఉదయం ఆరిపాటి దిబ్బలు దగ్గర యాక్సిడెంట్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కొయ్యలగూడెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పాటి వెంకట్రావు, కొయ్యలగూడెం మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చినరాజు ,కొయ్యలగూడెం మండల వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల శేషారావు స్థానిక లలిత హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు

## చంద్రబాబు క్షమాపణ చెప్పాలంటూ దిష్టిబొమ్మ దగ్ధం



తణుకు,మే13, ప్రభాతవార్త: రైతు పోరుబాట పేరుతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తణుకు పర్యటనలో భాగంగా మంత్రి కారుమురి పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం తణుకు వైసీపీ శ్రేణులు స్థానిక నరేంద్ర సెంటర్లో నిరసన తెలియచేస్తూ మానవహారంగా నిలబడి ధర్నా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు తన స్థాయి మరిచి ఒక కార్యకర్త కన్నా హీనంగా ఆసబ్య పదజాలం వాడటం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ, చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మంగిన సూర్య, చిట్టూరి సుబ్బారావు చౌదరి, మేరుగు నాగార్జున, పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడిచేసిన వారిని శిక్షించాలి



తణుకు,మే13, ప్రభాతవార్త: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రైతు పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తణుకులో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూస్ కవరేజ్ చేస్తున్న వీడియో జర్నలిస్ట్ పై కొందరు టీడీపి కార్యకర్తలు దాడి చేసి సెల్ ఫోన్ తీసుకోవటం జరిగింది. ఈ దాడిని తణుకు జర్నలిస్ట్ సంఘం తీవ్రంగా ఖండిస్తూ, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

## రైలు దిగుతూ జారిపడి యువకుడు మృతి



తణుకు,మే13,ప్రభాతవార్త: రైలు దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం తణుకు రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుంది. కాకినాడ నుంచి తణుకు వస్తున్న పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన నాగ మణికంఠ (23)సర్కారు ఎక్స్ప్రెస్ నుంచి దిగబోతు ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. దీంతో అక్కడికక్కడే మణికంఠ మృతి చెందాడు. ఈ ప్రమాదం కారణంగా దాదాపు 30 నిమిషాలుగా సర్కార్ ఎక్స్ప్రెస్ తణుకు రైల్వే స్టేషన్లో నిలిచిపోయింది.

## నిత్య అన్నదానానికి లక్ష విరాళాలు

ద్వారకా తిరుమల ప్రభాతవార్త: చిన్న వెంకన్న ఆలయానికి హైదరాబాద్ వాసులు కాటూరు వివేకానంద కుటుంబ సమేతంగా శనివారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద నిత్య అన్నదాన పథకానికి రూ1 లక్ష 16 రూపాయిలు విరాళం గా హెచ్ డి యాఫ్ సి చెక్కును అందించారు. వారికి దేవాలయ ఏ ఈ ఓ నటరాజ నిత్యదాన బాండు పత్రాన్ని స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.



## సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి అవసరం

నరసాపురం రూరల్ :ప్రభాతవార్త : నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం స్థానిక శాసన సభ్యులు క్యాంప్ కార్యాలయంలో నాడు-నేడు పాఠశాల అభివృద్ధి, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన పనుల పురోగతి పై పంచాయతీ రాజ్, పురపాలక సంఘం అధికారులతో నియోజకవర్గం స్థాయి సమీక్ష సమావేశం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో మౌలిక వసతులు కల్పన కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, పట్టణంలో పార్కులను సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నాడు- నేడు పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు కల్పనకు అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యా కమిటీ సభ్యులు సమన్వయంతో పనులు వేగిరపరచలన్నారు. సమయాన్నీ వృదా చేసి అభివృద్ధి పనులకు మంజూరైన నిధులను వెన్నకి పోనివ్వకుండా ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మాణాలు జరిపేందుకు ప్రస్తుత వాతావరణం అనువైనది కాబట్టి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో



చురుకుగా పనిచేసి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, కమ్యూనిటీ హాల్లు, నాడు-నేడు పాఠశాల అభివృద్ధి పనులు, రహదారుల నిర్మాణాలు, పార్కుల సుదరికరణ తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వారి దృష్టిలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఎంఈఓ పిల్లి పుష్పరజ్యం, పంచాయతి రాజ్ డిఈ కె దుర్గా రామ స్వామి, ఏఈలు సిహెచ్ అశోక్, వై వి ఆర్ నాగేశ్వరరావు, మని, మండల అధ్యక్షులు బుసరపు జయ ప్రకాష్ తదితరులు నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు హర్షం ప్రకటించారు. శనివారం జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో శనివారం జంగారెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ విజయం కర్ణాటక ప్రజల విజయమని పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. తదుపరిమోటారు సైకిళ్ల ర్యాలీ



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నులకాని నాగబాబు, జిల్లా కార్యదర్శి స్వామి, తాడేపల్లి ఉమాదేవి, రొక్కం ఆదినారాయణ, మొగిలినీడి శ్యామ్, అడవికొట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన తెలుగుదేశం పోరాటం... రోడ్డుకు శంకుస్థాపన

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నుంచి ములగలంపల్లి వయా శ్రీనివాసపురం, మైసన్నగూడెం రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్చంద్రశేషు చేసిన పోరాటాలు ఫలించాయి. దీంతో ఎట్టకేలకు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారని దాసరి శేషు శనివారం విలేఖర్లకు తెలిపారు. పాలనా యంత్రంగంలో స్పందన వచ్చి ఇటీవల ఎమ్మెల్యే ఎలీజా రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారన్నారు. గత మూడేళ్ళుగా తాను చేసిన పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, క్వాలిటీతో రోడ్డు నిర్మాణం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే పనులను అడ్డగిస్తామని, అధికారులను ప్రశ్నిస్తామని శేషు హెచ్చరించారు. రోడ్డు నిర్మాణంతో తనతో పాటు ఉద్యమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ శేషు ధన్యవాదాలు తెలిపారు.



## ఆసుపత్రిలో సమస్యలు త్వరలోనే పరిష్కారం

గోపాలపురం మే 13, (ప్రభాతవార్త) : గోపాలపురం ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత, పరికరాల సమస్య త్వరలోనే పరిష్కారమై రోగులకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టు లేక ఆపరేషన్ చేసే వైద్యులు సకాలంలో రాక ఇద్దరు నిండు గర్భిణీలు ప్రైవేట్ అసపత్రికి చివరి నిమిషంలో తరలి వెళ్లిన ఘటనపై వచ్చిన 'వార్త' కథనాలకు ఎమ్మెల్యే స్పందించి శనివారం ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. విధి నిర్వాహణలో ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. గోపాలపురం సిహెచ్సీలో తొమ్మిది మంది పని చెయ్యాల్సి ఉండగా ఐదుగురే ఉన్నారని, వారిలో ఇద్దరు డిప్యూటేషన్ పై వేరే అసుపత్రికి వెళ్లారని తెలిపారు. ఇక్కడ గైనకాలజిస్టు అవసరత ఎక్కువ ఉందని డీసిహెఎస్ తో



ఫోనులో మాట్లాడి ఇద్దరు గైనకాలజిస్టులను డిప్యూటేషన్ పై నిమించినట్లు చెప్పారు. త్వరలోనే శాశ్వత వైద్యులను నియమిస్తామని, అంతవరకు వీరు సేవలదిస్తారని చెప్పారు. త్వరలోనే కరెంటు జనరేటర్, మార్చ్యూరి ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పేద ప్రజలకు సీఎం జగన్ వైద్యం అందించే విషయంలో ఎంతో శ్రద్ద తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తలారి చెప్పారు.

## కర్ణాటక ఫలితాలే బీజేపీ పతనానికి నాంది

గోపాలపురం మే 13, (ప్రభాతవార్త) : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం బీజేపీ పతనానికి నాంది పలుకుతుందని పీసీసీ కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు అన్నారు. కర్ణాటకలో 224 అసెంబ్లీ స్థానాలకు అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పట్ల గోపాలపురంలో సతీష్ బాబు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బస్ స్టాండ్ సెంటరులో బాణాసంచా కాల్చుతూ ప్రజలకు మిఠాయిలు పంచారు. సతీష్ బాబు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రను ప్రజలు స్వాగతించారని, దీనికి ఈ కర్ణాటక ఫలితాలే నిదర్శనమన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ను అధికారంలో ఉ



ంచుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మట్టపర్తి రామ్మోహన్ రావు, గన్నిన రామారాయుడు, పిట్టా రామారావు, కౌలూరి రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.



జీలుగుమిల్లి, మే-13, ప్రభాతవార్త: మండలంలోని తాటి ఆకులగూడెం జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ప్రకారం జీలుగుమిల్లి భగత్ సింగ్ నగర్ లో నివాసం ఉంటున్న షేక్ అక్బర్ బాషా (57) తెలంగాణ రాష్ట్రం దమ్మపేట మండలం మందలపల్లి రైస్ మిల్లులో పనిచేస్తున్నాడు. ప్రతిరోజు మాదిరిగా విధులకు మోటార్ సైకిల్ పై వెళుతుండగా తాటి ఆకులగూడెం చెక్ పోస్ట్ సమీపంలో లారీ ఢీకొనడంతో తలకు బలమైన గాయం తగలడంతో తీవ్ర రక్తస్రావం అయింది. దీంతో హుటాహుటిన జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించే క్రమంలో అక్బర్ భాష మృతి చెందాడు. మృతుడకు భార్య యాకోబి, కుమార్తెలు రాబి, ముంతాజ్ ఉన్నారు.

## కాంగ్రెస్ గెలిచినందుకు సంబరాలు



చాగల్లు,మే13,ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం స్థానిక చాగల్లు గ్రామంలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అరుణకుమారి మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అలానే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రాలో కానీ తెలంగాణలో గాని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని జోష్యం చెప్పారు.. ఇది కాంగ్రెస్ పార్టీ గెలుపు కాదని ఇది ప్రజల గెలుపుని కర్ణాటక నుండే మార్పు మొదలైందని అన్నారు.. అనంతరం చుట్టుపక్కల ప్రజలకు స్వీట్లు పంచిపెట్టి,, కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు.

# మూడు రోడ్ల కూడలిలో బస్టాండ్ నిర్మించాలి



దేవరపల్లి మే 13 (ప్రభాత వార్త): గోపాలపురం మూడు రోడ్ల కూడలిలో విద్యార్థులకు, ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే విధంగా బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు పత్స రామ్ గోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. దేవరపల్లి లో పాత్రికేయుల సమా వేశం లో ఆయన మాట్లాడుతూ దేవరపల్లి గ్రామంలోని ఏలూరు గోపాలపురం రహదారికి ఆడుకునివున్న 50 సెంట్లు భూమిని సదరు భూ యజమానులు లేఅవుట్లు వేసి షాపులు నిర్మించుకునేందుకు స్థలాలను అమ్మకాలు చేపట్టారని అయితే పంచాయతీ అనుమతి లేకుండా స్థలాలను అమ్మకం చేపట్టడం తో పంచాయతీ సిబ్బంది ఆ స్థలాలను కొనవద్దని బోర్డులు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. 50 సెంట్లు లేఔట్ లో పంచాయతీకి ఐదు సెంట్లు సిపి ల్యాండ్ ఇవ్వాల్సి ఉంటుందని సదరు యజమానులు ఐదు సెంట్లు పంచాయతీకి అప్పగిస్తే అక్కడ ప్రజలకు ఉపయోగపడే విధంగా బస్టాండ్ ఏర్పాటు చేయచ్చునని ఆయన అన్నారు.ప్రస్తుతం దేవరపల్లి పంచాయతీ రుడా పరిధిలోకి వచ్చినందున స్థలం చూపిస్తే వెంటనే బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతంలో బస్టాండ్ నిర్మాణం వెంటనే చేపట్టాలని రాంగోపాల్ డిమాండ్ చేశారు.

# నేటి నుండి అభయాంజనేయ జయంతోత్సవాలు

చాగల్లు,మే13,ప్రభాత వార్త: తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం, చాగల్లు గ్రామంలో మెయిన్ బజార్ యందు వేంచేసియున్న 32 అడుగుల అభయాంజనేయ స్వామి వారు 35వ జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు... ఈనెల 14వ తారీఖు నుండి ఐదు రోజులపాటు స్వామి వారికి విశేష పూజలు జరుగుతాయి.. ఈ ఐదు రోజుల్లో స్థానిక ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు దర్శనానికి తరలివస్తారు.... అయితే ఆలయ కమిటీ వారు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది అని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలియజేశారు...

# గ్రంథాలయ వేసవిశిక్షణా తరగతులు..

. లింగపాలెం ప్రభాతవార్త మే 13 :ధర్మాజీగూడెం శాఖాగ్రంథాలయంలో 6వ రోజు ఉచిత వేసవి శిక్షణ తరగతులు కార్యక్రమంలో భాగంగా చిన్నారి చిట్టి కథలు చదివించడం మరియు వ్రాయించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పి. మేరీ కవిత ప్రిన్సిపల్ ఆఫ్%శీట%ప్రిన్సిపల్ హోలీ ట్రినిటీ ఇ ఎం స్కూల్ ధర్మా జీగూడెం వారు ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. విద్యార్థులంతా ప్రతిరోజు గ్రంథాలయానికి రావటం అలవాటుగా చేసుకోవాలని, చదవటం ఒక మంచి అలవాటు, ప్రతి ఒక్కరూ చదవటం అలవాటుగా చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎస్ ఆర్ .కవిత గారు పిల్లలకు కథను చెప్పారు. శ్రీ ఏ వి నారాయణ ఉపాధ్యాయులు చేగణిత తరగతులు మరియు గ్రంథాలయ



అధికారి తెలుగు రైటింగ్ ప్రాక్టీస్, తెలుగుడిక్టేషన్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీమతిసిహెచ్ వి రమణ, 20.మంది విద్యార్థులు , పాఠకులు పాల్గొన్నారు.

# ప్రజా ఛార్జ్ షీట్ పై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

పెనుమంట్ర, మే-13, ప్రభాతవార్త: ఈ నెల 7వ తారీఖు నుండి 15 వ తారీఖు వరకూ ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అధికారుల దృష్టికి తీసుకు వెళతామని మండల బిజెపి అధ్యక్షులు ముచ్చర్ల నాగ సుబ్బారావు అన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకుల సహకారం తో ప్రభుత్వం తో పోరాడి ,వైసిపి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రజల తరపున ప్రజా చార్జ్షీట్ వేసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. ఆచంట గ్రామం లోని రామేశ్వర స్వామి గుడి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేంద్ర సిద్దయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుత్తిం దీవి



సత్యనారాయణ, జిల్లా ఎకనామిక్ సెల్ కన్వీనర్ రామిశెట్టి రామచంద్ర రావు, కసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆదిమూలం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర

పెనుమంట్ర, మే-13, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర ఈనెల 15వ తేదీ నాటికి 100 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఈ పాద యాత్రకు సంఘీభావం తెలుపుతూ ఆచంట నియోజకవర్గం మార్టేరు నుంచి పెనుగొండ మీదుగా చెరుకువాడ వరకు మాజీ మంత్రి పీతాని సత్యనారాయణ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపడుతున్నట్లు టిడిపి నాయకులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి శనివారం తెలిపారు. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు యువత సభ్యులు అందరూ పాల్గొనవలసినదిగా కోరారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర, మే-13, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరులో శివరావు పేటలో పిసిని గంగాభవాని ఇటీవలే స్వర్గస్తులైయ్యారు. మృతురాలు గంగాభావాని కుటుంబాన్ని మాజీ మంత్రి మరియు జిల్లా అధ్యక్షులు ,ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు చెరుకు వాడ రంగనాథ రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా ఇటీవల మృతి చెందిన నెగ్గిపుడి పంచాయతీ స్వీపర్ పులిదిండి చిన బాబు కుటుంబం ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మార్టేరు ఉప సర్పంచ్ కర్రీ వేణు బాబు, వెలగలేరు సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కర రెడ్డి, మార్టేరు సర్పంచ్ మట్ట కుమారి రాము, మార్టేరు వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు చిర్ల సత్యనారాయణ రెడ్డి(గగన్ రెడ్డి), వార్డ్ మెంబెర్ గుడిమెట్ల రామ



రెడ్డి,కీర్తి తాతజి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు చేయూతనిద్దాం

కొయ్యలగూడెం-ప్రభాతవార్త: తుఫాన్ బాధిత రైతులకు చేయూతనందిద్దామని ఎన్ఎల్ఎస్ పరిధిలోని వర్జినియ పొగాకు రైతు సంఘాలు పిలుపు ఇచ్చాయి. శనివారం కొయ్యలగూడెం వర్జినియా పొగాకు వేలం కేంద్రంలో రైతు సంఘం అధ్యక్షుడు కాకర్ల నంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొగాకు రైతుల సమావేశంలో ఐదు వేలం కేంద్రాల రైతు సదస్సు నిర్వహించారు. ఈనెల 17, 18 తేదీలలో తుఫాన్ ప్రభావం వల్ల వడగళ్ల వాన సంభవించిందని దీనివల్ల రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ నేపథ్యంలో బేరన్ కి వచ్చి 200? రూపాయలు విరాళంగా అందించాలని ఇలా వచ్చిన మొత్తాన్ని నష్టపోయిన రైతులకు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు స్వచ్ఛందంగానే విరాళాలు ఇవ్వవచ్చు అని అయితే ఇచ్చే వారి లిస్ట్ తో పాటు ఇవ్వనివారు చేత లిఖితపూర్వకంగా



రాయించుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో పొగాకు బోర్డు అధికారుల ప్రమేయం ఏమీ ఉండబోదు అని కేవలం మానవతా దృక్పథంతో తుఫాన్ బాధిత రైతులకు సాయం అందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రైతు ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఆరవ రోజుకు చేరిన వేసవి విజ్ఞాన తరగతులు.

కొయ్యలగూడెం-ప్రభాతవార్త : కొయ్యలగూడెంశాఖ గ్రంథాలయంలో ఆరవ రోజు శనివారం వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు నీతి కథల గురించి, చందమామ బాలమిత్ర కథలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. నేర్పించడం కథలు చదివించటం వ్రాయించడం జరిగింది. శనివారం ఎంపీపీ స్కూల్ మాస్టారు జి శేఖర్ పాల్గొని కథలు విద్యార్థులు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత తెలిపారు. కాశీ మజిలీ కథలు, పంచతంత్రం కథలు భావితరాల వారు తెలుసుకోవాల్సిన అవసరం అదేవిధంగా చదరంగం క్రీడలను విద్యార్థులకు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు అందరికి స్నాక్స్ పంచడం జరిగింది. లైబ్రేరియన్ యు రాముడు, చదువు వరుల సంఘం. సభ్యులు పాల్గొన్నారు



# నిడదవోలులో కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవం

నిడదవోలు మే 13 ప్రభాత వార్త : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో నిడదవోలు పట్టణంలోనిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పెద్దిరెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వర రావు అధ్యక్షతన కార్యకర్తలు విజయోత్సవం నిర్వహించారు. నిర్వహించారు. జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలవేసి స్థానిక బస్టాండ్ వద్ద ఉన్నటువంటి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద స్వీట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని బిజెపి విధానాలతో విసుగెత్తి జీవన స్థితిగతులు అతలాకుతలంగా మారడంతో ప్రజలందరూ కాంగ్రెస్ ని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు . కర్ణాటక గెలుపు దేశానికి మలుపు. ఈ ఘనవిజయాన్ని కారణమైన కర్ణాటక రాష్ట్ర ప్రజలకు నిడదవోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు స్థానాపతి ఉషారాణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వహక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు అగర్వాల్ హిరాలాల్ జీవివి సత్యనారాయణ కొణిజేటి వెంకటనారాయణ జిల్లా కార్యదర్శి పెచ్చేటి కోటేశ్వరరావు హుస్సేన్ జః షేక్ కాసిం మహమ్మద్ అన్వ జీవనర్ ఖాన్ పుచ్చకాయల ప్రసాద్ భావన రమేష్ గుర్రం రమేష్ అధికారుల బలరాం తదితరులు పాల్గొన్నారు

**సిపిఎం ఆధ్వర్యంలో**

కర్ణాటకకు పట్టిన దరిద్రాన్ని తుడిచిపెట్టిన కన్నడ ప్రజలకు అభినందనలు తెలుపుతూ నిడదవోలులో సిపిఎం నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం



నాయకులు జువ్వాల రాంబాబు మాట్లాడుతూ మతోన్మాద శక్తులు బిజెపిని ఓడించడం దేశ సమైక్యత కోసం పోరాడే శక్తులకు దేశభక్తులకు ఎంతో ఉత్తేజాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీనివాసరావు కే ప్రసాద్ సతీష్ అంబేద్కర్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే హనుమాన్ శోభాయాత్ర

కొయ్యలగూడెం-ప్రభాతవార్త ..హనుమద్ జన్మదినోత్సవ పురస్కరించుకొని ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో చేపట్టిన శోభా యాత్ర కార్యక్రమం ఆదివారం ప్రారంభం కానుంది. మండలంలోని కన్నాపురంలోని పులిరామన్నగూడెం రోడ్లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నుండి వందలాది మోటారు సైకిళ్ళతో గిరిజన, గిరిజనేతరుల భక్త బృందం ఈ యాత్రలో పాల్గొననున్నారు. యాత్ర దిప్ప కాయలపాడు మీదుగా కొయ్యలగూడెం గణేష్ సెంటర్ కి చేరుకుంటుందని ఇదే సమయంలో గోపాలపురం నియోజకవర్గము నుండి కొన్ని గ్రామాల ప్రజలు మెయిన్ సెంటర్ కి తరలి వస్తున్నట్లు తెలిపారు. పూజలు నిర్వహించిన అనంతరం అందరూ సామూహికంగా భారీ ఎత్తున హనుమాన్ శోభాయాత్రలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురవాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకొని పూజల అనంతరం జంగారెడ్డిగూడెం ఆంజనేయ స్వామి ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి యువత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాల్సిందిగా పిలుపు ఇచ్చారు.

## బాలికను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

మండవల్లి మే 13 (ప్రభాతవార్త) : మండలంలోని చావలిపాడు గ్రామానికి చెందిన బాలికపట్ల అదే గ్రామానికి చెందిన గంగుల నాగఫణింద్ర అసభ్యంగా ప్రవర్తించడంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఈ నెల 6న బాలిక కైకలూరు కాలేజీకి వెళ్తుండగా అతను బైక్ పై తీసుకువెళ్లి తన కోరిక తీర్చమని అసభ్యంగా ప్రవర్తించాడని, ఈ విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడన్నారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ, పోక్సో కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

## జర్నలిస్ట్ పై దాడిచేసిన వారిని శిక్షించాలి

తణుకు,మే13, ప్రభాతవార్త: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రైతు పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తణుకులో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూస్ కవరేజ్ చేస్తున్న వీడియో జర్నలిస్ట్ పై కొందరు టీడీపి కార్యకర్తలు దాడి చేసి సెల్ ఫోన్ తీసుకోవటం జరిగింది. ఈ దాడిని తణుకు జర్నలిస్ట్ సంఘం తీవ్రంగా ఖండిస్తూ, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శనివారం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

## రైలు దిగుతూ జారిపడి యువకుడు మృతి

తణుకు,మే13,ప్రభాతవార్త: రైలు దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం తణుకు రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుంది. కాకినాడ నుంచి తణుకు వస్తున్న పెరవలి మండలం నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన నాగ మణికంఠ (23)సర్కారు ఎక్స్ప్రెస్ నుంచి దిగబోతు ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. దీంతో అక్కడికక్కడే మణికంఠ మృతి చెందాడు. ఈ ప్రమాదం కారణంగా దాదాపు 30 నిమిషాలుగా సర్కార్ ఎక్స్ప్రెస్ తణుకు రైల్వే స్టేషన్లో నిలిచిపోయింది.

## పారిజాతగిరిలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం శేష వాహనంపై శ్రీస్వామివారికి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఉభయదారులుగా పేరిచర్ల జగపతిరాజు, వాసవి సాయినగేష్ కుటుంబ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు జరిపించారు. రాపోలు భావన రుషి, పూర్ణచంద్రకళ కుటుంబ సభ్యులు అన్నదాతలుగా వ్యవహరించారు. దాతలను వేద పండితులు ఆశీస్సులతో సన్మానించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పాల్గొన్నారు.

# 15 న కలెక్టరెట్ వద్ద ధర్నా

భీమవరం, మే 13 ప్రభతవార్త : చించినాడలో దళితుల లంక భూముల్లో అక్రమ తవ్వకాలను నిరసిస్తూ ఈనెల 15వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు తరలిరావాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కే క్రాంతి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, ఎస్సీ బీసీ గోదావరి డి ఫారం పట్టా భూముల డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గొల్ల ఏడుకొండలు శ్రీనివాస్, కేత రాము పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వారొక ప్రకటన విడుదల చేస్తూ యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో ఎస్సీ బీసీ దళిత పేద కుటుంబాలకు చెందిన లంక భూములను అధికారులు అక్రమ తవ్వకాలు చేయడం దారుణమన్నారు. గతంలో 60ఎకరాలు భూములకు 1983లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలోనే గోదావరి వలన పెరుగు భూమి 10ఎకరాలు భూమి పెరిగిందని చెప్పారు. ఈ భూమి పేద దళిత కుటుంబాలు ఉపయోగించుకుంటున్నారనితెలిపారు. అక్కడ భూస్వాములు, అధికారులు అక్రమంగా ఆ 10ఎకరాలు భూమిని తవ్వి మట్టిని తరలిస్తున్నారు ఆవేదన వ్యక్తంచేశారు. భూస్వాముల చేతుల్లో ఉన్న వందలాది అక్రమ భూములను వదిలేసి కేవలం దళితులు, బీసీ లు ఉపయోగించుకొనే భూములను మాత్రమే లక్ష్యం చేసుకొని అధికారులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. హైకోర్టు లో కేసు వేస్తే స్పందించిన న్యాయస్థానం మట్టి తవ్వకాలను ఆపాలని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. అయినా హైకోర్టు ఆదేశాలను కూడా బేఖాతరు చేయకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కొందరు రాజకీయ నాయకులు పోలీసు పహారా పెట్టి అక్రమంగా మట్టి తవ్వకాలను చేపడుతున్నారని అన్నారు. గ్రామంలో ఎస్సీ బీసీ కుటుంబాలకు చెందిన లంక భూముల్లో అక్రమ తవ్వకాలను ఆపాలని కోరుతూ కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్సీ బీసీ గోదావరి డి ఫారం లంక భూముల డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ధర్నాకు అన్ని దళిత, ప్రజా సంఘాలు తలపనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ కలిసి రావాలని పిలపునిచ్చారు.

# ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి



భీమవరం టౌన్ 13 ప్రభాతవార్త : చిన్నతనం నుంచి బాలలకు ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, తేలిసితెలియని వయసులో అన్ని తింటారని, ప్రస్తుత వాతావరణ కాలుష్యంతో అంతుపట్టని వ్యాధులు వస్తున్నాయని, పిల్లలు పెద్దలు కూడా జాగ్రత్తలు పట్టించాలని ప్రముఖ వైద్యులు గంధం విశ్వేశ్వరరావు అన్నారు. భీమవరం డాక్టర్ వైఎస్సార్ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాల్లో యోగ, చిత్రలేఖనం, నృత్యాలపై శిక్షణ అందించారు. వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పూజ్యశ్రీ గురువులు రవి శంకర్ జయంతి, యోగ జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ నిర్వహించామని, డాక్టర్ గంధం విశ్వేశ్వరరావు సహకారంతో బాలలకు డ్రాయింగ్ బుక్స్, విద్యా సామగ్రి, స్వీట్స్ పంపిణీ చేశామని తెలిపారు. గ్రంథాలయ అధికారి ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలలు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జూన్ 11 వరకు ఈ వేసవి శిక్షణ శిబిరాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, కలిగోట్ల గోపాల శర్మ, తుమ్మలపల్లి బాలాజీ, డి శ్యామ్, కే శ్యామల, ఎన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరంలో వైద్య పరీక్షలు



ప్రభాతవార్త నర్సాపురం : నర్సాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు వేసవిజ్ఞాన శిక్షణ తరగతుల సందర్భంగా పిల్లలు అధికసంఖ్యలో పాల్గొన్నారుచందమామ కథలు నీతి కథలు మొదలైనవివారి చేత చదివించడం చెప్పించడం జరిగింది తదనంతరం వేసవిజ్ఞాన శిబిరంలో ఉచిత వైద్య శిబిరం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ క్యాంపులో విశాఖపట్నం కేజీహెచ్ వైద్యురాలు డాక్టర్ మట్ట స్పందన పాల్గొని పిల్లలు వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు... స్వచ్ఛ ఆరోగ్యం పరిశుభ్రత గురించి మంచి ఆహారపు అలవాట్లు ...యుక్త వయసు ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు .తమ సేవలు అందించారుసుమారు 80 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలు చేసి పిల్లలకు కావలసిన మల్టీ విటమిన్ టానిక్కులు పిల్లల ఎదుగుదల ఆకలి పెరుగుటకు టానిక్కులు పంపిణీ చేశారు తమ సేవలు అందించారు. తదనంతరంతెలుగు టూ ఇంగ్లీష్ ట్రాన్స్లేషన్ క్లాసు ,కెరీర్ గైడెన్స్, జీకే క్లాసులు, పద్యాలు ,యోగా క్లాసులు మెడిటేషన్ గేమ్స్ మొదలైనవి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. బార్క్ శాస్త్రవేత్త రంగినేడి సుబ్బారావు గారు సిహెచ్ శ్రీనివాస్,వాసు,సూర్యం బాబు , తోట శ్రీనివాస్, జీవన్ కుమార్, ప్రిన్స్ ప్రవీణ్ భట్టిప్రోలు సత్యనారాయణ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు సుధీర్ మోహన్ గారు పిల్లలకు స్నాక్స్ కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు అని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి తెలిపారు.

# మైసన్నగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయమని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. శనివారం మండలంలోని మైసన్నగూడెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నది ? లేనిది ? ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, వైసీపీ నాయకులు గురజాల పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలో స్వామివారి నిజరూప దర్శనం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో శనివారం శ్రీహనుమద్ జయంతి స హిత కళ్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింధూరం తొలగించి నిజరూప దర్శనాన్ని భక్తులకు కల్పించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తలు మల్నీడి బాబి, బల్లే నాగలక్ష్మి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ,కురగంటి రంగారావులు తగు ఏర్పాట్లు చేశారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## చంద్రబాబు క్షమాపణ చెప్పాలంటూ దిష్టిబొమ్మ దగ్ధం

తణుకు,మే13, ప్రభాతవార్త: రైతు పోరుబాట పేరుతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తణుకు పర్యటనలో భాగంగా మంత్రి కారుమూరి పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శనివారం తణుకు వైసీపీ శ్రేణులు స్థానిక నరేంద్ర సెంటర్లో నిరసన తెలియచేస్తూ మానవహారంగా నిలబడి ధర్నా కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు తన స్థాయి మరిచి ఒక కార్యకర్త కన్నా హీనంగా ఆసబ్య పదజాలం వాడటం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ, చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్దం చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మంగిన సూర్య, చిట్టూరి సుబ్బారావు చౌదరి, మేరుగు నాగార్జున, పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్నో దెబ్బకు తేలిపోయిన సన్‌రైజర్స్!



## ఏడు వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విక్టరీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లేఆఫ్ ఆశలకు గండిపడింది. ఉప్పల్ మైదానంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ హిట్టర్ల దెబ్బకు సన్‌రైజర్స్ బౌలర్లు తేలిపోయారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ 182 పరుగులుచేయగా ఛేదనలో ప్రేరాక్ మన్కడ్ 64 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 45 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్స్‌లు సాధించాడు.నికొలస్ పూరన్ 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో చెలరేగడంతో లక్నోటీమ్ 19.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని సులువుగాఛేదించేసింది. సీజన్‌లో 11వ మ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కి ఇది ఏడో ఓటమి కాగా మూడు మ్యాచ్‌లను మాత్రమే లీగ్‌దశలో హైదరాబాద్ ఆడుతుంది. ఈ మూడింట్లోగెలిచినా ప్లే ఆఫ్స్‌కు కష్టమే. మరోవైపు 12వ మ్యాచ్ ఆడిన లక్నోజట్టు ఐదో విజయంతో పాయింట్ల పట్టికలో టాప్ నాలుగులోకి దూసుకుపోయింది. 183 పరుగుల ఛేదనలో లక్నోటీమ్‌కి పేలవమైన ఆరంభం లభించింది ఓపెనర్ కైల్‌మేయర్స్ 14 బంతులాడి కేవలం రెండు పరుగులకే ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్ డికాక్‌కూడా 19 బంతుల్లో 29 పరుగులుచేసి వికెట్‌నష్టపోయాడు. మూడోనెంబరులో వచ్చిన మన్కడ్‌చివరివరకూ క్రీజులో నిలిచి బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. ఆతనికి మిడిల్ ఓవర్లలో మార్కస్ స్టొయినిస్ 40 పరుగులతో కొంత ఊరటనిచ్చాడు. ఇన్నింగ్స్ 16వ ఓవర్ వేసిన స్పిన్నర్ అభిషేక్‌శర్మ బౌలింగ్‌లో రెండు సిక్సర్లుకొట్టి మూడో బంతికి స్టొయినిస్ ఔట్ అయిపోగా తర్వాతక్రీజులోకి వచ్చిన పూరన్ వరుసగా మూడు సిక్సర్లు బాదేసాడు. దాంతో ఆ ఓవర్‌లో 31 పరుగులు వచ్చాయి ఇక్కడే మ్యాచ్ లక్నోవైపు మారింది. అంతకుముందు హెన్రిచ్‌క్లాసెన్ 47 పరుగులు, అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ 36 పరుగులు చేశారు. అబ్దుల్‌సమద్ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొదట బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ టీమ్ ఆరువికెట్లనష్టానికి 182 పరుగులుచేసింది. లక్నోబౌలర్లలో కృనాల్‌పాండ్యా రెండు, యుధ్వీర్, ఆవేశ్‌ఖాన్, యశ్‌ఠాకూర్, మిశ్రా తలో వికెట్‌తీసారు.



## ఉప్పల్‌లో కైల్‌మేయర్స్ వింత నోబాల్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఆల్‌రౌండర్ కైల్‌మేయర్స్ వింత నోబాల్ విసిరాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ రెండో ఓవర్‌ని కైల్‌మేయర్స్ వేసాడు. ఆ ఓవర్‌లోని ఐదో బంతిని ఓపెనర్ అభిషేక్‌శర్మ మిడ్‌వికెట్‌దిశగా హిట్‌చేసి సింగిల్ తీయగా ఆ బంతిని నోబాల్‌గా అంపైర్ ప్రకటించాడు. దాంతో కైల్ మేయర్స్ తానుచేసిన తప్పు ఏంటో అర్థంకాక అంపైర్‌వైపు చూసాడు. ఐదో బంతిని క్రీజులోపలే పాదం ఉంచి విసిరాడు. అలాగే బీమర్‌కూడా కాదు. మరి ఎందుకు నోబాల్ ఇచ్చాడని ప్రశ్నార్థకంగామేయర్స్ చూసాడు. అయితే రిప్లేలోకానీ అసలు విషయం ఆతనికి తెలియరాలేదు. కైల్‌మేయర్స్ బంతిని విసిరే క్రమంలో రిటర్న్ క్రీజుపై పాదం ఉంచాడు. వికెట్లకు అటూ ఇటూ ఉండే రిటర్న్ క్రీజుపై పాదం ఉంచి బౌలర్ బంతి విసరకూడదు. రూల్ 21.5.1 ప్రకారం అలా బౌలర్ రిటర్న్‌క్రీజులో పాదం ఉంచి బంతిని విసిరితే దాన్ని బ్యాక్‌ఫుట్‌నోబాల్‌గా అంపైర్లుప్రకటిస్తారు. అలాగే ఫ్రీ హిట్‌ఛాన్స్‌కూడా బ్యాటింగ్ టీమ్‌కి ఇస్తారు. ఈరోజు మ్యాచ్‌లో కైల్‌మేయర్స్ విసిరిన ఫ్రీహిట్ బంతికి అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ కనీసం ఒక్కపరుగుకూడా చేయలేకపోయాడు. లక్నో సూపర్‌జెయింట్స్ టీమ్‌లో ఓపెనర్‌గా ఆడుతున్న కైల్‌మేయర్స్ బౌలర్‌గా కూడా సత్తాచాటుతున్నాడు. పవర్‌ప్లేలోనేకాదు డెత్‌ఓవర్లలోనూ ఈ వెస్టిండీస్ ఆల్‌రౌండర్ లక్నో టీమ్‌కి సాయంచేస్తున్నాడు. అయితే పొదుపుగా బౌలింగ్‌చేస్తున్నా వికెట్లు తీయలేకపోతున్నాడు.

# ఆ సెంచరీ తర్వాత అతికష్టంగా నవ్వాను

## తన మనోగతం వెల్లడించిన కోహ్లీ



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీ సాధించిన తర్వాత అతికష్టంగా నవ్వానని టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ గుర్తుచేసుకున్నాడు. ఈ సెంచరీకోసం తాను రెండేళ్లకుపైగా నిరీక్షిం చాల్సివచ్చిందని, ఎన్నో బాధలు ఎదుర్కొనాల్సి వచ్చిందని తెలిపాడు. 2019 బంగ్లాదేశ్‌పై టెస్ట్ సెంచరీ తర్వాత విరాట్ మూడేళ్ల పాటు ఒక్కసెంచరీ కూడా చేయలేక పోయాడు. అర్థసెంచరీలు సాధించినా వాటిని సెంచరీలుగా మార్చడంలో విఫలం అయ్యాడు. ఈ క్రమంలోనే కెప్టెన్సీ కూడా కోల్పోయిన కోహ్లీ జట్టులో చోటుకోల్పోయే ప్రమాదాన్ని తెచ్చుకున్నాడు. నెలరోజులపాటు ఆటకు దూరంగా ఉన్న కోహ్లీ గత ఏడాది టి20 ఫార్మాట్‌లోజరిగిన ఆసియాకప్ టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్‌పై సెంచరీసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో కోహ్లీకి తొలి శతకం కూడా అదేకావడం విశేషం. ఇది విరాట్‌కోహ్లీకి 71వ అంతర్జాతీయ సెంచరీ. ఆ తర్వాత వన్డేల్లోకూడా వెంటవెంటనే సెంచరీలు చేసి పాత కోహ్లీని గుర్తుచేసాడు. ఒక టివిలో ప్రసారం అవుతున్న లెట్‌దేర్‌బి స్పోర్ట్ అనే కార్యక్రమంలో విరాట్‌కోహ్లీ ఆ సెంచరీని మళ్లీ గుర్తుచేసుకున్నాడు. 94 పరుగుల వద్ద ఉన్నపుడు ఒక్కటే అనుకున్నానని, ఎలాగైనా సెంచరీ సాధించాలని తర్వాత బంతిని సిక్స్‌గా మలిచానని, సెంచరీ పూర్తికాగానే అతికష్టంగా నవ్వానని, ఎందుకంటే దాదాపు రెండేళ్లకుపైగా దీనికోసం ఎదురుచూసానని ఇందుకేనా నేను బాధపడిందని అప్పుడు అనిపించిందని కోహ్లీ అన్నాడు. ప్రస్తుతం 75 సెంచరీలు, వన్డేల్లో 46, టెస్టులు 26, టి20ల్లో ఒకటితో ఉన్న కోహ్లీ సచిన్ వందసెంచరీల రికార్డును దాటలంటే ఇంకా 25 సెంచరీలు చేయాలి. వన్డేల్లో మరోనాలుగుచేస్తే సచిన్ 49 సెంచరీలరికార్డును లాగేస్తాడు. వన్డే ప్రపంచకప్, ఆసియాకప్‌లున్నందున సచిన్‌రికార్డుబ్రేక్ చేయడం పెద్ద కష్టమేమీ కాదని కోహ్లీ ఫాన్స్ అంచనాలు వేస్తున్నారు.

# సైబర్‌క్రైమ్‌కు సచిన్ ఫిర్యాదు



**ముంబయి:** తన పేరును అక్రమంగా ఉపయోగిస్తూ దుర్వినియోగంచేస్తునన ఒక మెడికల్‌కంపెనీపై టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఫిర్యాదుచేసాడు. సచిన్ అనుమతిలేకుండా ఆతడి ఫోటోలతోపాటు వాయిస్‌ను కూడా ప్రమోషన్స్ కోసం ఈ మెడికల్‌కంపెనీ ఉపయోగించుకుంటున్నట్లు తేలింది. ఈ మెడికల్ కంపెనీపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సచిన్ టెండూల్కర్ సైబర్ పోలీసులను ఆశ్రయించారు. సచిన్‌హెల్త్ డాట్‌ఇన్ పేరుతో డ్రగ్‌కంపెనీ వెబ్‌సైట్‌నేర్పాటుచేసింది. సచిన్‌ఫోటోను ఉపయోగిస్తూ తమ సంస్థకు చెందిన మెడికల్ ఉత్పత్తులను అమ్ముతున్నట్లు సమాచారం. సచిన్ వాయిస్‌ను డబ్బింగ్‌ద్వారా ఉపయోగిస్తూ ప్రమోషన్స్‌చేస్తున్నట్లు తెలుస్తోంది. తనపేరును ఉపయోగించుకునేలా ఈ సంస్థకు సచిన్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిసింది. తన అనుమతిలేకుండా పేరుతో పాటు వాయిస్ ఫోటోగ్రాఫ్స్ వాడుతున్న మెడికల్ కంపెనీపై చర్యలు తీసుకోవాలంటూ సచిన్ వెస్ట్ రీజియన్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదుచేసాడు. సచిన్ వన్డేలకు 2012లోను, టెస్టులకు 2013లోను రిటైర్‌మెంట్‌ప్రకటించాడు. అయినా అతడికి ఉన్న ఇమేజ్‌మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఒక్కోబ్రాండ్ ప్రమోషన్‌కోసం సచిన్ ఏడునుంచి ఎనిమిదికోట్ల వరకూ తీసుకుంటున్నట్లు సమాచారం. కోహ్లీ,ధోనీ తర్వాత బ్రాండ్స్‌ద్వారా అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జిస్తున్న క్రికెటర్‌గా సచిన్‌నిలుస్తున్నాడు.

# ఎయిర్‌పోర్టులో చాహల్ అల్లరి

**న్యూఢిల్లీ:** యుజ్వేంద్రచాహల్ క్రికెట్ అభిమానులకు ప్రత్యేకించి పరిచయం చేయనవసరంలేని పేరు. తన స్పిన్ మాయాజాలంతో టీమిండియాకు ఎన్నో మరుపురాని విజయాలు తెచ్చాడు. ఐపిఎల్ లీగ్‌లో అత్యధిక వికెట్లుతీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. మైదానంలో తన బౌలింగ్‌తో ఆకట్టుకునే ఈస్పిన్నర్ తన చేష్టలతో అభిమానులను ఎంటర్‌టైన్‌చేస్తాడు. సోషల్‌మీడియాలో మంచి యాక్టివ్. ఈ ఐపిఎల్‌లోతన తోటిఆటగాడైన రూట్‌తోకలిసి డ్యాన్స్‌చేసిన విడియో నెట్టింట వైరల్ అయింది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న చాహల్‌జోరూట్‌తో కలిసి మరో సరదారీల్‌చేసాడు.

చూసేందుకు చిన్నగా కనిపించే చాహల్ ఎయిర్‌పోర్టులో సూట్‌కేస్ ట్యాక్సీలో ప్రయాణించాడు. ఇదేంటి అని ఆశ్చర్యపోవడం మనవంతవుతుంది. రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోరూట్ చాహల్ కూర్చుని ఉన్న సూట్ కేసును తోసుకుంటూ వెళుతునానడు. దానిపై కూర్చుని చాహల్‌చేసే చేష్టలుచూపరులను ఆకట్టుకుంటున్నాయి.

# లండన్‌లో ఆసియాకప్!

## పాక్ బోర్డు కొత్త ప్రతిపాదన



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ఆతిథ్యంపై గడచిన కొన్నిరోజులుగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరడంలేదు. షెడ్యూలు ప్రకారం ఈ మెగా టోర్నీ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉండగాభద్రతా కారణాల రీత్యా భారత్ పాక్‌లో అడుగుపెట్టేది లేదని చెప్పింది. దీనితో మరో ఆప్షన్ లేని పాక్ టీమిండియా ఆడే మ్యాచ్‌లను తటస్థ వేదికపై అంటే యుఎఇలో నిర్వహిస్తామని ప్రతిపాదిస్తూనే వన్డేప్రపంచకప్‌కోసం తాముకూడా భారత్‌లో పర్యటించమని మెలికపెట్టింది. తాము భారత్‌లో జరిగే ప్రపంచకప్‌లో పాల్గొనాలంటే టీమిండియా సైతం పాక్‌లో ఆసియా కప్ మ్యాచ్‌లు ఆడాలని ప్రకటించింది. ఈమధ్యలో ఎసిసి మిగతా సభ్యదేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్‌లు యుఎఇలో ఆసియాకప్ జరిగే రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుందని, యుఎఇలో ఆడలేమని ప్రకటించాయి. ఈ పరిస్థితుల్లో పిసిబి చీఫ్ నజమ్‌సేథి కొత్తప్రతిపాదన తెచ్చాడు. ఆతిథ్య హక్కులు తమవే కాబట్టి వేదికను ఎంచుకునే అధికారం తమకే ఉంటుందని చెపుతూ ఆసియాకప్ 2023ను పాక్, యుఎఇ, శ్రీలంకల్లో కాకుండా ఇంగ్లండ్‌లోనిర్వహిస్తే బాగుంటుందన్నాడు. పిసిబి బాస్‌కొత్తప్రతిపాదనపై ఇపుడు ఎసిసి సభ్యదేశాల స్పందన ఎలా ఉంటుందన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది.

# వాణిజ్యం

# మింట్ నుంచి నేరుగా స్వచ్ఛమైన వెండి, పసిడి

న్యూఢిల్లీ, మే 13: ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో చాలా మంది తమ డబ్బును సురక్షితమైన స్వర్గంగా భావించే బంగారంలోకి మళ్లిస్తున్నారు. పైగా భారతీయులకు బంగారానికి మధ్య ఉన్న సంబంధం విడదీయలేనిది. ఈ క్రమంలో బంగారం, వెండి కొనుగోలును సులభతరం చేసేందుకు భారత ప్రభుత్వం మంచి అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు ఇప్పుడు నేరుగా భారత ప్రభుత్వ మింట్ నుంచి గోల్డ్, సిల్వర్ నాణేలను కొనుగోలు చేయవచ్చు. ఈ క్రమంలో పసిడి ప్రియులు 2.5 గ్రాముల నుంచి 100 గ్రాముల వరకు నాణేల ధరలను కనుగొనవచ్చు. ఎవరైనా స్వచ్ఛమైన బంగారం, వెండిని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లు నేరుగా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు. దేశంలోని ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, నోయిడా, కోల్‌కత్తాలోని ఐదు ప్రదేశాల్లో మింట్ విక్రయ కేంద్రాలను సందర్శించి నేరుగా కొనుగోలు చేయవచ్చు. అలాగే భారతీయ ప్రభుత్వ మింట్ అధికారిక డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ఇండియా గవర్నమెంట్ డాట్‌ఇన్ నుంచి వినియోగదారులు బంగారం, వెండి నాణేలను కొనుగోలు చేయవచ్చు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు లేదా నగదు చెల్లింపు ఆప్షన్లను వినియోగించుకునేందుకు వెసులుబాటు ఉంది.



భారతప్రభుత్వ మింట్‌లో ముద్రించి దేశంలో విక్రయించబడే నాణేలు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్ ప్రకారం నాణ్యత ధృవీకరణను పొందుతాయి. నాణేలు 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛతను కలిగి ఉంటాయి. బంగారం ద్రవ్యోల్బణానికి రక్షణగా పనిచేస్తూ, పెట్టిన పెట్టుబడి మొత్తాన్ని స్థిరంగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారం, వెండి వంటి లోహాలను చేర్చుకుంటుంటారు.

# దిగుమతి పన్నులు ఎగ్గొట్టిన 24 పెద్ద సంస్థలు..

**న్యూఢిల్లీ, మే 13:** ఇండియన్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ భారీగా పన్ను ఎగవేతదారులను గుర్తించాయి. ఇందులో దాదాపు 24 పెద్ద దిగుమతిదారులు ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈ బడా దిగుమతి దారులు ప్రభుత్వానికి దాదాపు 1.5 బిలియన్ డాలర్లు అంటే రూ.11వేల కోట్ల ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టిని ఎగ్గొట్టినట్లు అధికారులు కనుగొన్నారు. పన్ను ఎగవేసిన వాటిలో ఉక్కు, ఫార్మాస్యూటికల్, రత్నాలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్ రంగాల్లోని కొన్ని కంపెనీలు ఇందులో ఉన్నట్లు వెల్లడైంది. పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ రూపొందించిన డేటా ఆధారంగా పన్ను మోసం బయటపడింది. మొత్తం 24 పెద్ద దిగుమతిదారులు రూ.11వేల కోట్లు మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించగా, దీనికి సంబంధించిన 7 యూనిట్లకు నోటీసులు పంపారు. గత 20 రోజుల్లో ముంబై, కోల్‌కతా, చెన్నై అధికార పరిధిలోని దిగుమతిదారులకు ఈ నోటీసులు పంపబడ్డాయి. ఇతర ఇంపోర్టర్లకు కూడా నోటీసులు పంపే ప్రక్రియను ఏజెన్సీలు ప్రారంభించాయి. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను తప్పుగా పొందే సంస్థలను గుర్తించేందుకు అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ సాంకేతికతను అధికారులు వినియోగిస్తున్నందున ఈ వ్యవహారం బయటకు వచ్చింది. అయితే డేటా స్వతంత్రంగా ధృవీకరించబడిన, ఫీల్డ్ ఫార్మేషన్‌ల ద్వారా తనిఖీ చేయబడిన సందర్భాల్లో మాత్రమే నోటీసులు పంపబడ్డాయని అధికారి తెలిపారు. దిగుమతిదారులు, ఎగుమతిదారుల గురించి కొత్త సమాచారాన్ని సంగ్రహించడానికి పరోక్ష పన్నుల్లో అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్‌ని మరింత బలోపేతం చేయడాన్ని ప్రభుత్వం ఇప్పుడు పరిశీ లిస్తోంది. నకిలీ ఇన్‌వాయిస్‌లు, నకిలీ జిఎస్‌టి రిజిస్ట్రేషన్, తప్పుడు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌లను గుర్తించడానికి ప్రభుత్వం మే 16 నుంచి రెండు నెలల పాటు ఇంటెన్సివ్ ప్రచారాన్ని ప్రారంభించబోతోంది.



# వడ్డీరేట్లు పెంచిన బ్యాంకు ఆఫ్ బరోడా!

న్యూఢిల్లీ, మే 13: ప్రభుత్వ రంగ బ్యాంకు ఆఫ్ బరోడా తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లపై 30 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయించింది. సవరించిన రేట్లు అమల్లోకి వచ్చాయి. దీంతో బ్యాంకు ఆఫ్ బరోడాలో సాధారణ ఖాతాదారుల ఎఫ్‌డిలపై కనిష్టంగా 3శాతం నుంచి గరిష్టంగా 7.05శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు 3.50శాతం నుంచి 7.55 శాతం వడ్డీ రాబడిని బ్యాంకు ఆఫర్ చేస్తోంది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ వివ రాల ప్రకారం, సాధారణ ఖాతా దారులకు 7-45రోజులకు 3శాతం, 46-180 రోజులకు 4.5శాతం, 181-210 రోజులకు 5.25శాతం, 211 రోజుల నుంచి యేడాది కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై 5.75శాతం, 1-2 యేళ్లకు 6.75శాతం, 2-3 యేళ్లకు 7.05శాతం, 3-10యేళ్లకు 6.50 శాతం వడ్డీ ఇవ్వనుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాల వ్యవధులపై అదనంగా 0.50శాతం వడ్డీఆదాయం లభిస్తుంది. 399 రోజుల కాల వ్యవధి కలిగిన ప్రత్యేక డిపాజిట్ పథకం 'బరోడా తిరంగా ప్లస్'కు అధికంగా 7.25 శాతం వడ్డీ ఇవ్వనుంది.

# ఈ యేడాదిలో టాప్ 5 ఐపిఒలు..

**ముంబై, మే 13:** మారుతున్న జీవన శైలికి అనుగుణంగా ప్రజలు ఇన్వెస్ట్‌మెంట్ వైపు మొగ్గుచూపుతున్నారు. కొంత రిస్క్ ఎక్కువగా ఉన్న అధికరిటర్న్‌ వస్తుండడంతో, ఈక్విటీస్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల మార్కెట్‌లోకి వచ్చిన ఐపిఒలు ఓవర్ సబ్‌స్క్రైబ్ కావడమే ఇందుకు నిదర్శనం. 2023లో ఐపిఒకి రానున్న టాప్ 5 కంపెనీలు ఇవే. ఈ యేడాది మార్కెట్లోకి రానున్న ఐపిఒల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది టాటా టెక్నాలజీస్. ప్రొడక్ట్ డిజైన్, డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, కన్సల్టింగ్ సర్వీసెస్‌ను ఈ సంస్థ అందిస్తోంది. టాటా గ్రూపు నుంచి దాదాపు 19యేళ్ల తర్వాత వస్తున్న ఐపిఒ ఇది కావడం విశేషం. దీనికి సంబంధించి సైజ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు. పాపులర్ పేమెంట్స్ ప్లాట్‌ఫారం మొబిక్విక్ ఈ యేడాది మార్కెట్లో అరంగేట్రం చేయనుంది. మొబైల్ రీఛార్జ్ దగ్గర నుంచి బిల్లుల చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్ సహా అనేక రకాల సేవలను అందిస్తోంది. 1,900 కోట్ల ఇష్యూ సైజ్‌తో రానుంది. సేకరించిన నిధులను కంపెనీ అభివృద్ధితో పాటు ప్రొడక్ట్ ఆఫర్‌లను విస్తరించడం సహా మార్కెట్ వాటాను పెంచుకోవడానికి వినియోగించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ నుంచి ఈ యేడాది ఐపిఒ విడుదల కానుంది. పోర్ట్ ల్యాండ్ పోజోలానా సిమెంట్ (పిపిసి), ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (ఒపిసి), పోర్ట్ ల్యాండ్ స్లాగ్ సిమెంట్ (పిఎస్‌పి) సహా పలు సిమెంట్ ప్రొడక్టులను ఈ కంపెనీ తయారు చేస్తోంది. రూ.1,550 కోట్లు సమీకరించాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకింగ్ రంగంలో మంచి గుర్తింపు సొంతం చేసుకున్న ఫిన్‌కేర్ బ్యాంకు కూడా ఐపిఒకు సిద్ధమైంది. సేవింగ్ అకౌంట్స్, లోన్‌లు, మైక్రో ఫైనాన్స్ సర్వీసులు సహా పలు రకాల బ్యాంకింగ్ ప్రొడక్టులు, సర్వీసులు అందిస్తోంది. 625 కోట్ల నిధులు సమీకరించే యోచనలో సంస్థ ఉంది. న్యూట్రిషన్ ఇండస్ట్రీలో హెక్సాగాన్ న్యూట్రిషన్ అగ్రగామిగా ఎదిగింది. 600 కోట్లు సేకరించడమే లక్ష్యంగా ఐపిఒతో ముందుకు రానుంది. 2021 డిసెంబరులోనే ఇందుకోసం సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి డ్రాఫ్టును ఫైల్ చేసింది.




# పెరుగుతూ పోతున్న పసిడి ధరలు

**ముంబై, మే 13:** దేశీయంగా బంగారం ధరలు కాస్త తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి. శని వారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగా రం ధర రూ.100, 24 క్యారెట్లు రూ.110 మేర పెరిగాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.61,850గా ఉంది. విజయవాడ, విశాఖ పట్నం, గుంటూరు, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, అనంతపురంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,650 గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.61,850గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.56,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.61,850గా ఉంది. దేశంలోనే బంగారం ధరలు ఎక్కువగా ఉండే తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై, మధురై, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్, తిరుపూర్, తిరునల్వేలి, తిరుచ్చిలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 57,150గా ఉండగా, 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ. 62,350గాఉంది.

# గోఫస్ట్ విమాన లీజుదారుల ఆందోళన..

**న్యూఢిల్లీ, మే 13:** గోఫస్ట్ విమాన సంస్థకు అనుకూలంగా ఎన్సీఎల్టీ తీర్పు ప్రకటించినప్పటికీ కష్టాలకు మాత్రం ఫుల్‌స్టాప్ పడలేదు. ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వివాదాన్ని తీసుకెళ్లారు. దివాలా తీసిన విమాన సంస్థకు చెందిన విమాన అద్దెదారులు ఎస్ఎంబిసి ఏవియేషన్ కేపిటల్, ఎస్ఎఫ్‌వి ఎయిర్ క్రాఫ్ట్ హోల్డింగ్స్, జివై ఏవియేషన్ వంటి ఎయిర్ క్రాఫ్ట్ లీజర్లు తమ వాదనను వినిపించాయి. ఎయిర్‌క్రాఫ్ట్ లీజర్ ఎస్ఎంబిసి 26 ఫంక్షనల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను కలిగి ఉన్నప్పటికీ, భవిష్యత్తు తేదీల కోసం బుకింగ్‌లను తీసుకున్నప్పటికీ, గో ఫస్ట్ స్వచ్ఛంద దివాలా దాఖలు చేయడం వెనుక ఉన్న హేతుబద్ధతను ప్రశ్నించింది. గోఫస్ట్ నుంచి తమకు రూ.700-800కోట్ల వరకు చెల్లించని బకాయిలు ఉన్నాయని ఎస్ఎంబిసి ఏవియేషన్ పేర్కొంది. లా ట్రిబ్యునల్ తమ పక్షాన వాదనలు వినిపించే అవకాశాన్ని కల్పించలేదని, మొత్తం పరిస్థితిని నిర్ధారించకుండానే దివాలా కోసం గోఫస్ట్ అభ్యర్థనను అంగీకరించిందని వెల్లడించింది. మారటోరియం కంటే ముందే తాము లీజులను రద్దు చేశామని, కానీ ట్రిబ్యునల్ ఆదేశం కారణంగా తాము విమానాలను స్వాధీనం చేసుకోలేకపోతున్నామని విమాన అద్దెదారు వాదించారు. కేవలం లీజుకు తీసుకున్న విమానాన్ని నిర్వహించ డానికి, ఛార్జీలు చెల్లించడానికి గోఫస్ట్‌కి నెలకు 4.2 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని లీజింగ్ కంపెనీ ఎస్ఎంబిసి వాదించింది. ఈ క్రమంలో తమ స్వంతం కానీ ఆస్తులను తమ ఆధీనంలో ఉంచుకునేందుకు గోఫస్ట్ ప్రయత్నిస్తోందని విమాన అద్దెదారులు వాదించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తాత్కాలిక నిషేధం కారణంగా విమానాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయలేమని లీజర్‌లకు చెప్పినట్లు వాదించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.